సమావేశము - II
వాల్యూం - I
నెం. 2

వెల : రూ. 70-00
23 ఫిబ్రవరి, 2019
శనివారము,
(శక సం. 1940,
మాఘ బ. - 4)

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

విషయ సూచిక

పేజీ. నెం.

1. సంతాప ప్రతిపాదనలు ... 1

2. సభా సమక్షంలో ఉంచబడిన పత్రం ... 5

3. సభా సమక్షంలో పెట్టబడిన పత్రం ... 5

4. ప్రభుత్వ బిల్లులు : ... 5

   1. తెలంగాణ పంచాయతీరాజ్ (సవరణ) బిల్లు, 2019.

   2. తెలంగాణ వస్తు మరియు సేవల పన్ను (సవరణ) బిల్లు, 2019.

5. 2019 - 2020 సంవత్సరపు వార్షిక ఆదాయ - వ్యయ పట్టిక (బడ్జెట్) (ఓట్ ఆన్ అకౌంట్) సమర్పణ ... 6

6. 2018 - 2019 సంవత్సరపు అనుబంధ వ్యయ అంచనాలు ... 6

* * *

తెలంగాణ శాసన సభ

ప్రధాన అధికారులు

సభాపతి	:	శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి
అధ్యక్షుల పేర్ల పట్టిక	:	శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్
		శ్రీ హనుమంత్ షిండే
		శ్రీ ముంతాజ్ అహ్మద్ ఖాన్
		శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి
కార్యదర్శి	:	డా. వి. నరసింహా చార్యులు
ఉప కార్యదర్శులు	:	శ్రీ ఎస్. దుర్గాప్రసాద్
		శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి
సహాయ కార్యదర్శులు	:	శ్రీమతి వి.ఎన్. ప్రసన్న కుమారి
	:	శ్రీ బి. కమలాకర్
		శ్రీ బి. సంజీవరావు
		శ్రీమతి బి. ప్రమీల
		శ్రీమతి ఎస్. నాగమణి
		శ్రీ డి. శ్రీనివాసులు
చీఫ్ రిపోర్టర్	:	శ్రీ కె. భాస్కర శ్రీనివాస్

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

(2వ శాసన సభ)

(రెండవ సమావేశము - రెండవ రోజు)

శనివారము, ఫిబ్రవరి 23, 2019

(సభ ఉ.గం. 10.00 లకు ప్రారంభమైనది)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)

సంతాప ప్రతిపాదనలు

HON'BLE SPEAKER:- Now, I will take up the Condolence Motions:

1.ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు, భారత జాతీయ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మరియు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్‌గా పనిచేసిన శ్రీ నారాయణదత్ తివారి గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తుంది. శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తుంది.

శ్రీ తివారీ గారు 1925వ సంవత్సరము అక్టోబర్ 18వ తేదీన నైనిటాల్ జిల్లాలోని బాలూటీ గ్రామంలో జన్మించారు. వీరు అలహాబాద్ యూనివర్శిటి నుండి ఎమ్.ఎ., పొలిటికల్ సైన్స్ మరియు న్యాయ శాస్త్రంలో పట్టా పుచ్చుకున్నారు. 2007వ సంవత్సరం ఆగస్టు 19 వ తేదీన ఆంధ్రప్రదేశ్ గవర్నరుగా నియమితులయ్యారు. వీరు 1952వ సంవత్సరంలో ఉత్తరప్రదేశ్ శాసన సభకు జరిగిన ఎన్నికల్లో ప్రజా సమాజ్ పార్టీ నుండి పోటీచేసి నైనిటాల్ నియోజకవర్గం నుండి తొలిసారిగా ఎన్నికయ్యారు. 1957లో జరిగిన ఎన్నికల్లో విజయం సాధించి ప్రతిపక్ష నేతగా పనిచేశారు. అనంతరం, 1963వ సంవత్సరంలో భారత జాతీయ కాంగ్రెస్ పార్టీలో చేరి, ఉత్తరప్రదేశ్‌లోని కాశీపూర్ నియోజకవర్గం నుండి ఎన్నికై, మంత్రిగా పనిచేశారు. వీరు ఉత్తరప్రదేశ్ శాసన సభకు తొమ్మిది పర్యాయాలు, ఒక పర్యాయం శాసన పరిషత్తుకు, ఒక పర్యాయం ఉత్తరాఖండ్ శాసనసభకు ఎన్నికయ్యారు. శాసన సభలో నాలుగు పర్యాయాలు ప్రతిపక్షనాయకునిగా ఉన్నారు. వీరు 1967-1980 మధ్య కాలంలో పార్లమెంట్ సభ్యునిగా, కేంద్ర మంత్రిగా ఆర్థిక, ప్రణాళిక, విదేశాంగ మరియు పెట్రోలియం వంటి వివిధ కీలక శాఖలను నిర్వర్తించారు.

ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి నాలుగు పర్యాయాలు, ఉత్తరాఖండ్ రాష్ట్రానికి ఒక పర్యాయం ముఖ్యమంత్రిగా పనిచేసి, ఆయా రాష్ట్రాల అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. వీరు సంపూర్ణ రాజకీయవేత్తగా పేరు సంపాదించుకున్నారు.

2018, అక్టోబరు 18 వ తేదీన గుండెపోటుతో మరణించారు. ఆయన వయస్సు 93 సంవత్సరాలు. వీరి మృతి పట్ల ఈ సభ సంతాపం తెలియజేస్తున్నది.

2.వరంగల్ (అర్బన్) జిల్లాలోని హన్మకొండ శాసనసభ నియోజకవర్గం మాజీ శాసన సభ్యులు డా. వెలగల వెంకటేశ్వర రావు మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తుంది.

డా. వెలగల వెంకటేశ్వర రావు గారు 1983లో తెలుగుదేశం ఆవిర్భావ సమయంలో పార్టీలో చేరారు. 1985-1989 వరకు హన్మకొండ శాసన సభ

నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించారు. వీరు అసెంబ్లీ అంచనాల సంఘం ఛైర్మన్‌గా పనిచేశారు. వెంకటేశ్వరరావు గారి స్వస్థలం జనగామ జిల్లా చేర్యాల మండలం అనుకూరు గ్రామం. వైద్యుడిగా ప్రజలకు వైద్య సేవలు అందించారు. ఎం.జీ.ఎంలో ఫిజీషియన్‌గా, కాకతీయ వైద్య కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేశారు. వీరు మృదు స్వభావి, ముక్కుసూటి మనిషి, నీతి నిజాయితీలకు మారుపేరు. వీరు తమ నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. వీరు 2018, మార్చి 26 వ తేదీన అనారోగ్యంతో మరణించారు. వీరి వయస్సు 74 సంవత్సరాలు.

3.సంగారెడ్డి జిల్లా శాసనసభ నియోజకవర్గం మాజీ సభ్యులు శ్రీ పట్లోళ్ళ రామచంద్రా రెడ్డి గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది.

శ్రీ పట్లోళ్ల రామచంద్రారెడ్డి గారు 1962-67లో తొలిసారిగా సంగారెడ్డి శాసనసభ నియోజకవర్గం నుండి ఎన్నికయ్యారు. అదే స్థానం నుంచి 1972-1978, 1983-1984, 1985-1989, 1989-1994లో వరుసగా ఐదు సార్లు గెలుపొందారు. 1990, జనవరి 4 నుంచి డిసెంబర్ 22 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్‌గా పని చేశారు. నేదురుమల్లి జనార్థన్ రెడ్డి గారి కేబినెట్‌లో భారీ పరిశ్రమల శాఖ మంత్రిగా పనిచేశారు. పారిశ్రామికాభివృద్ధి సంస్థ ఛైర్మన్‌గా కొనసాగారు. వీరు తమ నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషిచేశారు. వీరు 2018, ఏప్రిల్ 29వ తేదీన అనారోగ్యంతో మరణించారు. వీరి వయస్సు 89 సంవత్సరాలు.

4.సంగారెడ్డి జిల్లాలోని ఆంథోల్ శాసనసభ నియోజకవర్గం మాజీ సభ్యులు శ్రీ హట్కార్ లక్ష్మణ్‌జీ మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది.

శ్రీ హట్కార్ లక్ష్మణ్‌జీ గారు 1983 నుండి 1984 వరకు ఆంథోల్ శాసనసభ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించారు. వీరు 1980వ సంవత్సరంలో సంగారెడ్డి మునిసిపల్ ఛైర్మన్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. వీరు తమ నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషిచేశారు. వీరు 2018, ఏప్రిల్ 14వ తేదీన అనారోగ్యంతో మరణించారు. వీరి వయస్సు 73 సంవత్సరాలు.

5.జగిత్యాల జిల్లాలోని బుగ్గారం శాసనసభ నియోజకవర్గం మాజీ సభ్యులు మరియు స్వాతంత్ర్య సమరయోధులు శ్రీ ఏనుగు నారాయణ రెడ్డి గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది.

శ్రీ ఏనుగు నారాయణ రెడ్డి గారు 1962-67 వరకు బుగ్గారం శాసనసభ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించారు. వీరు విద్యార్థి దశ నుంచి స్వాతంత్ర్య పోరాటంలో చురుకుగా పాల్గొన్నారు. కరీంనగర్ జిల్లా అప్పటి బుగ్గారం నియోజకవర్గం నుంచి ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించారు. మర్రి చెన్నారెడ్డి గారితో కలిసి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడారు. వీరు తమ నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషిచేశారు. వీరు 2018, జులై 2వ తేదీన అనారోగ్యంతో మరణించారు. వీరి వయస్సు 90 సంవత్సరాలు.

6.జనగామ శాసనసభ నియోజకవర్గం మాజీ సభ్యులు శ్రీ కోడూర్ వరదారెడ్డి గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది.

శ్రీ కోడూర్ వరదారెడ్డి గారు 1978-83 వరకు జనగామ శాసనసభ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించారు. వీరు 1958లో సర్పంచ్‌గా ఎన్నికై 1970 వరకు మూడు పర్యాయాలు సేవలందించారు. 1970 నుండి 1976 వరకు కొడకండ్ల సమితి అధ్యక్షుడిగా వ్యవహరించారు. వీరు సౌమ్యుడిగా, సాధారణ జీవితం గడిపే నాయకుడిగా ప్రజల్లో పేరుగాంచారు. తెలంగాణ రైతాంగ సమితి వ్యవస్థాపనలో కీలక భూమిక పోషించారు. వీరు తమ

నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషిచేశారు. వీరు 2018, జులై 11వ తేదీన అనారోగ్యంతో మరణించారు. వీరి వయస్సు 87 సంవత్సరాలు.

7.మెదక్ జిల్లాలోని జహీరాబాద్ శాసన సభ నియోజకవర్గం మాజీ సభ్యులు శ్రీ పట్లోళ్ల నర్సింహారెడ్డి గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది.

శ్రీ పట్లోళ్ల నర్సింహారెడ్డి గారు 1989 నుండి 1994 వరకు జహీరాబాద్ శాసనసభ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించారు. హైదరాబాద్‌లో విద్యాభ్యాసం చేసిన నర్సింహారెడ్డి బీఎస్సీతో పాటు, న్యాయశాస్త్రంలో పట్టభద్రులయ్యారు. 1960 నుండి ఐదు దశాబ్దాల పాటు క్రియాశీలక రాజకీయాల్లో కొనసాగారు. 1971-76 వరకు జిల్లా పరిషత్ ఛైర్మన్‌గా కొనసాగారు. 1992 నుండి 1994 వరకు ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ ఛైర్మన్‌గా కొనసాగారు. వీరు తమ నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషిచేశారు. వీరు 2018, ఆగస్టు 13వ తేదీన అనారోగ్యంతో మరణించారు. వీరి వయస్సు 92 సంవత్సరాలు.

8.మంచిర్యాల జిల్లాలోని లక్సెట్టిపేట శాసనసభ నియోజకవర్గం మాజీ సభ్యులు శ్రీ కె. వెంకట కృష్ణారావు గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది.

శ్రీ కె. వెంకట కృష్ణారావు గారు 1974-78 వరకు లక్సెట్టిపేట శాసనసభ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించారు. వీరు స్వాతంత్ర్య ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించారు. మంచిర్యాలలో డిగ్రీ కళాశాల, లక్సెట్టిపేటలో జూనియర్ కళాశాల ఏర్పాటుకు కృషిచేశారు. శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటి సెనెట్ సభ్యుడిగా కొంతకాలం పని చేశారు. 1982లో ఐ.ఎన్.టీ.యూ.సి వేతనాల కమిటీ సభ్యుడిగా, మంచిర్యాలకు కార్మిక సంఘం అధ్యక్షుడిగా, పని చేశారు. సౌమ్యుడిగా, అజాత శత్రువుగా కృష్ణారావు గారికి మంచి పేరుంది. వీరు తమ నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. వీరు 2018, ఆగస్టు 28వ తేదీన అనారోగ్యంతో మరణించారు. వీరి వయస్సు 90 సంవత్సరాలు.

9.జనగామ శాసనసభ నియోజకవర్గం మాజీ సభ్యులు శ్రీ మహమ్మద్ కమాలుద్దీన్ అహ్మద్ గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది.

శ్రీ మహ్మద్ కమాలుద్దిన్ అహ్మద్ గారు జనగామ నియోజకవర్గంలోని మద్దూరు మండలం నలాఖ్‌పూర్ గ్రామానికి చెందినవారు. వీరు కాంగ్రెస్ పార్టీలో పలు కీలక పదవులు అలంకరించి రాష్ట్ర మరియు జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు పొందారు. 1962-67 వరకు జనగామ ఎమ్మెల్యేగా పని చేశారు. 1973 లో ఏ.పి.ఎస్. ఆర్టీసీ ఛైర్మన్‌గా సేవలందించారు. 1980 నుండి 1996 వరకు వరంగల్, హన్మకొండ పార్లమెంట్ సభ్యునిగా ఉన్నారు. మూడు సార్లు హన్మకొండ, ఒకసారి వరంగల్ నుండి ఎం.పీగా గెలుపొందారు. 1994లో ఆంధ్రప్రదేశ్ పి.సీ.సీ అధ్యక్షుడిగా, 1995లో నాబార్డ్ ఛైర్మన్‌గా పనిచేశారు. అనంతరం వాజ్‌పేయి ప్రభుత్వ హయాంలో సౌదీ అరేబియా రాయబారిగా సేవలందించారు. వీరు తమ నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషిచేశారు. వీరు 2018, సెప్టెంబర్ 1వ తేదీన అనారోగ్యంతో మరణించారు. వీరి వయస్సు 90 సంవత్సరాలు.

10. హైదరాబాద్ జిల్లాలోని ముషీరాబాద్ శాసనసభ నియోజకవర్గం మాజీ సభ్యురాలు శ్రీమతి టి. మణెమ్మ గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది.

శ్రీమతి టి. మణెమ్మ గారు 1986-89లో 8వ లోక్‌సభకు, 1989-1991లో 9వ లోక్‌సభకు ప్రాతినిధ్యం వహించారు. 2008లో జరిగిన ఉప ఎన్నికల్లో మరియు 2009లో జరిగిన సాధారణ ఎన్నికల్లోనూ ఎన్నికై రెండు పర్యాయాలు ముషీరాబాద్ శాసనసభ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించారు. వీరు తమ నియోజకవర్గ

అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. వీరు 2018, సెప్టెంబర్ 9వ తేదీన గుండెపోటుతో మరణించారు. వీరి వయస్సు 75 సంవత్సరాలు.

11. కరీంనగర్ శాసనసభ నియోజకవర్గ మాజీ సభ్యులు శ్రీ కటారి దేవేందర్ రావు గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది.

శ్రీ కటారి దేవేందర్ రావు గారు మొదట కరీంనగర్ మున్సిపల్ కౌన్సిలర్‌గా ఎన్నికయ్యారు. ఆ తరువాత ఛైర్మన్‌గా పని చేశారు. 1999 నుండి 2003 వరకు కరీంనగర్ అసెంబ్లీ స్థానం నుండి శాసన సభకు ప్రాతినిధ్యం వహించారు. వీరు తమ నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. వీరు 2018, అక్టోబర్ 9వ తేదీన మరణించారు. వీరి వయస్సు 82 సంవత్సరాలు.

12. సంగారెడ్డి జిల్లాలోని ఆంథోల్ శాసనసభ నియోజకవర్గం మాజీ సభ్యులు శ్రీ మాల్యాల రాజయ్య గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది.

శ్రీ మాల్యాల రాజయ్య గారు ఉస్మానియా విశ్వవిద్యాలయంలో బి.ఏ., ఎల్.ఎల్.బి చదివి ముందు న్యాయవాదిగా స్థిరపడ్డారు. అనంతరం న్యాయమూర్తిగా చీరాల, కల్వకుర్తి మరియు హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టుల్లో విధులు నిర్వర్తించారు. వీరు 1985లో అంథోల్ నియోజకవర్గం నుండి పోటీ చేసి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. 1994లో రెండవ పర్యాయం ఎన్నికైన తరువాత గృహ నిర్మాణ శాఖ మంత్రిగా పనిచేశారు. 1998, 1999లో సిద్ధిపేట నియోజకవర్గం నుండి గెలుపొందారు. 2006లో తెలంగాణ రాష్ట్రసమితిలో చేరారు. వీరు తమ నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషిచేశారు. వీరు 2018, అక్టోబర్ 15వ తేదీన మరణించారు. వీరి వయస్సు 82 సంవత్సరాలు.

13. మంచిర్యాల జిల్లాలోని లక్సెట్టిపేట శాసనసభ నియోజకవర్గం మాజీ సభ్యులు శ్రీ మాధవరపు మురళి మనోహర్ రావు గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది.

మంచిర్యాల జిల్లా హాజీపూర్ మండల కేంద్రానికి చెందిన శ్రీ మాధవరపు మురళి మనోహర్‌రావు గారు 1983లో లక్సెట్టిపేట నియోజకవర్గం నుండి పోటీ చేసి గెలుపొందారు. వీరు మంచిర్యాల మండల ప్రజాపరిషత్ ఛైర్మన్‌గా కూడా పని చేశారు. వీరు తమ నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. వీరు 2018, అక్టోబర్ 19వ తేదీన అనారోగ్యంతో మరణించారు. వీరి వయస్సు 90 సంవత్సరాలు.

14. సత్తుపల్లి శాసనసభ నియోజకవర్గం మాజీ సభ్యులు శ్రీ జలగం కొండల్ రావు గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది.

శ్రీ జలగం కొండల్ రావు గారు 1957 నుండి 1962 వరకు సత్తుపల్లి శాసనసభ నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా బాధ్యతలు నిర్వర్తించారు. 1964 నుండి 1969 వరకు ఖమ్మం జిల్లా ప్రజాపరిషత్ ఛైర్మన్‌గా, 1977 నుండి 1979 వరకు మరియు 1980 నుండి 1984 వరకు రెండు పర్యాయాలు ఎంపీగా కొనసాగారు. వీరు కాంగ్రెస్‌లో క్రియాశీలకంగా వ్యవహరించారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేశారు. వీరు తమ నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. వీరు 2018, డిసెంబర్ 18వ తేదీన అనారోగ్యంతో మరణించారు. వీరి వయస్సు 91 సంవత్సరాలు.

15. కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లాలోని సిర్పూర్ శాసనసభ నియోజకవర్గం మాజీ సభ్యులు శ్రీ కె.వి. కేశవులు గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది.

స్వాతంత్ర్య సమరయోధుడు శ్రీ కె.వి. కేశవులు గారు 1972 నుండి 1978 వరకు సిర్పూర్ శాసనసభ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించారు. 1969లో జరిగిన

తెలంగాణ తొలివిడత ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారు. స్వాతంత్ర్యానికి పూర్వమే ఆయన నిజాం పాలనకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలు చేపట్టారు. తెలంగాణ బీసీ నాయకుడిగా పేరుగాంచారు. శ్రీ పి.వి. నరసింహారావు గారి మంత్రివర్గంలో చేనేత, జౌళి శాఖ మంత్రిగా పనిచేశారు. వీరు తమ నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. వీరు 2019, జనవరి 30వ తేదీన అనారోగ్యంతో మరణించారు. వీరి వయస్సు 97 సంవత్సరాలు.

16. నల్గొండ జిల్లాలోని నకిరేకల్ శాసనసభ నియోజకవర్గం మాజీ సభ్యులు శ్రీ నంద్యాల శ్రీనివాస్‌రెడ్డి గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది.

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు శ్రీ నంద్యాల శ్రీనివాస్ రెడ్డిగారు 1962లో నకిరేకల్ శాసనసభ నియోజకవర్గం నుండి ఎన్నికయ్యారు. నకిరేకల్ సమితి అధ్యక్షునిగా, సి.పీ.ఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యునిగా, జిల్లా కమిటీలో చాలాకాలం పనిచేశారు. రైతాంగ సాయుధ పోరాట కాలంలో రజాకార్లను ఎదిరించి పోరాడారు. కమ్యూనిస్టు ఉద్యమాలకు ఉత్తేజాన్ని ఇచ్చిన మహోన్నత వ్యక్తి. వీరు 2019, ఫిబ్రవరి 20వ తేదీన అనారోగ్యంతో మరణించారు. వీరి వయస్సు 101 సంవత్సరాలు.

17. కామారెడ్డి శాసనసభ నియోజకవర్గం మాజీ సభ్యులు శ్రీ బి. బాలయ్య గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది.

తెలంగాణ సాయుధ పోరాట యోధుడు శ్రీ బి. బాలయ్య గారు 1978 నుండి 1983 వరకు కామారెడ్డి శాసనసభ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించారు. వీరు తెలంగాణ సాయుధ పోరాటంలో చురుకుగా పాల్గొన్నారు. స్టాండింగ్ కమిటీ ఛైర్మన్‌గా ఎన్నికై కామారెడ్డి ప్రాంత అభివృద్ధికి పాటుపడ్డారు. వీరు తమ నియోజక వర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. వీరు 2019, ఫిబ్రవరి 21వ తేదీన అనారోగ్యంతో మరణించారు. వీరి వయస్సు 89 సంవత్సరాలు.

వీరందరి ఆత్మలకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటిద్దాం.

(సభ రెండు నిమిషాలు మౌనం పాటించింది.)

MR. SPEAKER:- All the Papers listed in today's agenda are deemed to have been laid on the Table of the House. All the Papers listed in today's agenda are also deemed to have been placed on the Table of the House.

PAPERS LAID

A copy in each of Amendments to the Government Orders issued in G.O.Ms.Nos.55, 31 & 10, dt. 26-09-2016, 6.9.2017 & 14.2.2018 respectively of EFS&T (For.I), Department, as required under Section 68 of the Telangana Forest Act, 1967.

PAPER PLACED

21. A copy of the report on the decisions of the Business Advisory Committee taken at its meeting held on 22nd February, 2019.

10.20 ఉ.

GOVERNMENT BILLS

MR.SPEAKER:- Now, introduction of Government Bills. I request the Minister for Panchayat Raj to move the motion for leave to introduce the Telangana Panchayat Raj (Amendment) Bill, 2019.

THE TELANGANA PANCHAYAT RAJ (AMENDMENT) BILL, 2019

SRI ERRABELLI DAYAKAR RAO (MINISTER FOR PANCHAYAT RAJ):- Speaker Sir, I beg to move:

"That leave be granted to introduce the Telangana Panchayat Raj (Amendment) Bill, 2019."

MR.SPEAKER:- Motion moved. The question is:

"That leave be granted to introduce the Telangana Panchayat Raj (Amendment) Bill, 2019".

(PAUSE)

The motion was carried and the Bill was introduced.

THE TELANGANA GOODS AND SERVICES TAX (AMENDMENT) BILL, 2019:

MR.SPEAKER:- I request the Minister for Legislative Affairs on behalf of the Hon'ble Chief Minister to move the Motion for leave to introduce the Telangana Goods and Services Tax (Amendment) Bill, 2019.

SRI VEMULA PRASHANTH REDDY (DEPUTIZING THE HON'BLE CHIEF MINISTER):- Speaker Sir, I beg to move:

"That leave be granted to introduce the Telangana Goods and Services Tax (Amendment) Bill, 2019."

MR.SPEAKER: Motion moved. The question is

"That the Telangana Goods and Services Tax (Amendment) Bill, 2019 be introduced."

(PAUSE)

The motion was carried and the Bill was introduced.

ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) (VOTE ON ACCOUNT) FOR 2019-2020

MR.SPEAKER:- Now, I request the Hon'ble Chief Minister to move the motion on the Annual Financial Statement (Budget) (Vote on account) for 2019-2020:

SRI K. CHANDRASHEKAR RAO:- Speaker Sir, with your permission, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.802,98,62.00 lakhs for meeting the essential expenditure for the first six months in the year 2019-20 as per the Heads of Demands shown in the Notice Dated 22nd February, 2019."

MR.SPEAKER:- Motion moved. Now, I request the Hon'ble Chief Minister to move the motion on the Supplementary Estimates of Expenditure for 2018-2019.

SUPPLEMENTARY ESTIMATES OF EXPENDITURE FOR 2018-2019

SRI K. CHANDRASHEKAR RAO:- Speaker Sir, with your permission, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.232,34,64.26 lakhs for further expenditure during the year 2018-19 as per the Heads of Demands shown in the Notice Dated: 22nd February, 2019."

MR.SPEAKER:- Motion moved. Both the motions are put for discussion. Now, I request Sri Sridhar Babu garu to initiate the discussion.

శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు (మంథని):- అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రంలో రెండవసారి ఎన్నికలు జరిగిన తరువాత రాష్ట్ర ప్రజలు పెద్ద ఎత్తున మరొక సారి టిఆర్ఎస్ ప్రభుత్వానికి పట్టం కట్టడం జరిగింది. ఎన్నో ఆశలతో, ఆ పార్టీ చేసిన వాగ్దానాల అమలు కొరకు ప్రజానీకం ఎదురుచూస్తున్నది. నిన్నటి రోజున గౌరవ ముఖ్యమంత్రిగారు సభలో ఓట్-ఆన్-అకౌంట్ ద్వారా బడ్జెటుకు సంబంధించిన ప్రధానమైన అంశాలను అందులో పొందుపరచడం జరిగింది. ఆ సందర్భంగా వారు అసలు ఓట్-ఆన్-అకౌంట్ బడ్జెట్‌ను ఎందుకు ప్రవేశపెడుతున్నారో కూడా చెప్పడం జరిగింది. కాని సాధారణంగా ఓట్-ఆన్-అకౌంట్ అనేది ఎప్పుడైనా అటు కేంద్ర ప్రభుత్వంగాని లేదా రాష్ట్రప్రభుత్వాలుగాని బడ్జెట్ సెషన్ దగ్గరలో ఉన్న సమయంలో, కేవలం మూడు నెలల కొరకు ప్రవేశపెడుతుంటారు. సరే ముఖ్యమంత్రిగారు మంచి ఉద్దేశ్యంతోనే ప్రవేశపెట్టామని చెప్పారు. కేంద్రంలో సార్వత్రిక ఎన్నికలు జరిగిన తరువాత ఏ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందో, వారి బడ్జెటు ఏ విధంగా ఉంటుందో, మనకు సంబంధించి నిధుల కేటాయింపు ఏ విధంగా ఉంటుందో తెలియదు కాబట్టి, ఈ విధంగా ఓట్-ఆన్-అకౌంట్ బడ్జెటును ప్రవేశపెట్టామన్నారు.

కాని, రాష్ట్ర ప్రజలకు సంబంధించి మనం పూర్తి స్థాయిలో, full-fledged budget ప్రవేశపెడితే చాలా బాగుండేది. ఎందుకంటే ఈ రోజు అన్ని వర్గాల ప్రజలు ఆశగా ఎదురుచూస్తున్నారు. వేసవి రాబోతున్నది. నీటి ఎద్దడి ఏర్పడబోతున్నది. నిన్న, మొన్న శాస్త్రజ్ఞులు చెప్పడం జరిగింది- ఈసారి ఎండలు చాలా తీవ్రంగా ఉంటాయని, నీటి ఎద్దడి కూడా ఎక్కువగా ఉండే అవకాశం ఉంటుందని వారు హెచ్చరించడం జరిగింది. ఆ విషయాల గురించి బడ్జెట్‌లో మన రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తావన చేయవలసి ఉంది. ప్రజలు

ఎదురుచూస్తున్న తరుణంలో, మూడు నెలల గురించి మాత్రమే ఓట్-ఆన్-అకౌంట్ బడ్జెట్ పెడుతుంటారు, కాని ఈ ప్రభుత్వం ఆరు నెలల కొరకు బడ్జెటును పెట్టడం జరిగింది. దాదాపు 80 వేల కోట్ల రూపాయలు, అంటే 44 శాతం **total budget outlay**లో, 1.82 లక్షల కోట్ల రూపాయల బడ్జెటుకి సంబంధించి, రూ.80 వేల కోట్ల రూపాయలను ఆరు నెలల కొరకు పెట్టారు. ఈ 44 శాతానికి సంబంధించిన అంశాలను నేను సభ దృష్టికి తీసుకురావాలనుకుంటున్నాను.

మనందరికీ తెలుసు, పెద్దలు గౌరవ ముఖ్యమంత్రిగారు చాలా సీనియర్ పార్లమెంటేరియన్‌గా అనుభవం గడించారు. **Essential expenditure** అనే అంశాన్ని ఓట్ ఆన్ అకౌంట్‌లో తీసుకున్నారు. ఇంత **projected budget outlay**కి సంబంధించి, ఈ విధంగా తీసుకురావడానికి గల కారణాలను పూర్తి స్థాయిలో తమరి ద్వారా తెలుసుకోవడానికి మా ప్రయత్నాలు మేము చేస్తున్నాము.

అదే విధంగా ప్రస్తుత ఆర్థిక సంవత్సర బడ్జెటుకి సంబంధించిన **Demands for Grant for further expenditure in** 2018 -19కి సంబంధించి మరో 23 వేల కోట్ల రూపాయలకు శాసనసభ ద్వారా అనుమతులు కావాలని వారు పెట్టడం జరిగింది.

మేము తమరి ద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాము-**fiscal management**కి సంబంధించిన విషయాలలో గతసారి ఎప్పుడైతే బడ్జెట్ ప్రవేశపెట్టారో, 23 వేల కోట్ల రూపాయలకు సంబంధించి అదనంగా కావాలని, ఈ అదనపు బడ్జెటుకి సంబంధించిన విషయంలో, ఇది రెవెన్యూ రిసీట్స్‌కి సంబంధించిన అంశమా, లేక ఈ వ్యయం క్రింద వస్తుందో స్పష్టత లేదు. మనం చూస్తుంటాం, బీహార్, మధ్యప్రదేశ్ లేదా ఉత్తరప్రదేశ్ వంటి రాష్ట్రాలలో మనం ఇప్పటికీ చూస్తూ ఉంటాము. వారు డిసెంబర్ వరకు ఖర్చు పెట్టిన మొత్తం ఒక ముప్పై శాతం కూడా ఉండదు. కాని, తదుపరి మూడు నెలల్లో 70 శాతం ఖర్చుపెడుతూ ఉంటారు. దాని వలన అక్కడ ఉన్న ప్రభుత్వాలు అనేక ఇబ్బందులు పడుతూ ఉంటాయి. ఇక్కడ కూడా ఆ విధంగా **ill-planned**, అదే విధంగా **fiscal prudent policy**ని పాటించడం లేదా అనే అనుమానం కూడా మాకు కలుగుతోంది.

10.30 ఉ. మా పార్టీ అధికారంలో ఉన్న 2004 నుండి 2014 సంవత్సరం వరకు, అప్పుడు మేము ప్రవేశ పెట్టిన బడ్జెట్ ప్రకారం దాదాపు 15శాతం క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ క్రింద ఖర్చు చేయడం జరిగింది. ప్రత్యేకించి ఈ ప్రభుత్వం అప్పులు తీసుకుని, క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ క్రింద భారీగా ఖర్చు చేయడం జరిగిందనే విషయాన్ని చాలా సందర్భాల్లో పత్రికల్లోను, సి.ఎ.జి. రిపోర్టులలోను చూశాము. ఎఫ్.ఆర్.బి.ఎమ్. లిమిట్స్‌కి మించి మనం అప్పులు చేయడం జరిగినందున క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ జరిగిందనేది మా యొక్క భావన. ఈ విషయాలన్నింటికి సంబంధించి భావి తరాల వారిపై ఎంత అప్పు పెట్టబోతున్నాము? తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించి ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా, ఏ విధంగా అప్పులను చెల్లించడం జరుగుతుంది? ఒక ప్రోగ్రెసివ్ పొలిటీషియన్‌గా వారు ఉన్నారు. ఖచ్చితంగా వారు ఆలోచన చేసి ఉంటారు. ఆలోచించి కార్పొరేషన్లు ఏర్పాటు చేసి అప్పులు తీసుకున్నప్పుడు గాని, ఇతర అంశాలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం మరియు ఇతర కార్పొరేషన్ల వద్ద అప్పులు తీసుకున్న సందర్భంలో ఏ విధంగా రీ-పేమెంట్ చేస్తామనే ఆలోచన పూర్తి స్థాయిలో సమీక్ష చేయవలసిన అవసరం ఉంది. క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ ద్వారా ఈ రోజు ఎవరికి, ఎంత, ఏ విధంగా లాభం జరుగుతుందనే చర్చ జరగడం వలన చాలా వరకు అర్థవంతమైన సమాధానాలు ప్రజానీకానికి దొరుకుతాయనేది మా ఆలోచన.

మరో ప్రధానమైన అంశం ఏమిటంటే, ప్రతి సంవత్సరం ప్రభుత్వం ఎకనామిక్ సర్వే సభలో ప్రవేశపెడుతుంది. ఎకనామిక్ సర్వేని ప్రభుత్వం సభలో ప్రవేశ పెట్టలేదు. మన రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు రాష్ట్ర ప్రజలకు చాలా విపులంగా, వారికి అర్థమయ్యే విధంగా ఉండడానికి ఎకనామిక్ సర్వే అనేది ఒక దిక్సూచి. ఎకనామిక్ సర్వే లేకుండా జి.ఎస్.డి.పి. కాలిక్యులేషన్స్ చేయలేము. ఎకనామిక్ సర్వేను ప్రతి

సంవత్సరం ప్రవేశ పెట్టినప్పటికీ, ఈ సంవత్సరం ప్రభుత్వం ప్రవేశ పెట్టలేకపోయింది. జి.ఎస్.డి.పి.కి సంబంధించిన కాలిక్యులేషన్ ఏ విధంగా చేశాము? ఎంత వరకు సబబుగా ఉందనే విషయంలో ఎకనామిక్ సర్వే ఉపయోగపడుతుందని మనమందరం చూస్తున్నాము. గౌరవ ముఖ్యమంత్రి గారు కూడా అనేక సందర్భాల్లో కేంద్ర ప్రభుత్వం వద్దకు వెళ్లడం అనేది చాలా మార్లు మేము పేపర్లలో చూస్తున్నాము. కానీ, కేంద్ర ప్రభుత్వం నుండి రాష్ట్రప్రభుత్వానికి రావాల్సిన నిధులను మనం రాబట్టలేకపోయాము. గౌరవ ముఖ్యమంత్రి గారు కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి, మెప్పించి ముందస్తు అసెంబ్లీ ఎన్నికలు జరిపించడం జరిగింది.

అదే విధంగా, రాష్ట్రప్రభుత్వానికి సంబంధించిన నిధుల విషయంలో ఎన్ని కష్టాలు పడ్డా విభజన చట్టానికి సంబంధించిన ప్రధానమైన అంశాలను కూడా, కేంద్ర ప్రభుత్వం ఇవ్వకుంటే, ఓపికతో ఉన్నారు. ఈరోజు ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌కి సంబంధించి కేంద్ర ప్రభుత్వం నుండి రాష్ట్ర ప్రభుత్వానికి రావాల్సిన నిధులతోబాటు, హామీల అంశం కూడా ప్రస్తావించలేదు. ఉదాహరణకు, బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీకి సంబంధించి 3వేల కోట్ల రూపాయలను కేటాయించాలని రాష్ట్రప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. కానీ, మొన్నీమధ్య కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌లో కూడా ఉక్కుఫ్యాక్టరీకి సంబంధించిన ప్రస్తావనే లేదు. కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం లేకుండా ఉక్కుఫ్యాక్టరీని ఏ విధంగా మొదలు పెడతారో చెప్పాల్సిన అవసరం ఉందని, మీ ద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

మాకు ఉన్న సమాచారం మేరకు, కాగ్ రిపోర్ట్ ద్వారా తెలుసుకున్న ప్రధానమైన అంశాలతోబాటు, రాష్ట్రప్రభుత్వ అప్పులను చూస్తుంటే, అప్పు చేసి పప్పు కూడు తినడం అనే ఒక ప్రధానమైన అంశం గుర్తుకు వస్తోంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటికి అంటే 2014 సంవత్సరం కంటే ముందు 69,000 కోట్ల రూపాయలు అప్పుగా ఉంటే, మరో 89,000 కోట్ల రూపాయల అదనంగా రాష్ట్రప్రభుత్వం అప్పు చేయడం వల్ల మొత్తం తెలంగాణ రాష్ట్రం అప్పులు 1,48,000 కోట్ల రూపాయలకు చేరుకున్నాయి. నాలుగేళ్లలో పెద్ద ఎత్తున వివిధ ఆర్థిక సంస్థలకు వడ్డీలు కడుతున్నాము. 89,000 కోట్ల రూపాయల్లో మిషన్ భగీరథ కాని, కాళేశ్వరం స్పెషల్ పర్పస్ వెహికల్‌కి సంబంధించిన కార్పొరేషన్ విషయానికి సంబంధించిన ప్రస్తావన లేదు. ఈ రాష్ట్ర ప్రభుత్వం చేసే అప్పులు గాని, రాష్ట్ర ప్రభుత్వం క్రియేట్ చేస్తున్న క్యాపిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ గాని, తీసుకున్న అప్పుకు వడ్డీ కట్టడానికి ఏదైనా ఉపాయం చేస్తున్నారా? లేకుంటే, అప్పులతోనే సరిపోతోందా అనే విషయాన్ని తమరి ద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారిని అడుగుతున్నాను.

2014 సంవత్సరం తరువాత రెప్ప పాటు కరెంట్ పోదని గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పారు. నాలుగు సంవత్సరాల కాలంగా మేము తీసుకున్న నిర్ణయాల కారణంగా, మేము చేసిన అనేక కార్యక్రమాల ద్వారా విద్యుత్తు అంతరాయం కలగడం లేదని చెప్తున్నారు. చాలా సంతోషం. కానీ, 2014 సంవత్సరం నుండి ఈనాటి వరకు ఏ ఒక్క కొత్త విద్యుత్తు ప్లాంట్ నుండైనా ఒక్క మెగావాటు విద్యుత్తు ఉత్పాదన జరిగిందా అని అడుగుతున్నాను. దీర్ఘకాలికంగా అనేక విధాన పరమైన నిర్ణయాలు తీసుకుని, నేషనల్ కారిడార్‌కి సంబంధించిన అంశాన్ని ప్రస్తావించి, పనులు మొదలు పెట్టి, ఆ కారిడార్‌ని పూర్తి స్థాయిలో అభివృద్ధి పరచడంతోబాటు, అనేక విద్యుదుత్పాదన ప్లాంట్లను తీసుకొచ్చి, పరిశ్రమలను ఏర్పాటు చేసి, విద్యుదుత్పాదనకు తయారు చేసిన తరుణంలో 2014 సంవత్సరంలో ప్రభుత్వం మారడంతో ఆ అవకాశం మీకు (టిఆర్ఎస్ పార్టీకి) దొరికింది.

ఆనాడు మేము చేసిన ప్లానింగ్ ద్వారా భూపాల్‌పల్లి గాని, సింగరేణి విద్యుదుత్పాదన ప్లాంట్ గాని, మణుగూరుకు సంబంధించిన ప్లాంట్ గాని, కాంగ్రెస్ పార్టీ మొదలు పెట్టి, దాదాపు 95శాతం పనులు పూర్తి స్థాయిలో పూర్తైన తరువాత మీరు పనులు పూర్తి చేశారు. ఈ విషయం గురించి ఆలోచించాలని కోరుతున్నాను. 24గంటల విద్యుత్తు విషయంలో కూడా మేము ప్రస్తావించాల్సిన అవసరం ఉంది.

ఇటీవల జరిగిన ఎన్నికల తర్వాత చాలా సబ్ స్టేషన్లలో 24 గంటల విద్యుత్తును ఇవ్వడం లేదని అంటున్నారు. మా నియోజకవర్గానికి సంబంధించి పెద్దంపేట సబ్ స్టేషన్, మహదేవ్‌పూర్ సబ్ స్టేషన్, కాటారం సబ్ స్టేషన్ల లాగ్ రికార్డులు తీసుకుంటే, గత 20రోజుల నుండి 24 గంటల విద్యుత్తును ఎక్కడైనా ఇవ్వడం జరిగిందా అనే విషయమై క్షేత్ర స్థాయిలో పరిశీలించాలని నేను కోరుతున్నాను.

10.40 ఉ. విద్యుత్తు ఉత్పాదనకు సంబంధించి మీరు చేసిన ప్రతిపాదనలు ఇంకా సఫలీకృతం కాలేదు. అవి ఆచరణలోకి రాలేదు. మీరు మొదలుపెట్టాలనుకుంటున్న సోలార్ పవర్ ప్లాంట్‌కు సంబంధించి విధానపరమైన నిర్ణయాలు తీసుకోవడం, అవి ఆచరణలోకి రావడానికి ఇంకా రెండు మూడు సంవత్సరాలు పట్టే క్రమంలో మేము మొదలుపెట్టిన విద్యుత్ ఉత్పాదన ద్వారానే ఈ రోజు 24 గంటల నిరంతర విద్యుత్తు సరఫరా సాధ్యమైందని రాష్ట్ర ప్రజలకు చెప్పడానికి వెనకాడబోమని మీ అందరికి తెలియజేస్తున్నాను.

(కొంత మంది అధికారపక్ష పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

ఏ ఒక్క విద్యుత్తు ఉత్పాదనకు సంబంధించిన కొత్త ప్లాంట్ వారి చేత నిర్మాణం చేయడం జరిగిందా అని అడుగుతున్నాను. ఈ సభ ద్వారానే ఛాలెంజ్ చేస్తున్నాను. ఒక్క మెగావాట్ అదనపు విద్యుత్తు ప్లాంట్ చేయడానికి ఎక్కడ కూడా ముందుకు రాలేదు. వాళ్లకు అవకాశం వచ్చినప్పుడు మాట్లాడండి. వింటాము.

(కొంత మంది అధికారపక్ష పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

మిషన్ భగీరథ క్రింద స్పెషల్ పర్పస్ వెహికిల్ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేశారు. చాలా సంతోషం. ప్రతి సందర్భంలోనూ మనం చూస్తూ వస్తున్నాము. రాష్ట్రప్రజలకు వివిధ ప్రసార సాధనాల ద్వారా, 70సంవత్సరాల నుంచి ఎవ్వరూ ట్యాప్ వాటర్ తాగనట్లు, అసలు నీళ్లు అనేదే మన సమాజం చూడనట్టు డ్రింకింగ్ వాటర్ అనే అంశం కనిపెట్టింది టి.ఆర్.ఎస్ పార్టీ ప్రభుత్వమే అని ప్రచారం చేయడం జరిగింది. ట్యాప్ వాటర్ కనెక్షన్ విషయంలో మీరు ఒక వ్యవస్థను ఏర్పాటు చేసి ఎప్పుడైనా ఇంకా ఎక్కడైనా మిగిలిపోయిన హ్యాబిటేషన్స్ కానీ, మంచి నీటికి సంబంధించిన అంశాల విషయంలో సమస్యలు ఉన్నప్పుడు దాని విషయంలో ఆలోచన చేసి మిషన్ భగీరథ అనే వ్యవస్థను ఏర్పాటు చేశాము, నీళ్లు అందరికి ఇవ్వాలని అని అంటే బాగుండేది. మీరు అనేక సందర్భాల్లో చెప్పిన ప్రధాన ఉద్దేశమేమంటే, ఈ 70 సంవత్సరాలుగా అసలు ఈ తెలంగాణ రాష్ట్ర ప్రజలు నీళ్లే తాగలేదు, త్రాగు నీటికి సంబంధించి 70 సంవత్సరాలుగా ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఒక్క రూపాయి కేటాయింపు లేనట్టు, అసలు నీళ్లే తాగనట్టు చెప్పారు. నల్గొండ జిల్లాలో ఫ్లోరైడ్‌కు సంబంధించిన అంశం వచ్చినప్పుడు ప్రత్యేక సంకల్పంతో నిధులు కేటాయింపు చేయడం జరిగింది. దాని విషయంలో వెనుకకు పోలేదు. ప్రతి అంశం విషయంలో కచ్చితంగా జవాబు చెబుతాము.

మిషన్ భగీరథ క్రింద ఒక స్పెషల్ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేశారు. స్పెషల్ పర్పస్ వెహికల్ క్రింద లోన్ తీసుకున్నారు. ప్రతి గ్రామానికి నీళ్లు అందించాలనే ఉద్దేశంతో ఉన్నారు. పైపుల వర్క్ నడుస్తున్నది. కొన్ని గ్రామాలకు, కొన్ని మున్సిపల్ కార్పొరేషన్లకు, కౌన్సిళ్లకు ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. కొత్తగా గ్రామ పంచాయితీ సర్పంచులు ఎన్నుకోబడ్డారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం నిధుల కేటాయింపు ఏ విధంగా చేస్తుందో అని వారందరూ ఎదురూ చూస్తూ ఉన్నారు. దానికి ఒక ప్రత్యేకమైన ప్రస్తావన లేదు. గౌరవ సభ్యులు దయాకర్ రావుగారు కొత్తగా మంత్రి పదవిని చేపట్టారు. గ్రామ పంచాయితీకి సంబంధించిన నిధుల గురించి చూస్తున్న తరుణంలో మొన్న జరిగిన విషయం ప్రతి ఒక్క గౌరవ శాసనసభ్యుడికి తెలుసు. పెద్దలు మీకు కూడా తెలుసు. XIV ఫైనాన్స్ కమీషన్‌కు సంబంధించి నిధులు వస్తే గ్రామ పంచాయితీల పరంగా నిధులు కేటాయించిన రెండవ రోజే జిల్లా కలెక్టర్‌గారికి ఒక ఆదేశం ఇవ్వడం జరిగింది. కరెంట్ బిల్లుల, నీటి పన్నుల బకాయిలు ఉన్నాయని మొత్తం వాపస్ తీసుకున్నారు. పాపం గ్రామ పంచాయితీలకు సర్పంచ్‌లను

ఇచ్చి 5 సంవత్సరాల కాలం పాటు ఒక్క రూపాయి కూడా నిధులు వెచ్చింపచేయలేని దౌర్భాగ్య పరిస్థితిలో ఆనాడు ఉన్న గ్రామ పంచాయితీ సర్పంచులు ఎంత ఇబ్బంది పడ్డారో ఈరోజు స్థానిక సంస్థలకు సంబంధించి ఎంపిటిసిలు, జెడ్‌పిటిసీలు ఏ విధంగా ఇబ్బంది పడుతున్నారో మీరందరు గమనిస్తున్నారు.

ఉదాహరణకు మిషన్ భగీరథకు సంబంధించిన ఫైనాన్స్ కార్పోరేషన్‌ను పబ్లిక్ సెక్టార్ అండర్ టేకింగ్‌గా తీసుకున్న తరుణంలో, లోన్ తీసుకున్నప్పుడు బ్యాంక్ వారు కానీ, బ్యాంకులకు సంబంధించిన సంస్థలు కానీ, తిరిగి రీపేమెంటు ఏ విధంగా చేస్తామని అడిగినప్పుడు తప్పకుండా ప్రభుత్వ పరంగా ఉన్న అధికారులు కానీ, మంత్రులు కానీ ఈ విధంగా మాకు రాబడి వస్తుంది, తిరిగి మేము కడుతామని ఒక ప్రొజెక్షన్ ఇస్తేనే ఈ రోజు మీకు రుణాలు మంజూరయ్యాయి. ఉదాహరణకు జగిత్యాల మున్సిపాలిటీకి సంబంధించి మిషన్ భగీరథ గ్రిడ్ డివిజన్, జగిత్యాల ఒక డిమాండ్ నోటీసు పంపించారు. గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ, ఆఫీస్ ఆఫ్ ది ఎక్జిక్యూటివ్ ఇంజనీర్, మిషన్ భగీరథ, జగిత్యాల డివిజన్ నుండి డిమాండు నోటీసు పంపించారు. మీకు కూడా చాలా దీర్ఘకాలిక అనుభవం ఉన్నది. మీరు కూడా ఆలోచన చేయండి. జగిత్యాల మున్సిపాలిటీ విషయంలో కూడా మీకు పెద్దఎత్తున అనుభవం ఉన్నది. డిమాండ్ నోటీసును మీరు చూడండి. మిషన్ భగీరథ క్రింద నీళ్లు ఇచ్చాము. నీళ్ల సప్లై చేస్తున్నాము. రెండు కోట్ల యాభై లక్షల రూపాయలకు సంబంధించి డిమాండ్ నోటీసు మున్సిపల్ కౌన్సిల్‌కు పంపిస్తే, ఎక్కడ నుంచి మున్సిపల్ కౌన్సిల్‌కు ఇంత పెద్ద ఎత్తున నిధులు ఏ విధంగా కడతారో ఒక్కసారి గౌరవ ముఖ్యమంత్రిగారు ఆలోచన చేయాలి. రాబడి లేదు, మీరిచ్చే నిధులు లేవు. ఏ విధంగా రాబోయే రోజుల్లో గ్రామపంచాయితీ సర్పంచులందరూ మీరు ఇచ్చిన మిషన్ భగీరథ ద్వారా చెల్లిస్తారనేది ఆలోచన చేయమని కోరుతున్నాను. నేను మిమ్మల్ని తప్పు పట్టడం లేదు, రాష్ట్రం గ్రాంట్ రూపంలో నిధులు మంజూరు చేయవచ్చు. ఫైనాన్స్ కమీషన్ ఛైర్మన్‌గా పని చేసిన పెద్దలు మంత్రిగారు ఉన్నారు. ఇవన్నీ ఎందుకు రిఫ్లెక్ట్ చేస్తున్నామంటే, XIV ఫైనాన్స్ కమీషన్ ద్వారా వచ్చిన నిధులను ఏ విధంగా అయితే విద్యుత్తు బకాయిలకు, నీటి బకాయిలకు తిరిగి తీసుకోవడం జరిగిందో, మీరు మిషన్ భగీరథ కింద మళ్లీ కచ్చితంగా డిమాండ్ నోటీసులు ప్రతి గ్రామపంచాయితీలకు పంపడం జరుగుతుంది. మీరిచ్చే నిధులు రేపు గ్రామపంచాయితీ పరంగా గానీ మున్సిపాలిటీ పరంగా అక్కడ అభివృద్ధి చేయాలి. అక్కడ సంక్షేమం చూడాలని నిధులన్నింటిని కూడా మళ్లీ తిరిగి ఒక్కచేతితో ఇస్తూ ఇంకో చేతితో వెనక్కి తీసుకునే ప్రమాదం ఉంటుంది కనుక వీటి విషయంలో మీరు ఏ విధంగా ఆలోచన చేస్తారు. భవిష్యత్తులో ప్రవేశపెట్టే full-fledged బడ్జెట్‌ను దృష్టిలో పెట్టుకొని ఈ ప్రస్తావన తీసుకొచ్చాను. పాజిటివ్‌గా ఆలోచన చేయండి. ఈ విధమైన అంశాలు వచ్చినప్పుడు మున్సిపాలిటీకి సంబంధించిన వారు కానీ గ్రామ పంచాయితీల వారి పరంగా కొత్తగా ఎన్నికైన సర్పంచులు కానీ ఏ విధంగా ఇబ్బంది పడుతున్నారో మీ అందరికి తెలియజేయడానికి, ప్రభుత్వం ఏదైనా చర్యలు తీసుకొని......

శ్రీ కె.చంద్రశేఖర రావు (గజ్వేల్):- అధ్యక్షా, నేను జవాబు చెప్పే సందర్భంలో చెబుతాను కానీ, the Hon'ble Member is totally misleading the House. నాకు ఇంట్రవీన్ కావాలని లేదు. కాకపోతే టోటల్ మిస్‌లీడింగ్ ఉన్నప్పుడు it should not go into the records. He uttered a blatant lie saying that పంచాయితీలకు సంబంధించిన నిధుల ప్రస్తావనే బడ్జెట్‌లో లేదు. చాలా ఎలాబరేట్‌గా నేనే స్వయంగా చదివాను. 40వేల కోట్ల పైబడి నిధులు ఇస్తామని చెప్పాము. వీరి కాలంలో గ్రామపంచాయితీలు అరాచకంగా ఉండేవి. వీళ్లే పెంచి పోషించారు. బిల్లులు కట్టరు. బిల్లులు కట్టమని చెప్పరు. వీళ్లకు ఆ ధైర్యం లేదు. మా ప్రభుత్వం రాకముందు నుంచి వీళ్లే చాలా కాలం పరిపాలన చేశారు.

10.50 ఉ. గత ప్రభుత్వాలు గొప్పగా తీర్చిదిద్ది మహాత్మాగాంధీ ఆశయాలు నెరవేర్చి గ్రామాలన్నీ అద్భుతంగా వెలిగిపోయేటట్లు చేస్తే మేం ఖరాబు చేశామా అని శ్రీధర్‌బాబు గారిని అడుగుతున్నాను. శ్రీధర్‌బాబు గారు మాట్లాడుతూ

గ్రామ పంచాయతీలకు నోటీసులు ఇస్తారా అని అడిగారు. నోటీసులు ఇవ్వడం కాదండీ. మీ ప్రభుత్వ హయాంలోని విద్యుత్తు బిల్లులు బకాయిలు పడిన దుస్థితిని మా ప్రభుత్వ హయాంలో రానివ్వం. ఇదే శాసనసభలో ఎన్నికలకు ముందు మేం కొత్త పంచాయతీరాజ్ బిల్లుకు సంబంధించిన యాక్టును పాస్ చేసుకున్న సందర్భంలో ఆ బిల్లుకు సంబంధించి నేనే కూలంకషంగా వివరించడమే కాకుండా ఈ సభ ద్వారా ప్రజలకు అప్పీల్ చేసిందేమిటంటే ఎవరైనా రోడ్ల మీద చెత్త వేస్తే రూ.500 జరిమానా వేస్తామని చెప్పాను. ఇప్పుడు కూడా దానికే మేం కట్టుబడి ఉన్నాము. ఈ టర్మ్‌లోనే మేం గ్రామాలను అద్దాల మాదిరిగా తీర్చిదిద్ది చూపిస్తాము. ఫస్ట్ క్వార్టర్‌లో హౌస్ ట్యాక్స్ రివైజ్ చేయడమే కాకుండా కచ్చితంగా వసూలు చేసి వాటినుంచే స్థానిక సంస్థల బకాయిలు కట్టించి వీధి దీపాలు, త్రాగునీరు అందజేస్తాము.

మా ప్రభుత్వం రెండవసారి అధికారంలోకి వచ్చి కొద్ది కాలమే అయింది. ప్రతిపక్ష సభ్యులు ఇవే విషయాలను గత టర్మ్‌లో కూడా చెప్పారు. మా ప్రభుత్వం ఒక్క మెగావాట్ విద్యుత్తునైనా ఉత్పత్తి చేసిందా అని కాంగ్రెస్ సభ్యులు అన్నారు. కాంగ్రెస్ హయాంలో సోలార్ విద్యుత్తు ఉత్పత్తి ఈ రాష్ట్రంలో జరిగిందా అని నేను అడుగుతున్నాను. కాంగ్రెస్ హయాంలో పది మెగావాట్ల సోలార్ విద్యుత్తు కూడా ఉత్పత్తి చేయలేదు. గత కాంగ్రెస్ పాలకులు కాగితాల మీద మాత్రం 71 మెగావాట్ల సోలార్ విద్యుత్తు ఉత్పత్తి చేస్తున్నట్లుగా చూపించినప్పటికీ వాస్తవానికి 10 మెగావాట్ల సోలార్ విద్యుత్తు కూడా ఉత్పత్తి చేయలేకపోయారు. మా ప్రభుత్వ హయాంలో 3వేల 600 పైచిలుకు మెగావాట్ల సోలార్ విద్యుత్తును ఉత్పత్తి చేసి గత సంవత్సరంన్నర, రెండు సంవత్సరాల నుంచి అందజేస్తున్న విషయాన్ని శ్రీధర్‌బాబు గారు గుర్తించాలి. ఇండియాలోనే మేం సోలార్ విద్యుత్ ఉత్పత్తిలో నెంబర్2 పొజిషన్‌లో ఉన్నాము. తెలంగాణ విద్యుత్తు తలసరి వినియోగంలో ఈ దేశంలోనే నెంబర్ -1 రాష్ట్రమని కేంద్ర విద్యుత్తు సాధికార సంస్థ డిక్లేర్ చేసింది. గత నాలుగున్నర సంవత్సరాల నుంచి కాంగ్రెస్ సభ్యులు ఇవే విమర్శలు చేస్తున్నారు. కెటిపిఎస్‌లో 800 మెగావాట్ల ప్లాంటును జెన్‌కో ఛైర్మన్ ప్రభాకర్ రావు గారి ఆధ్వర్యంలో మొదలు పెట్టి కేవలం 40 మాసాలలో పూర్తి చేసిన ఘనత మా ప్రభుత్వానిది. It is totally a new project. ఇవన్నీ కండ్లు ఉండి కూడా కబోదుల్లా మాట్లాడితే మేం చేయగలిగిందేమీ లేదు. పంచాయతీలకు నోటీసులిస్తారా అంటే తప్పనిసరిగా ఇస్తాము. రాష్ట్రంలో ఎవరైనా సరే క్రమశిక్షణతో పనిచేయాలనేదే మా పాలసీ. క్రమశిక్షణతో పనిచేయకపోతే చాలా ఇబ్బంది అవుతుంది. కచ్చితంగా చాలా కఠినంగా పంచాయతీరాజ్ చట్టాన్ని అమలు చేస్తాము. మా పాలనలో ఒక నెల కరెంటు బిల్లులు కూడా పెండింగు ఉండనీయం. ఎవరైనా బకాయి ఉంటే తప్పనిసరిగా వాళ్లచేత కట్టించే బాధ్యత పంచాయతీలకే ఉంటుంది. కొత్త పంచాయతీరాజ్ చట్టాన్ని చదువుకోండి. కొత్త చట్టం ప్రకారం వారికి ఎలాంటి బాధలు రావు. ప్రతిపక్ష సభ్యులు దాని గురించి వర్ణించాల్సిన అవసరం లేదు. వారికి ఎలాంటి బాధలు రాకుండా చూస్తాము. వారు చాలా సంతోషంగా పనిచేస్తారు.

జగిత్యాల మునిసిపాలిటీ అయినా ఇంకొక మునిసిపాలిటీ అయినా సరే తప్పనిసరిగా రెవెన్యూ చెల్లించాలి. మిషన్ భగీరథ ద్వారా మునిసిపాలిటీలకు మంచినీటి సరఫరా బల్క్ సప్లై చేయడానికి మీటరు కూడా ఏర్పాటు చేయడం జరుగుతుంది. కాబట్టి కచ్చితంగా ప్రతినెలా బిల్లులు చెల్లించాల్సి ఉంటుంది. ఆ డిసిప్లిన్ అండ్ ప్రుడెన్స్ చెడగొట్టింది, అరాచకంగా వ్యవస్థలను తయారు చేసింది కాంగ్రెస్ పాలకులు. కానీ మేం వాటిని అద్భుతమైన స్థానిక సంస్థలుగా, క్రియాశీలక స్థానిక సంస్థలుగా మార్చేందుకు మీ సాక్షిగానే పని చేపిస్తాం, మీరేం వర్రీ కావలసిన అవసరం లేదు.

శ్రీ డి. శ్రీధర్‌బాబు:- అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు ఏ విధంగా ట్యాక్స్ రూపంలో లేదంటే బకాయిల వసూలు రూపంలో గ్రామ పంచాయతీలు గానీ మునిసిపాలిటీలను గానీ చెల్లించటం ద్వారానే డిసిప్లిన్ తీసుకొస్తామని చెప్పారు, చాలా సంతోషం. మేం జగిత్యాల మునిసిపాలిటీకి సంబంధించిన విషయం సభ దృష్టికి ఎందుకు

తీసుకొచ్చామంటే రాబోయే కాలంలో ఇదే విధమైన ప్రస్తావన రాకుండా ఉండటానికి గౌరవ ముఖ్యమంత్రిగారు చెప్పిన విషయాలన్నింటినీ రాష్ట్రప్రజలందరూ గమనిస్తున్నారు. గ్రామ పంచాయతీలలోని ప్రజలు క్రమశిక్షణకు వస్తారని మేం కూడా ఆశిస్తున్నాము. XIV ఫైనాన్స్ కమిషన్ వచ్చినప్పుడు ఏ విధంగా అప్పుడున్న గ్రామ పంచాయతీ సర్పంచుల వద్ద ఒక్క రూపాయి లేకుండా, ప్రభుత్వం బకాయిలను తిరిగి మరలా వారి నుంచి రాబట్టిందో మనకందరికీ తెలుసు.

SRI K. CHANDRASEKHAR RAO:- Speaker Sir, again the Hon'ble Member is misleading the House. సర్పంచుల దగ్గరి నుంచి నిధులు తీసుకున్నారని చెబుతున్నారు, అది తప్పు. జగిత్యాల మునిసిపాలిటీకి సంబంధించి రూ.2 కోట్లు బకాయిలు ఉన్నాయని చెప్పారు. ఆ బకాయిలు శ్రీధర్‌బాబు గారు మంత్రిగా పనిచేసినప్పటి నుంచి ఉన్నాయి. అది వారి ఘనతనే అని తెలియజేస్తున్నాను. అవి అక్యుములేటెడ్ డ్యూస్. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే పంచాయతీలలో క్రమశిక్షణ లోపించినందుకే అదంతా జరిగింది. వారు కొత్త పంచాయతీరాజ్ చట్టాన్ని చదివితే దాని గురించి పూర్తి అవగాహన వస్తుంది. గతం ప్రభుత్వ హయాంలో జరిగిన అరాచకాలను మా ప్రభుత్వ హయాంలో కొనసాగించము. We are going to discipline all the faculties in the Local Bodies. కొత్త పంచాయతీరాజ్ చట్టాన్ని చాలా పదునుగా, కఠినంగా రూపొందించాము. పంచాయతీలకు అధికారాలు ఇవ్వడంతోబాటు విధులు, బాధ్యతలు కూడా పెట్టాం. వాటిని విస్మరించే వారికి చాలా కఠినమైన శిక్షలు కూడా పెట్టాము. We do not go back. ఈ మధ్యనే మీరందరూ పత్రికలలో కూడా చూసి ఉంటారని అనుకుంటున్నాను. ఆకస్మిక తనిఖీలు చేసి విధులు సరిగా నిర్వర్తించని వారిని తొలగించమని కూడా చెప్పాము. ఒకవేళ టీఆర్ఎస్ పార్టీకి చెందిన వారు ఉన్నా ముందుగా వారినే తొలగించమని కూడా చెప్పాము. పంచాయతీలలో డిసిప్లీన్ రావాలి. పంచాయతీలలో ఎక్కడ బకాయిలు ఉన్నా, ఎక్కడ సరిగా పనిచేయని వారు ఉన్నా దానిని మనం ఖండించాలి తప్ప దానిని మనం మోసే ప్రయత్నం చేయకూడదు, అది కరెక్ట్ కూడా కాదు. కాంగ్రెస్ ప్రభుత్వ హయంలోని బకాయిలు సుమారు రూ.3వేల కోట్లు ఉన్నాయి. ప్రతిరోజు విద్యుత్ శాఖ నుంచి ప్రభుత్వానికి లేఖల ద్వారా బకాయిలుగా ఉన్న రూ.3వేల కోట్లు చెల్లిస్తారా లేదంటే గ్రామాలకు విద్యుత్ సరఫరా కట్ చేస్తామని చెబుతున్నారు. శ్రీధర్‌బాబు గారూ, మంథనికి కరెంట్ కట్ చేయమంటారా అని అడుగుతున్నాను. విద్యుత్తు శాఖకు చెల్లించాల్సిన బకాయిలు ఎక్కడి నుంచి తెద్దాము? ఎవరి బాధ్యత వారు నిర్వర్తించకపోతే ఎలాగండీ? రూ.3వేల కోట్లు మనం బడ్జెట్ పెట్టకుండా సాధ్యమవుతుందా? స్థానిక సంస్థలు విద్యుత్తు సంస్థలకు రూ.3వేల కోట్లు బకాయిలు పడ్డాయి. వీటి గురించి ఏం చేయాలనేది గౌరవ శాసనసభ్యులు చెప్పాలి. నేను వన్ స్ట్రోక్ గ్రాంట్ కింద ఇచ్చే ప్రయత్నం చేద్దామని చెప్పాను. కొత్త పంచాయతీరాజ్ చట్టం అమలులోకి వస్తున్నది, కొత్త సర్పంచులు ఎన్నికయ్యారు. మునిసిపాలిటీ ఎన్నికలు నిర్వహించుకుని కొత్త బాడీస్ రాబోతున్నాయి. ఈ బర్డెన్ వాళ్లమీద క్యారీ కాకూడదు. క్యారీ ఫార్‌వర్డ్ అయితే ఇదే రకమైన దౌర్భాగ్య పరిస్థితి వస్తుంది. కాబట్టి విద్యుత్తు సంస్థలను మేం కోరిందేమిటంటే ఆ మూడు వేల కోట్ల రూపాయల బకాయిలలో చక్రవడ్డీ, బారు వడ్డీ కలిపి ఉన్నాయి. ఎలక్ట్రిసిటీ బిల్లు కట్టకపోతే విధించే పన్నులన్నీ కలిపి ఉన్నాయి. మేం చెప్పిందేమిటంటే ఇంత పెద్ద మొత్తం చెల్లించాలంటే వాళ్లకు సాధ్యం కాదు కాబట్టి విద్యుత్ శాఖకు వన్ టైం సెటిల్‌మెంట్ చేస్తే ప్రభుత్వం నుంచి ఏదో ఒక రకంగా దానిని సెటాఫ్ చేస్తామని చెప్పడమే కాకుండా ఇక నుంచి ప్రతినెలా వచ్చే బిల్లు రెగ్యులర్‌గా పేమెంట్లు చెల్లించే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుందని చెప్పాము. దీనికి సంబంధించి అధికారులు చర్చలు జరుపుతున్నారు. పంచాయతీరాజ్ శాఖ మంత్రిగారు మొన్ననే బాధ్యతలు తీసుకున్నారు. వాటి గురించి వెంటనే చర్చలు జరిపి వన్ టైం సెటిల్‌మెంటు చేసి, భవిష్యత్తులో ఈ రకమైన అరాచకాలు కొనసాగనివ్వమని తెలియజేస్తూ, శ్రీధర్‌బాబు గారు అంత ఫికర్ పడనవసరం లేదు. మీ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఉన్న అక్యుములేటెడ్ డ్యూస్‌ను మేం

సెటిల్ చేయాల్సి వచ్చింది. మా హయాంలో అలాంటి పరిస్థితులు రానివ్వమని సభ్యులకు మనవి చేస్తున్నాను.

11.00 ఉ. **శ్రీ డి. శ్రీధర్‌బాబు**:- గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పిన అంశంలో ఒక స్పష్టత వచ్చింది. బకాయిల విషయంలో చాలామంది పరేషాన్ అవుతుంటే ఈ ప్రస్తావన వచ్చింది. వన్ టైమ్ సెటిల్‌మెంటు ద్వారా కలెక్షన్ చేస్తున్నామనే అంశం తెలిస్తే వారికి ఇబ్బంది ఉండదు. మీరు స్పష్టత ఇచ్చారు, ఆవిధమైన కార్యక్రమం జరుగుతుందని ఆశిస్తున్నాను.

వ్యవసాయానికి సంబంధించి ఎన్‌డిఏ ప్రభుత్వం ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం అమలు చేస్తోంది. ఆ బీమా యోజన క్రింద కేంద్ర ప్రభుత్వం One Nation - One Scheme అనే ప్రోగ్రాము పెట్టింది. రబీకి సంబంధించి రైతులు రుణం తీసుకున్నప్పుడు అందులో వారి నుంచి 1.5శాతం ప్రీమియం తీసుకుంటారు. ఖరీఫ్ పంటలకు సంబంధించి 2 శాతం ప్రీమియం తీసుకోవడం జరుగుతోంది. అదే విధంగా హార్టీకల్చర్ క్రాప్స్‌కి సంబంధించి 5 శాతం ప్రీమియం తీసుకోవడం జరుగుతోంది. ఇది ప్రజలకు సంబంధించిన పెద్ద అంశం. రాష్ట్రప్రభుత్వం కూడా వీటన్నింటినీ బేరీజు వేసుకునే ఉంటుంది. గౌరవ ముఖ్యమంత్రిగారు కూడా సభలో ఉన్నారు కాబట్టి రెండు, మూడు అంశాలు వారి దృష్టికి తీసుకొస్తున్నాను. కేంద్ర ప్రభుత్వం ప్రతి జిల్లాను ఒక ప్రైవేటు బీమా కంపెనీకి అప్పజెప్పే కార్యక్రమం చేసింది. బీమా పథకంపై రైతులు సంతకం చేయకుంటే వారికి రుణం ఇచ్చే ఆస్కారం లేదు. పుల్లగుమ్మి సాయినాథ్ అనే ఒక సీనియర్ జర్నలిస్టు ఉన్నారు, ఆయన గురించి గౌరవ ముఖ్యమంత్రి గారికి కూడా తెలుసు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన మీద సాయినాథ్ గారు ఒక స్టేటుమెంటు ఇచ్చారు. దీని మీద కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు ఆలోచన చేయవలసిన అవసరం ఉందన్నారు. వారు ఏమన్నారంటే – **it shall become a biggest scam than Rafale scam** అని వారు వ్యాఖ్యానించడం జరిగింది. ఎందుకంటే ఈ స్కీమును రిలయన్స్ వాళ్లకి, ఎస్సార్ట్ వాళ్లకి అప్పజెప్పారు. గత మూడు సంవత్సరాల నుంచి రూ.66 వేల కోట్లను రైతుల నుంచి ప్రీమియం రూపంలో ఈ ఇన్సూరెన్స్ కంపెనీల వాళ్లు తీసుకున్నారు. రైతులు తాము తీసుకున్న రుణాల నుంచి 1.5 శాతం, 2 శాతం మొత్తాన్ని ప్రీమియం క్రింద కట్టడం జరిగింది. రాష్ట్ర రైతాంగం మొత్తం రూ.482 కోట్లు ప్రీమియం క్రింద కడితే వాళ్లకు బీమా క్రింద వచ్చింది నామమాత్రమే. ఉదాహరణకు చెబుతున్నాను, వివరాలు మీకు కూడా పంపిస్తాను. కనకరాజు అనే రైతు పంట నష్టపోతే అతనికి ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన క్రింద కేవలం 7 రూపాయల బీమా వచ్చింది. రెండు ఎకరాలు సాగుచేసి పంట నష్టపోతే అతనికి 7 రూపాయలు బీమా క్రింద వచ్చింది. స్వామి అనే ఇంకొక రైతుకు 10 రూపాయలు బీమా క్రింద వచ్చింది. ఈ ఫసల్ బీమా యోజన గురించి స్వామినాథన్ కమిషన్ కూడా చాలా సందర్భాలలో చెప్పారు. స్వామినాథన్ కమిషన్ చేసిన సిఫారసుల గురించి మనం చాలా సందర్భాలలో డిస్కస్ చేశాం. గతంలో మేము ప్రభుత్వంలో ఉన్నప్పుడు శాసన సభ్యులుగా ఉన్నవాళ్లు ఈనాడు కూడా సభలో ఉన్నారు. ప్రభుత్వాన్ని కోరుతున్నాను, ఏయే కార్యక్రమాలు చేపడితే రైతులకు ఉపయోగం ఉంటుందో స్వామినాథన్ కమిషన్ చేసిన సిఫారసులపై డిబేట్ పెడితే అది మీరు తీసుకున్న నిర్ణయాలకు తోడ్పాటు అవుతుందన్నది మా ఆలోచన.

మీరు నాలుగు దఫాలుగా రైతుల రుణాలను మాఫీ చేశారు. ఆ రుణాలకు సంబంధించిన వడ్డీ మాఫీ కూడా జరుగుతుందని చెప్పారు. అయితే ఇంకా చాలా బ్యాంకుల విషయంలో రైతులు ఇబ్బంది పడుతున్నారు. దాన్ని మీ దృష్టికి తీసుకొచ్చాం. ఈరోజు రైతులకు సంబంధించి ఒక ప్రధానాంశం నడుస్తోంది. ఆర్మూర్, బాల్కొండ రైతులకు సంబంధించి ఎర్రజొన్నల అంశం నడుస్తోంది. ఖమ్మం, వరంగల్, భూపాల్‌పల్లి జిల్లాల్లో మిర్చి పంటకు కనీస మద్దతు ధర అంశం నడుస్తోంది. అధ్యక్షా, మీ సొంత జిల్లాలో పసుపు బోర్డును ఏర్పాటు చేయాలని కోరితే కేంద్రం ముందుకు

రాలేదు. దాని విషయంలో ఒక ప్రత్యేకమైన ప్రస్తావన తీసుకురావాలని కోరుతున్నాను.

రైతుబంధు పథకంలో సాంకేతిక కారణాల మూలంగా కౌలు రైతులు కవర్ కాలేకపోతున్నారని, అనేక సందర్భాలలో ప్రభుత్వం చెప్పింది. మీరు ప్రవేశపెట్టిన సాంకేతిక కారణాల వల్ల రైతుబంధు పథకంలో కౌలు రైతులకు సహాయం చేయలేకపోతున్నామని గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పిన తరుణంలో మేము అడుగుతున్నాం. తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా కౌలు రైతులున్న తరుణంలో పాజిటివ్‌గా ఆలోచించి ఏదైనా పథకం పెట్టి వారిని ఆదుకోవాలని కోరుతున్నాను. ఎందుకుంటే మా ప్రాంతంలో ఈ మధ్యన 20 రోజుల క్రితం అకాల వర్షాల వల్ల కౌలు రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఆ సందర్భంగా నేను అక్కడికి వెళ్లాను. మహదేవ్‌పూర్‌లో ఎకరానికి రూ.50వేల చొప్పున కౌలుకు తీసుకుని మిర్చి పంట వేశారు, రూ.1.50 లక్షలు కౌలు చెల్లించి మూడు ఎకరాలలో మిర్చి పంట వేస్తే నష్టం వచ్చింది. అసలు రైతు లోను తీసుకున్నాడు, లోను తీసుకున్న వారికే బీమా వర్తిస్తుంది. కౌలు రైతులకు రుణాలు ఇవ్వరు, బీమా వర్తించదు కాబట్టి చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రిగారి ఇంటర్‌వెన్షన్‌ను కోరుతున్నాను.

(అంతరాయం)

I would also like to reflect the problems of the farmers. This is my right to reflect. ఏదైనా ఒక పద్ధతి ద్వారా కౌలు రైతులను ఆదుకోవాలని కోరుతున్నాను. ఎన్నిమార్లు అడిగినా కేంద్ర ప్రభుత్వం కనీస మద్దతు ధర పెంచడం లేదని మీరు గతంలో చెప్పారు. కర్ణాటక, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాలలో ఏవిధంగానైతే రైతులకు బోనస్ ప్రకటించి ఆదుకున్నారో, అదే మాదిరిగా మీరు కూడా తెలంగాణాలో బోనస్ ప్రకటించి రైతులను ఆదుకోవాలని కోరుతున్నాను.

సింగరేణి కాలరీస్‌కు సంబంధించిన అంశం ప్రస్తావనకు వచ్చినపుడు, అక్కడ ఓపెన్‌కాస్ట్ మైనింగ్‌ని అదుపు చేయాలని మీరు చాలా సందర్భాలలో అన్నారు. ఓపెన్‌కాస్ట్ మైనింగ్ వల్ల ఏవిధమైన పర్యావరణ ఇబ్బందులు ఉంటాయో మీకు తెలుసు. మాదగ్గర ఓపెన్‌కాస్ట్ మైనింగ్‌లో పెద్ద ఎత్తున భూములు కోల్పోతున్న రైతులకు సరైన ఆర్ అండ్ ఆర్ రాక అనేక ఇబ్బందులు పడుతున్న తరుణంలో, ఆ అంశం బడ్జెటులో ప్రస్తావనకు రాలేదు.

ప్రభుత్వం ఇంటెరిమ్ రిలీఫ్ ప్రకటిస్తుందని ప్రభుత్వోద్యోగులు ఎన్నో రోజుల నుంచి ఎదురు చూస్తున్నారు. ఓట్ ఆన్ అకౌంటు బడ్జెట్లో ఆ ప్రస్తావన వస్తుందని ఆశించారు కానీ రాలేదు. అప్రాప్రియేషన్ బిల్లులోనైనా ఈ అంశాన్ని ప్రస్తావిస్తారని ఆశిస్తున్నాం. పోడు భూములకు సంబంధించి మీరు ఆల్‌రెడీ అభయం ఇవ్వడం జరిగింది. అటవీ ప్రాంతంలో అనేక సంవత్సరాలుగా భూములు కాస్తు చేస్తున్న వారి గురించి ఆలోచిస్తామన్నారు. వారి గురించి ప్రత్యేకమైన ఆలోచన చేయాలి. అటవీ ప్రాంతంలో గిరిజనులు, గిరిజనేతర రైతుల సమస్యను పరిష్కారం చేయాలని కోరుతున్నాను. కొత్తగా పోడు వ్యవసాయం చేసుకుంటున్న వారి గురించి మేము మాట్లాడడం లేదు. అనేక సంవత్సరాలుగా కాస్తులో ఉంటూ పంటలు పండించుకుంటున్న రైతుల గురించి ఆలోచన చేయాలని కోరుతున్నాను.

నిరుద్యోగులకు తోడ్పాటునందించే నిమిత్తం మీరు తెచ్చిన నిరుద్యోగ భృతిని మేము ఆహ్వానిస్తున్నాం. దీని గురించి నిరుద్యోగ యువకులు వేచి చూస్తున్న తరుణంలో వెంటనే దాన్ని ఆచరణలోకి తీసుకురావాలని కోరుతున్నాను. దీనికి ఓట్ ఆన్ అకౌంటు బడ్జెటులో రూ.1810 కోట్లు కేటాయించడం జరిగింది. అయితే దానికి ఏవిధమైన నిబంధనలు పెడతారోనని నిరుద్యోగులు భయాందోళనలో ఉన్నారు. దానిపై ప్రత్యేక ప్రస్తావన చేయాలని కోరుతున్నాను.

ఎంప్లాయిమెంటుకి సంబంధించి మీరు డిక్లేర్ చేసిన వేకన్సీలలో కేవలం 28 శాతం మాత్రమే భర్తీ చేయడం జరిగింది. తెలంగాణ పబ్లిక్ సర్వీసు కమిషన్ ఇచ్చిన నివేదిక ప్రకారమే లెక్కలు చెబుతున్నాను. గ్రూప్-1 నోటిఫికేషన్

రాలేదు. గౌరవ ముఖ్యమంత్రి గారి చొరవతో తప్పకుండా త్వరలో ఆ నోటిఫికేషన్ వస్తుందని ఆశిస్తున్నాం. 2011 తర్వాత ఇప్పటి వరకు గ్రూప్-1 నోటిఫికేషన్ రాలేదని అంతా ఎదురు చూస్తున్నారు. అధ్యక్షా, ప్రభుత్వ దృష్టికి తీసుకురావలసిన అనేక అంశాలున్నాయి, మీరు సమయం ఇవ్వడం లేదు. నిన్న బిఏసిలో తీసుకున్న నిర్ణయాల మేరకు అనేక అంశాలను గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకురావాలని అనుకున్నాం. రెండోసారి పరిపాలనలోకి వచ్చిన తర్వాత అనేక కార్యక్రమాలు చేసే అవకాశం ఉంది కనుక మేము చెప్పిన ప్రతి అంశాన్ని పాజిటివ్ స్పిరిట్‌లో తీసుకుంటారనే ఉద్దేశ్యంతో చెబుతున్నాం. ఇదేదో క్రిటిసైజ్ చేద్దామనో, క్రిటికల్‌గా ఉందామనో కాదు. ఏ ప్రభుత్వంలోనైనా లోటుపాట్లు ఉంటాయి. వాటిని సవరించుకుంటూ అడ్మినిస్ట్రేటివ్ మిషనరీని ముందుకు తీసుకెళ్లే ప్రయత్నం చేస్తారనే తప్ప మరొకటి కాదు.

ఈరోజు భూ రికార్డుల ప్రక్షాళన జరుగుతోంది. గౌరవ ముఖ్యమంత్రిగారు మా కరీంనగర్ జిల్లాకు వచ్చారు. మే 10, 2018 నాడు ముఖ్యమంత్రి గారు పాసు పుస్తకాలు ఇస్తూ, కచ్చితంగా అందరికీ ఇప్పిస్తామన్నారు. వారు అధికారులతో కూడా చెప్పించారు. కానీ మాకున్న స్టాటిస్టిక్స్ ప్రకారం, ఆ జిల్లాలో కేవలం 30 శాతం మందికే పట్టా పాసు పుస్తకాలు ఇవ్వడం జరిగింది. అక్కడున్న స్టాటిస్టిక్స్ పూర్తి స్థాయిలో వన్ టు వన్ తీసుకొచ్చాను. ప్రభుత్వ దృష్టికి ఎందుకు ఈ విషయాన్ని తీసుకొస్తున్నానంటే .. if there is a political will, there should also be administrative will. కానీ ఆ విల్ ఎక్కడో కొరవడుతోంది కాబట్టి చెబుతున్నాం. దీన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం తప్పు అంటే ఇక మనం ఈ సభలో మాట్లాడవలసిన అవసరం ఏముంది? This is what I am trying to reflect.

పేద ప్రజలకు ఇచ్చిన సీలింగ్ ల్యాండ్స్ అంశాన్ని పార్ట్-బిలో పెట్టారు. ఆ భూముల వివరాలను ఆన్‌లైనులో పెట్టని కారణంగా వారికి రైతుబంధు పథకం అమలు కావడం లేదు. వారికి పెన్షన్స్ రావడం లేదు. వాళ్లు ఎన్నో ఇబ్బందులు పడుతున్న తరుణంలో వాటిని మీదృష్టికి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నాను. We are just trying to reflect the lacunae existing in the system. ఎక్కడెక్కడ చిన్న చిన్న లోపాలు/లొసుగులున్నాయో వాటిని ప్రభుత్వ దృష్టికొచ్చే ప్రయత్నం చేస్తున్నాం. పొలిటికల్ విల్ ఉన్నా కూడా, తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రజలు మా దృష్టికి తీసుకొచ్చినా, ప్రసార సాధనాలు మా దృష్టికి తీసుకొచ్చినా, వాటిని ఇక్కడ ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లవలసిన బాధ్యత మామీద ఉంది కాబట్టి, తద్వారా పాజిటివ్ వే లో ప్రభుత్వం స్పందిస్తుందనే ఆశతో మేము ఈరోజు ఇక్కడ రిఫ్లెక్ట్ చేస్తున్నాం. ప్రభుత్వం దృష్టికి తీసుకురావలసిన అంశాలు చాలా ఉన్నాయి. మీరు మరొకసారి ఎప్పుడైనా అవకాశం ఇచ్చినపుడు తప్పకుండా రిఫ్లెక్ట్ చేస్తాను. సమస్యలు పరిష్కారం కావాలనే ఉద్దేశ్యంతో రిఫ్లెక్ట్ చేసే కార్యక్రమం చేస్తున్నాను. సరైన ఎక్సర్‌సైజ్ చేసిన తర్వాత అంశాల మీద మాట్లాడుతాం. ఈరోజు సభలో ఓట్ ఆన్ అకౌంటు బడ్జెట్ పెట్టకుండా పూర్తిస్థాయి బడ్జెట్ పెట్టివుంటే ప్రజలందరూ హర్షించేవాళ్లు. కేవలం జనరల్ ఎలక్షన్స్‌ను దృష్టిలో పెట్టుకొనే నేడు ఓట్ ఆన్ అకౌంటు బడ్జెట్‌ను ప్రవేశపెట్టారనే విషయాన్ని రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని మనవి చేస్తూ, ఈ అవకాశం ఇచ్చిన మీకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

11.10 ఉ. **శ్రీ కె. చంద్రశేఖర రావు**:-అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీధర్‌బాబుగారు ప్రత్యేకంగా ఒక మూడు సబ్‌స్టేషన్ల పేర్లు ప్రస్తావించారు. వారు గాలికి చెప్పారు. అలా ఎందుకన్నారో వారికే తెలియాలి. వారు చెప్పిన తరువాత దానికోసమే నేను బయటికి వెళ్లి వ్యక్తిగతంగా విచారణ చేశాను. లాగ్ బుక్స్ చూసి మరీ చెప్పారు. I am told by the officials that for the last 20 days without any interruption 24 hours power supply was given for Mahadevpur, Kataram and Peddampet sub-stations. I am telling this after verification of the Log Books and Records. టెక్నికల్ ఇష్యూవల్ల అరగంట, పావుగంట సమస్య ముఖ్యమంత్రి ఇంట్లో, లోకం అంతటా వస్తుంటుంది. మరి వారు ఏవిధంగా వెరిఫై చేశారో వారి విజ్ఞతకే వదిలేస్తున్నాను.

శ్రీ పువ్వాడ అజయ్ కుమార్ (ఖమ్మం) :- అధ్యక్షా, మన గౌరవ ముఖ్యమంత్రి గారు 2019–20వ సంవత్సరం ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ ప్రవేశ పెట్టిన సందర్భంగా వారిని అభినందిస్తూ ఈ ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ మీద ప్రసంగించే అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. రాజకీయ కుటుంబ నేపథ్యం నుంచి వచ్చిన శాసన సభ్యుడిగా నేను అనేక మార్లు, అనేక బడ్జెట్స్ చూడటం లేదా బడ్జెట్ చర్చలలో పాల్గొనడం జరిగింది. బడ్జెట్ అంటే ఆదాయ వ్యయాలు, ట్యాక్సులు, పెట్టుబడులు, పారిశ్రామిక రాయితీల వంటి జమా పద్దులతో సాగిపోయే ఒక ప్రక్రియని ఇన్నేళ్లు మనం చూశాము. కానీ, వీటిలో సాధారణ ప్రజలకోసం నిన్న ప్రవేశ పెట్టిన ముఖ్యమంత్రిగారి బడ్జెట్ కోసం మొట్టమొదటిసారిగా ఓటాన్ అకౌంట్ బడ్జెట్ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు ఎంతో ఆసక్తిగా ఎదురుచూడటం జరిగింది. ఈ బడ్జెట్ ఆదాయ వ్యయాలు రాసే పద్దు పుస్తకం కాదు పేదల సంక్షేమం కోసం నమ్మకం కల్గించిన ఒక హామీ పత్రం అని ప్రజలందరు అనుకుంటున్నారు. ఈ బడ్జెట్‌లో గత 5 సంవత్సరాలలో ఏం జరిగింది, రాబోయే అయిదు సంవత్సరాలలో ఏం జరగబోతుందో సుస్పష్టంగా ఉంది. నూతన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత ఇది ఆరవ బడ్జెట్. సమైక్య రాష్ట్రంలో జరిగిన విధ్వంసాన్ని దృష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రిగారు గత 5 సంవత్సరాలుగా ఎంతో నేర్పు, ఓర్పుతో తెలంగాణ రాష్ట్రాన్ని సంక్షేమం వైపు ముందుకు తీసుకుపోవడం వల్ల, పథకాలన్నింటిని సమర్థవంతంగా అమలు చేయడం ద్వారా రాష్ట్ర ఆర్థిక వృద్ధి రేటు కూడా అమోఘంగా ఉంది. బడ్జెట్ ప్రవేశ పెట్టిన తర్వాత కష్టమరీగా కొన్ని వ్యాఖ్యలుంటాయి. అధికార పక్షం నుంచి అమోఘం అండ పిండ బ్రహ్మాండం, ప్రతి పక్షం నుంచి కొత్త సీసాలో పాత సారా, లేకపోతే ఇది అంకెల గారడీ అని రాజకీయ నాయకులు ప్రకటించడం మనం చూసేవాళ్లము.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. బ్రహ్మాండమైన ముఖ్యమంత్రి గారి ఆధ్వర్యంలో పరిపాలన మారింది, వ్యవసాయం బాగుంది, ఆర్థిక పరిస్థితి బాగుపడింది. కానీ, ప్రతిపక్షంవారు చేసే విమర్శలలో, పడికట్టు పదాల్లో మార్పు రావడంలేదు. సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రవేశ పెట్టిన ఈ బడ్జెట్ తర్వాతైనా సరే ఈ పదాలు మారుతాయని ప్రజలు భావించడం జరిగింది. సాక్షాత్తు ముఖ్యమంత్రిగారు ప్రవేశ పెట్టిన ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌లో మన రాష్ట్రం ప్రగతి వైపు ఏ విధంగా దూసుకుపోతుందో అనే విషయం తెలియాలంటే మన జీఎస్‌డిపి 2018–19వ సంవత్సరానికి 10.06% నమోదు కావడం, అది జాతీయ వృద్ధి రేటుకన్నా మెరుగ్గా ఉండడమనేది ఈ రాష్ట్ర పరిపాలన యొక్క విజయం, ముఖ్యమంత్రిగారి విజయంగా మనం భావించాల్సిన అవసరం ఉంది. మన రాష్ట్ర తలసరి ఆదాయం మిగతా రాష్ట్రాల కన్నా ఎక్కువగా రెండు లక్షల పైబడి 2018–19వ సంవత్సరంలో చేరుకుందంటే దాని అర్థం ప్రగతి సాధించామా, లేదా అనేది సుస్పష్టంగా తెలియజేస్తుంది. లక్షా 82వేల 17 కోట్ల రూపాయలు ప్రతిపాదిత వ్యయంలో రెవెన్యూ వ్యయం, జీతాలు, భత్యాలు, సంక్షేమానికి ఇతర అవసరాల కోసం దాదాపు లక్షా 31వేల 629కోట్ల రూపాయలు మరియు మూలధన వ్యయం కోసం 32,815 కోట్ల రూపాయలు ఈ బడ్జెట్‌లో ప్రవేశ పెట్టడం జరిగింది. ఈ బడ్జెట్‌లో గొలుసుకట్టు క్రింద దాదాపు 27,800 చెరువులను బాగు చేసుకోవడం కోసం, ప్రతి ఇంటికి సురక్షిత త్రాగునీటిని ఏప్రిల్ నెల చివరికల్లా నల్లాల ద్వారా అందజేయడం కోసం, రెవెన్యూ రికార్డుల ప్రక్షాళన మరియు ధరణీ వెబ్‌సైట్‌ను అందుబాటులోకి తీసుకురావడం, ఐటీ రంగంలో మేటిగా లక్ష కోట్లు ఎగుమతి చేసుకోవడం కోసం నిధులు కేటాయించడం సంతోషించ దగ్గ విషయం. ఇప్పటికే టీఎస్ ఐ–పాస్ ద్వారా పారిశ్రామిక రంగంలో ప్రగతి సాధించాం 'Ease of Doing Business' లో రాష్ట్రాన్ని నెం.1 స్థానంలో నిలబెట్టడం, శాంతి భద్రతలలో, తెలంగాణను, హైదరాబాద్‌ను దేశంలో ఒక సురక్షిత ప్రాంతంగా గుర్తింపు తీసుకురావడం, కోతల్లేని 24 గంటల నిరంతర విద్యుత్తును సరఫరా చేయడం ద్వారా, గురుకులాల ద్వారా, రెసిడెన్షియల్ పాఠశాలల ద్వారా ప్రభుత్వ రంగంలో విద్యను మరింత బలోపేతం చేసుకోవడం, తెలంగాణను

హరితహారంలో ఆకుపచ్చ తెలంగాణను తయారు చేసుకోవడం, బస్తీ దవాఖానాలు, కేసీఆర్ కిట్స్ పథకం, కంటివెలుగు, లేదా ENT, దంత వైద్య పరీక్షలు వంటి వినూత్నమైన ఆలోచనలతో మెరుగైన వైద్యాన్ని అందించడం కోసం, ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యం మెరుగ్గా ఉండడం కోసం, పేదల ఆత్మగౌరవ ప్రతీకగా భావించే డబుల్ బెడ్రూమ్ ఇండ్ల నిర్మాణం, గ్రామీణ ఆర్థిక పరిపుష్టికి మరియు కుల వృత్తుల ప్రోత్సాహానికి గొర్రెల పెంపకం, చేపల పెంపకం, చేనేత కార్మికుల సంక్షేమం, యంబిసి కార్పోరేషన్‌కు ఇచ్చిన వెయ్యికోట్ల నిధులు, ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ అమలుకోసం 26,418 కోట్ల రూపాయలు, మైనారిటీ సంక్షేమం కోసం రెండు వేల కోట్ల రూపాయల నిధులు కేటాయించడం గురించి ముఖ్యమంత్రిగారి బడ్జెట్ ప్రసంగంలో విన్నాము. ఈ ఒరవడి ముఖ్యమంత్రిగారికి ప్రత్యేకం. ఈ ఒరవడి కొనసాగిస్తారని ఈ బడ్జెట్ ద్వారా ప్రజలకు చెప్పడం జరిగింది. ఈ ఒరవడి కొనసాగాలి. ఎందుకంటే మేము చూస్తున్నాం. ముఖ్యమంత్రిగారు రెండవసారి ముఖ్యమంత్రిగా ఎన్నికైన తర్వాత ఎంత పట్టుదలతో ఉన్నారనేది ఈ రాష్ట్రంలో తప్పకుండా అభివృద్ధి, సంక్షేమం అనే ఈ రెండు జోడెద్దుల్ని ముందుకు తీసుకుపోయి, మిగిలిపోయిన పనులన్ని పూర్తి చేసి, ప్రాజెక్టుల్ని పూర్తి చేసి కోటి 25లక్షల ఎకరాల మాగాణీని తెలంగాణలో సృష్టించాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రిగారు కష్టపడుతున్నారు. వారికి మేము ధన్యవాదాలు, అభినందనలు తెలియజేస్తున్నాం.

11.20 ఉ. అభివృద్ధి సంక్షేమం దృష్ట్యా ఒక safe handsలో ఈ రాష్ట్రాన్ని పరిపాలిస్తున్న పెద్ద మనిషి, ఈ రాష్ట్ర ప్రజలకే కాకుండా దేశానికి కూడా ఒక రోల్ మోడల్ ముఖ్యమంత్రిగా ఈరోజు ఆవిర్భవించడం జరిగింది. ఈ రోజు తెలంగాణ రోల్ మోడల్ లేదా తెలంగాణకు సంబంధించిన రైతు బంధు పథకాన్ని మోడల్‌గా దేశ వ్యాప్తంగా మాట్లాడుకుంటున్నారు. ఈ పథకాలను మిగతా రాష్ట్రాలు కూడా పరిగణనలోకి తీసుకుని అమలు చేస్తున్నాయి. ఈనాడు మన రాష్ట్రంలో ప్రవేశపెట్టిన పథకాలు గాని, సంక్షేమ పథకాలు గాని లేదా అభివృద్ధి పథకాలు గాని కేవలం పథకాలుగా ప్రవేశపెట్టలేదు, ప్రజల గుండెల్లోకి చొచ్చుకు వెళ్లే విధంగా ఈ పరిపాలన సాగిందనేది మనకు అర్థమవుతుంది. దానికి జరిపిన కేటాయింపులను కూడా ఖర్చు పెట్టామని ఈ లెక్కల ద్వారా మనకు సుస్పష్టమవుతుంది.

మనం సంపదను సృష్టించాలి, సృష్టించిన సంపదను పేదలకు పంచాలని గౌరవ ముఖ్యమంత్రి గారు పదే పదే చెబుతూ ఉంటారు. అందులోనే కెసిఆర్ గారి నిండు మనసు మనకు కనబడుతుంది. ఈనాడు దేశం మొత్తం తెలంగాణ మోడల్‌ని ఆదర్శంగా తీసుకొని ముందుకు పోతున్న పరిస్థితి మనకు కనిపిస్తున్నది. ప్రస్తుతం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో మనం చేసిన కేటాయింపులు ఏవైతే ఉన్నాయో అవి సుస్పష్టం. రైతు బీమా పథకానికి రూ.12,000/- కోట్లు, రుణమాఫీ క్రింద రూ.6,000/- కోట్లు, రైతుబంధు పథకానికి రూ.12,000/- కోట్లు, ఆసరా పింఛను క్రింద రూ.12,000/- కోట్లు, సబ్సిడీ మరియు సన్నబియ్యం క్రింద 2500/- కోట్లు, కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకానికి 1,450/- కోట్లు మరియు నిరుద్యోగ భృతి చెల్లించడం కోసం రూ.1,810/- కోట్లు. దాదాపు ప్రతి ఏటా రూ. 40,000/- కోట్లు దేశంలో సంక్షేమం కోసం ఖర్చు పెడుతున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

ప్రగతి పథంలో కూడా మన ముఖ్యమంత్రి గారి నిండు మనసు కనపడుతూ ఉంటుంది. ఈ పథకాల అమలులో ఎటువంటి క్రైటీరియాలు ఉండవు, ఎటువంటి మతలబులు గాని, క్లాజులు గాని ఉండవు. ముఖ్యమంత్రి గారు ఏ పథకం తీసుకువచ్చినా అది నేరుగా ప్రజల సంక్షేమం కోసం ప్రవేశ పెట్టబడుతుంది. ఉదాహరణకు ఆసరా పథకం తీసుకున్నట్లయితే, వృద్ధాప్య పింఛన్ మంజూరు కోసం గతంలో 65 సంవత్సరాల వయస్సు అర్హతగా ఉంటే దానిని 57 సంవత్సరాలకు కుదించబడింది.

అలాగే వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగుల కోసం ఇచ్చే రూ.1,000/- లను వారికి

రూ.2,016/-లకు, రూ.1,500/- ఇచ్చే వారికి రూ.3,016/-లకు పెంచుతామని ఎన్నికల హామీలో ఇవ్వడం జరిగింది. దానికోసం కేటాయింపులు చేసుకొని ఎన్నికల హామీని నెరవేర్చినందుకు ముఖ్యమంత్రి గారికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

రైతుబంధు పథకంలో మన ముఖ్యమంత్రి గారు స్పష్టంగా చెప్పారు. ఒక గుంట పొలం ఉన్నా లేదా వంద ఎకరాల పొలం ఉన్నా, రైతు అయితే చాలు, ఎకరానికి రూ.4,000/- చొప్పున రెండు పంటలకు కలిపి రూ.8,000/- ఇస్తామని చెప్పడం జరిగింది. ఇందులో రైడర్స్ లేమి లేవు అధ్యక్షా. రైడర్‌లు అంటే ఉదాహరణగా చెబుతున్నాను. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం మనల్ని చూసి 'కిసాన్ సమ్మాన్ యోజన' పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ పథకాన్ని వారు ప్రవేశపెట్టినప్పుడు మొదట్లో ఎకరానికి రూ.5,000/- అనుకున్నారు, తర్వాత హెక్టార్‌కి రూ.5000/- అన్నారు, ఆ తర్వాత కుటుంబం మొత్తానికి కలిపి ఒక యూనిట్‌గా నిబంధనలను పెట్టుకుంటూ పోయారు. ఈరోజు తెలంగాణ రాష్ట్రంలోని దాదాపు 56 లక్షల మంది రైతాంగానికి రైతుబంధు పథకం అమలు చేస్తూ ఉంటే, కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ఈ అరకొర రూ. 2,000/- లు కనీసం సగం మంది రైతులకు కూడా రావడం లేదు.

డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపుకు లబ్ధిదారులు పేదవారు అయితే చాలు, కుల, మతాలతో సంబంధం లేకుండా, పార్టీలతో సంబంధం లేకుండా, దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న వారికి వంద శాతం ప్రభుత్వం యొక్క ఆర్థికసాయంతో ఇళ్ల నిర్మాణం జరిపి, వారికి ఇవ్వడం జరుగుతోంది. గత ప్రభుత్వాలు ఈ ఇళ్ల నిర్మాణంలో లోన్ ఫ్యాక్టర్, సబ్సిడీ ఫ్యాక్టర్ ఇతరత్రా లబ్ధిదారుల యొక్కస్వంత డబ్బులాంటి రకరకాల క్లాజులు ఉండేవి. అటువంటి క్లాజులు ఏమీ లేని ఒక పథకం డబుల్ బెడ్‌రూమ్ పథకం. గత నాలుగున్నర సంవత్సరాలుగా ప్రభుత్వంలో అత్యంత దగ్గరగా ఉండి ఈ పథకాలన్నింటినీ అమలు చేయించిన పరిస్థితులను మేము చూశాము. ఇవి నేరుగా లబ్ధిదారుల ఖాతాలో పడుతున్నాయి.

అలాగే ఆసరా పింఛన్ విషయంలో ప్రతి నెల మొదటి వారంలో ఒక్క రూపాయి కూడా తేడా రాకుండా వాళ్ల ఖాతాలో పడుతున్నాయి. అలాగే కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకం చూసుకున్నట్లయితే రూ.1,00,116/-లకు ఒక్క రూపాయి కూడా తగ్గకుండా నేరుగా వారి ఖాతాలో పడుతున్నాయి. ఇందులో మధ్యవర్తులు లేరు, పైరవీలు లేవు, అవినీతికి ఆస్కారం లేదు. ఇదంతా కూడా పారదర్శకంగా జరుగుతుందంటే అది కేవలం వారి పరిపాలనా దక్షత, ప్లానింగ్ వల్లనే పేదలకు ఇంత పెద్ద ఎత్తున సంక్షేమం అందుతున్నది.

వ్యవసాయం మరియు పేదల మీద పెట్టుబడిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తన విధానంగా తీసుకుంది. గతంలో బడ్జెట్‌లో ప్రవేశపెట్టిన ప్రభుత్వాలు వ్యవసాయం మీద, పేద ప్రజల మీద పెట్టే పెట్టుబడిని నిరర్థకంగా భావించేవి. అంటే unproductive expenditure. దీని మీద రాష్ట్రాలకు ఆదాయం రాదనే ఒక ఆలోచనలో ఉండేవారు. కానీ ఈనాడు మన ప్రభుత్వం బడ్జెట్‌లో వ్యవసాయం పద్దు క్రింద రూ.20,000/- కోట్లు, కరెంట్ సబ్సిడీకి ఇచ్చే రూ.5,000/- కోట్లు, నీటిపారుదల రంగానికి నేరుగా బ్యాంకుల ద్వారా ఇచ్చే రూ.22,500/- కోట్లు మరియు రుణాల ద్వారా అదనంగా రూ.5,000/-కోట్లు ప్రవేశపెట్టడం జరిగింది. అంటే దాదాపు రూ.50,000/- కోట్లు నుంచి రూ.55,000/-కోట్లు గ్రామీణ ప్రాంతంలో రైతాంగం బాగుకోసం వినియోగించడం జరుగుతూ ఉందంటే ఈ రాష్ట్రంలో ఉన్న పేద ప్రజలు మరియు రైతుల కోసం పెట్టే పెట్టుబడి, రాష్ట్రంలో జరిగే హరిత విప్లవం కోసం పెట్టే పెట్టుబడి ఖర్చుగా భావించాలని నా అభిప్రాయం.

గతంలో 'రైస్ బౌల్ ఆఫ్ ఇండియా' అంటే ఆంధ్రప్రదేశ్ అనేవారు అధ్యక్షా. ఇవ్వాళ ఆ రోజులు పోయాయి. గతంలో తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలు మాత్రమే ఈ దేశం మొత్తానికి అన్నం పెడుతున్నట్లుగా చిత్రీకరించే వాళ్లు. ఇప్పుడు ఆ ప్రాంతాలు మొత్తం చేపల చెరువులకు, రొయ్యల

చెరువులకు గొయ్యిలుగా తయారైతే, అందుకు భిన్నంగా మన తెలంగాణ రాష్ట్రం యావత్తు వరి పంటను పండించి, ప్రస్తుతం రైస్ బౌల్ ఆఫ్ ఇండియాగా ఆవిర్భవించిందని చెప్పుకోవడానికి నేను గర్వపడుతున్నాను.

ఈ సంవత్సరం మనం ఉత్పత్తి చేసిన వరి ధాన్యాన్ని నిల్వ చేయడానికి గోదాములు సరిపోవడం లేదు. అయినా సరే రోడ్ల మీద లేదా మార్కెట్ యార్డుల్లో రాశులు రాశులుగా, గుట్టలు గుట్టలుగా నిల్వచేసినప్పటికీ, మన రైతాంగం పండించిన పంటకు ఎక్కడా ఒక చిన్న అపశ్రుతి జరగకుండా, పెద్ద ఎత్తున పంట పండినా కూడా రాష్ట్ర ప్రభుత్వం చాలా ఎఫెక్టివ్‌గా ఆ పంట మొత్తాన్ని కొనుగోలు చేసి, రైతాంగానికి ఎటువంటి ఇబ్బంది లేకుండా చేయడం జరిగింది. ఈ విధంగా యావత్తు రైతాంగం ఇంత పెద్ద ఎత్తున అభివృద్ధిని సాధించడానికి కారణం మన ముఖ్యమంత్రి గారు.

వ్యవసాయం, విద్యుత్తు, గోదాములు, రుణమాఫీ, సకాలంలో ఎరువుల సరఫరా, విత్తనాలను సరఫరా చేయడం, చెరువులను మరమత్తులు చేయడం మరియు సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం ద్వారా ఈ రాష్ట్ర రైతాంగానికి తమ ఆదాయాన్ని పెంచుకునే ఒక బృహత్తరమైన అవకాశాన్ని కల్పించడం జరిగింది. ఇవ్వాళ రైతులకు పెట్టుబడి పెట్టే అవసరం లేదు, రుణం చెల్లించే అవసరం లేదు, విద్యుత్తు సమస్య అసలే లేదు. అలాగే మోటార్లు కాలిపోవడం గాని లేదా ట్రాన్స్‌ఫార్మర్‌లు కాలిపోవడం గాని, వాటి కోసం వారు ఖర్చు పెట్టవలసిన పరిస్థితి రైతులకు అసలు లేదు. కాబట్టి రైతులు కేవలం వాళ్లు పండించే పంట మీదనే దృష్టి పెట్టి, ఎఫెక్టివ్‌గా ఎంత పంటని పండించగలుగుతారనేది వాళ్లకు ఉన్న ఒకే ఒక లక్ష్యం. అందుకనే ఇవ్వాళ మనకు పెద్ద ఎత్తున పంట దిగుబడి వస్తోంది.

11.30 ఉ. అందువల్లనే వారు పండించగా వచ్చే ఆదాయం మొత్తం తన ఆదాయంగానే మిగులుతుంది. అలా తెలంగాణ రైతుల కొనుగోలు శక్తి పెరగడం వల్ల జరుగుతున్న వినియోగం వల్ల మన రాష్ట్ర ఆదాయం కూడా పెరుగుతోంది. మన రాష్ట్ర ఆదాయం అంటే, ఏదో భూముల రిజిస్ట్రేషన్ల మీద వచ్చే ఆదాయమో, లేదా అబ్కారీ మీద వచ్చే ఆదాయమో కాదు. మన రాష్ట్ర రైతాంగం సృష్టిస్తున్న ఆదాయం ద్వారా, పరోక్షంగా జరుగుతున్న కొనుగోళ్ల ద్వారా కూడా మన రాష్ట్ర ఆదాయం పెరుగుతోంది. ఏ మారుమూల గ్రామాలను చూసుకున్నా, భూమి విలువ ఎకరానికి పదిహేను లక్షల రూపాయల నుండి ఇరవై లక్షల రూపాయలు పలుకుతుంది. దానికి కారణం వ్యవసాయం మీద ఏర్పడిన నమ్మకం. గౌరవ ముఖ్యమంత్రి గారి దార్శనికత వల్లనే ఈ నాలుగు సంవత్సరాల్లో వ్యవసాయం దండగ అనే స్థానం నుండి వ్యవసాయం అంటే పండగ అనే స్థానానికి వచ్చింది. రైతుల ఆత్మహత్యలు, ఆకలి చావులు లేవు. ఆత్మహత్యలు, ఆకలి చావుల ఫిగర్స్‌ని గతంలో పెద్దఎత్తున చెప్పుకునేవారు. గతంలో శాసనసభ సమావేశాలు ప్రారంభమవుతున్నాయంటే లాంతర్లు, ఎండిపోయిన పంటలు లేదా ఇతర త్రా కార్యక్రమాలతో సమావేశాలకు వస్తుండేవారు. కానీ, గత నాలుగు సంవత్సరాలుగా అలాంటి సంఘటనలు ఏమీ లేవు, అటువంటి కార్యక్రమాలు తలపెట్టే అవకాశం కూడా లభించలేదు. అంటే, ఈ రాష్ట్ర ఆవిర్భావం నుండి ఒక్కొక్క సమస్యని అంత సమర్థవంతంగా పరిష్కరిస్తూ రాష్ట్రం సుభిక్షంగా ఉండడం కోసం గౌరవ ముఖ్యమంత్రి గారు తీసుకున్న చర్యలేనని తెలియజేస్తున్నాను.

తెలంగాణ ఏర్పడితే ఏమౌతుందోనని గతంలో చాలా భయంకరంగా చిత్రీకరించారు. చీకటే ఉంటుందన్నారు. లేదు, చీకటి కాదు, ఇది వెలుగుల తెలంగాణ అని గౌరవ ముఖ్యమంత్రి గారు కేవలం నాలుగు సంవత్సరాల్లోనే చూపించి రైతులకు ఉచితంగా 24గంటల నిరంతర విద్యుత్తును అందిస్తూ, అలాగే గృహ, వాణిజ్య, పరిశ్రమల అవసరాలకు నిరంతర విద్యుత్తుని ఇచ్చి తెలంగాణాను వెలుగు-జిలుగుల తెలంగాణగా చేస్తూ గొప్ప ప్రగతిని సాధించడం జరిగింది. ఇప్పుడే గౌరవ ముఖ్యమంత్రి గారు కూడా విద్యుత్తు విషయంలో మనం ఏరకంగా పురోగతి సాధించామో తెలియజేయడం జరిగింది.

2014 ఎన్నికలప్పుడు ప్రవేశపెట్టిన టిఆర్ఎస్ మ్యానిఫెస్టోను చూస్తే, కొత్త జిల్లాలను ఏర్పాటు చేస్తామని

హామీనివ్వడం జరిగింది. అందులో భాగంగా 10 జిల్లాలను 33 జిల్లాలుగా ఏర్పాటు చేసుకోవడం జరిగింది. 459 మండలాలని 589 మండలాలుగా చేసుకున్నాం. 43 రెవెన్యూ డివిజన్లని 69కి పెంచుకోవడం జరిగింది. 68గా ఉన్న మున్సిపాలిటీలను 136గా పెంచుకోవడం జరిగింది. అట్లాగే, 4,383 గ్రామాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసుకోవడం ద్వారా మొత్తంగా 12,751 గ్రామ పంచాయతీలుగా రూపుదిద్దుకోవడం జరిగింది. అందులో మొన్న జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో దాదాపు 8వేల పైచిలుకు సీట్లు టిఆర్ఎస్ పార్టీ గెలుచుకోవడం జరిగింది. అంటే, పరిపాలనా సంస్కరణలు ఇంత వేగవంతంగా ఒక ఐస్క్రీమ్‌ను సపరేషన్ చేసినంత ఈజీగా మన గౌరవ ముఖ్యమంత్రి గారు చేసి చూపించారు. గతంలోని ప్రభుత్వాలు ఒక కొత్త జిల్లాను ఏర్పాటు చేయాలన్నా చాలా తంటాలు పడేవారు. ఉదాహరణకు నా నియోజకవర్గంలోని రఘునాథపల్లి మండలాన్ని కొత్త మండలంగా ఏర్పాటు చేయాలని గత రెండు ప్రభుత్వాలని కోరినా కూడా దానిని మండలంగా ఏర్పాటు చేయలేకపోయారు. అట్లాంటిది, ఇన్ని గ్రామ పంచాయతీలు, ఇన్ని మండలాలు, రెవెన్యూ డివిజన్లు, కొత్త జిల్లాలను ఐస్క్రీం సపరేషన్ చేసినట్లుగా మన ముఖ్యమంత్రి గారు చేయడం జరిగింది. చిన్న జిల్లాలు ఏర్పాటు చేయడం ద్వారా జిల్లా కలెక్టర్లు, ఎస్పీల ద్వారా పరిపాలన సులభతరం అవుతుందని చేసిన ఆలోచనలు ఈరోజు మనం చూడడం జరుగుతోంది.

తమరు వ్యవసాయ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు రైతుబంధు విషయంపై తీసుకున్న నిర్ణయం చాలా పెద్ద నిర్ణయం. దాదాపు రూ.5,900 కోట్లు యాభై లక్షలమంది రైతాంగానికి, యాభై లక్షల చెక్కులు ప్రిపేర్ చేయాలి. అట్లానే యాభై లక్షల పాస్ పుస్తకాలు తయారుకావాలి. ఇది అవుతుందా? నిజంగా సాధ్యమయ్యే పనేనా అని మేమందరం కూడా ఒకానొక సమయంలో భయపడ్డాం. కానీ, నిజంగా పరిపాలనా దక్షత కలిగిన ముఖ్యమంత్రి గారు, వారికి సహకరించిన అధికార యంత్రాంగానికి అలాగే మీకు హ్యాట్సాఫ్. ఎటువంటి ఇబ్బందులు లేకుండానే 15 రోజుల్లోనే అన్ని ప్రాంతాలకు రైతుబంధుకు సంబంధించిన కొత్త పాస్ పుస్తకాల్లో ఆ చెక్కులు పెట్టి ఈ పరిపాలనా సంస్కరణల యొక్క ఫలితంగా, ఒక కవర్‌లో పెట్టి ఆ కవర్ సీల్ చేసి దానిపై పేరు వ్రాసి ప్రతి గ్రామానికి చేర్చి మా చేతుల ద్వారా ఇప్పించడం వల్ల మాకు ఆరోజు తెలిసింది.

ఇవాళ ఆ పరిస్థితి ఇతర ప్రభుత్వాలు చేయగలుగుతాయా అంటే, నాకైతే అనుమానమే. అలాగే మన గ్రామాలను బాగు చేసుకోవాలని చెప్పి, గ్రామాలు బాగుంటేనే మనం బాగుంటామనే ఉద్దేశంతో గౌరవ ముఖ్యమంత్రి గారు కొత్తపంచాయతీరాజ్ చట్టం మీద కూడా దృష్టిపెట్టి ఈ ఓట్ ఆన్ అకౌంట్(బడ్జెట్)లో సెంట్రల్ ఫైనాన్స్ కమీషన్ గ్రాంటుకు సమానంగా వంద శాతం మ్యాచింగ్ గ్రాంటుగా పల్లెలకి రూ.1,628కోట్లు ఇవ్వడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే రూ.1,628కోట్లకి - మ్యాచింగ్ గ్రాంటుగా రూ.1,628కోట్లు పల్లెలకు ఇవ్వడమంటే ఇలా గతంలో ఏ ప్రభుత్వం చేయలేదు. అట్లాగే పట్టణాలకి, స్థానిక సంస్థలకు రూ.1,037కోట్లు ఇవ్వడం ద్వారా ఇందాకనే గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పినట్లు రాబోయే రోజుల్లో అద్దంలాంటి గ్రామాలు, అద్దంలాంటి పట్టణాలు, మున్సిపాలిటీలు ఉండబోతున్నాయి.

క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్ విషయంలో కూడా మీద్వారా ఈ సభకు ఒక విషయం తెలియజేయదలచుకున్నాను. గతంలో 2004 నుండి 2014వ సంవత్సరం వరకు ఖర్చు పెట్టిన మూలధన వ్యయం పది జిల్లాల్లో రూ.54,052కోట్లు. అంటే రమారమి మన రాష్ట్రసంపదని పెంచుకునే దానిమీద కేవలం సంవత్సరానికి రూ.5,400కోట్లు ఖర్చు చేస్తే గత నాలుగు సంవత్సరాల్లో దాని వ్యయం(మూలధన) రూ.1,68,911కోట్లకు మనం చేరాం. ఈ సంవత్సరం కూడా మూలధన వ్యయం క్రింద రూ.32,815కోట్లు మనం వెచ్చించబోతున్నాం. అంటే, ఈ రాష్ట్రం ఎంత సంపదను సృష్టించిందో మీరు అర్థం చేసుకోవచ్చు. ఇదంతా కూడా మనం ఏరకంగా సంపదను సృష్టించామో లేదా క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్ దేనిమీద జరిగిందనేది కళ్లకు కనబడుతోంది.

మిషన్ భగీరథ విషయంలో కానివ్వండి, కాళేశ్వరం ఎత్తిపోతల పథకం విషయంలో కానివ్వండి, సీతారామ ప్రాజెక్ట్‌పై చేస్తున్న వ్యయం కానివ్వండి, పాలమూరు ఎత్తిపోతల పథకం క్రింద పెడుతున్న వ్యయం కానివ్వండి, మిషన్ కాకతీయ ద్వారా మనం అభివృద్ధి చేసుకుంటున్న గొలుసుకట్టు చెరువుల విధానం ద్వారా కానివ్వండి, లేదా ఇతరత్రా వాటిమీద మనం ఇన్‌వెస్ట్ చేస్తున్నాము.

అట్లాగే, Irrigation Infrastructure, Education Infrastructure, Health Infrastructure మీద కానివ్వండి, త్రాగునీటి వ్యవస్థ మీద కాని, డబుల్ బెడ్‌రూంల విషయంలో కానివ్వండి రోడ్ల విషయంలో గానీ, ఐటి మరియు ఇండస్ట్రీస్, పవర్ సెక్టార్ విషయంలో కానీ, వీటన్నింటిలో మన మూలధన వ్యయం అనేది క్లియర్‌గా కనబడుతోందని ఈ సందర్భంగా మీ దృష్టికి తీసుకువస్తున్నాను.

ఎన్నికల సమయంలో ఖమ్మం నియోజకవర్గం నుండి పోటీ చేసి గెలిచినప్పుడు అక్కడి ప్రాంత ప్రజలు ఒక కోరిక కోరారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి అన్ని కార్పొరేషన్లలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ అవసరం. మన రాష్ట్ర ప్రభుత్వం కూడా ఆ దిశగా ఆలోచిస్తుందని తెలుసుకున్నాను. కానీ, ఖమ్మం కార్పొరేషన్‌ని ఒక పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని ప్రపంచ బ్యాంకు నిధులతో అక్కడ అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని, కోరుతున్నాను. ఇప్పటికే పైలెట్ ప్రాజెక్ట్‌గా దానికి డిపిఆర్ తయారైందని తెలియజేస్తున్నాను.

అట్లాగే ఖమ్మంలో ప్రవేశించే దారిలో ఒక నది ఉంది. దానిని రివర్ ట్రిబ్యుటరీ అంటారు. అది మానేరు నది. ఆ మానేరు రివర్ ఫ్రంట్‌ని అభివృద్ధి చేయడానికి గౌరవ ముఖ్యమంత్రి గారు ఆమోదం తెలిపి నిధులు అందజేయాలని కోరుతున్నాను.

ఉమ్మడి పది జిల్లాల్లో ఒక్క ఖమ్మం జిల్లాకే విశ్వవిద్యాలయం లేకుండేది. స్తంభాద్రి యూనివర్సిటీ పేరుమీద ఖమ్మం జిల్లాలో ఒక విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయాలని విద్యార్థుల యొక్క కోరిక. కాబట్టి, ఈ మూడు అంశాలను మీ ద్వారా ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువెళ్లాలని కోరుతున్నాను.

ఈ బడ్జెట్ ద్వారా రాబోయే రోజుల్లో ఇటు అభివృద్ధి గానీ, అటు సంక్షేమం గానీ ప్రజలకు చేరటంలో ఎటువంటి అనుమానం లేదు. పరిపాలనా దక్షకుడైన మన ప్రియతమ నేత శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారి ఆధ్వర్యంలో ఈ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఆ భగవంతుడిని కోరుకొంటూ మీరు నాకు ఇచ్చిన ఈ అవకాశానికి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

11.40 ఉ.

SRI MOHD. MOAZAM KHAN (BAHADURPURA):- Mr. Speaker, Sir, first of all, I would like to congratulate the Hon'ble Chief Minister for having presented the Vote-on-Account Budget for the year 2019-20. This is the first Vote-on-Account Budget after the TRS Government has got clear-cut mandate given by the people of Telangana in the recently held elections to the Legislative Assembly.

When the first General Elections were held in the year 2014 just before the bifurcation of the State of Andhra Pradesh and after formation of the State of Telangana, the TRS Party which had promised several schemes and programmes for the development of the State and welfare of the backward classes, minorities, scheduled castes and scheduled tribes, were almost fulfilled after it had come into power. During the last five years, the State has progressed speedily and it has successfully tackled crisis in farming sector, severe power shortage and had overcome sluggish economic growth. The State had overcome teething troubles and the economic growth has been picked up. The State had achieved remarkable progress in the implementation of several irrigation projects such as Kaleshwaram, Mission Kakatiya and Mission Bagheeratha besides enhancing several welfare schemes like Aasara Pensions to the old-aged persons, Shadi Mubaraq-Kalyana Lakshmi including implementing series of welfare schemes for the benefit of the Backward Classes, Minorities, Scheduled Castes and Scheduled Tribes people.

Further, this Government has been implementing overseas scholarship scheme to the poor students of all communities and to promote educational standards among the poorer people, 200 Residential Schools for the Minorities have been sanctioned and functioning successfully. This Government has sanctioned various benefits for the benefit of the muslim community on the occasion of Ramzan and a sum of Rs. 1,000 crores in the year 2015 was sanctioned for minorities welfare during its earlier term and for the current financial year, Rs. 2,000 crores has been sanctioned for the year 2019-20. At this juncture, I would like to point out that the budgetary allocation was done for the welfare of the minorities, but proportionately, funds have not been spent for non-release of funds in the third and fourth quarter of the last financial year. Applications of 1.50 lakh students were pending with the Minority Welfare Department for the last three years, which is a serious concern to us.

I would further like to submit that this Government had sanctioned Rs. 1,000 towards Aasara pensions before last elections and as promised by TRS Party during recently held elections to the Assembly, this Government has enhanced Aasara pensions to Rs. 2,,016/- and for physically handicapped persons, it has enhanced from Rs. 1,500 to Rs. 3,016 and age limit for Aasara pensions has been reduced to 57 years thereby, more than 15.00 lakhs poor people have got eligibility to get the pensions. Towards social welfare pensions, this Government has sanctioned Rs. 12,067 crores. This Government, first time in the history of the State, has sanctioned un-employment allowance to the unemployed youth and the details are being worked out for its implementation to the eligible youth. For this purpose, Rs. 1,810 crores has been earmarked in the budget. I would request the Government that on par with unemployed, this allowance should be given to the jobless youth who have not secured the job.

I commend this Government for having accorded priority to the agricultural sector and welfare of the farmers, for which a sum of Rs. 12,000 crore was earmarked in its interim budget towards Rythu Bandhu scheme and Rs. 6,000 crores towards agricultural loan waiver. Overall, a sum of Rs. 22,500 crores has been set apart in the budget for agricultural sector, for the year 2019-20.

On account of implementing various measures, today, the State of Telangana is in power surplus and the agricultural sector is getting the power round the clock without any interruption.

However, I would request the Chief Minister Saab to ensure that uninterrupted power supply should be maintained during the summer, in view of the examinations for the students, fasting month of Ramzan which commences in the first week of May. Similarly, the State capital as well as the other Municipal areas of the village in the State is likely to face drinking water scarcity in view of the deficit rainfall during the monsoon last year. I would request the Government to ensure that drinking water issue should be tackled effectively, so that people will not face scarcity especially during the summer season and Ramzan fasting month. The Government has taken the construction of double bed room houses for the eligible poor in the GHMC area and elsewhere in the State. There is every need to expedite the construction work, while welcoming the new schemes for providing financial assistance to those intending to construct the houses in the plots owned by them.

In this connection, I would request the Government to formulate the guidelines for these schemes at the earliest, so that it would become operative in the new financial year. There are issues with regard to providing civic amenities in GHMC and HMDA areas as well as other Municipal Corporations in the State. GHMC specially requires lot of funds for upgradation of civic infrastructure such as roads, fly-overs, water supply, drainage, sanitation and solid waste management etc. The allocation for GHMC needs to be augmented when the full-fledged budget is presented after completion of Lok Sabha elections.

Sir, I would like to bring to your notice that a lot has been done towards Education and Health care sector in the State and

establishment of more Residential Schools for SCs, STs, BCs and Minorities. Overseas Scholarship and schemes for these sections and other initiatives are streamlining the functioning of private schools, Junior Colleges, Degree Colleges; Professional Colleges have been launched in the last five years.

Similarly, in the Health care sector, the introduction of KCR kits and financial assistance and establishment of 40 Dialysis centers, 40 Basti Dhawakhanas are the initial initiatives of the TRS Government. However, there is need to allocate more funds for the up-gradation of the facilities in the Government as well as General Hospitals and Specialty Hospital like Osmania Hospital, Neulofour Hospital etc. Thanks to the steps taken up by the TRS Government to tone up the functioning of the Police Department, by opening new Police Commissionrates, Police Sub- Division Circles, Police Stations, earmarking the new vehicles and equipments for them. The State has been quite peaceful for the last five years. There has been no major threat to law and order. There are several issues which we like to highlight when our Party speaks on Appropriation Bill to be tabled in the House on Monday, the 25th February, 2019.

With these words, I commend the Vote on Account Budget presented by the Hon'ble Chief Minister Saab and I thank the Hon'ble Speaker Sir for giving me this opportunity to speak. Thank you Sir.

శ్రీ సండ్ర వెంకట వీరయ్య (సత్తుపల్లి) :- అధ్యక్షా, ఎన్నికలు ముగిసి, ప్రజల తీర్పు వచ్చిన తరువాత, మొట్టమొదటి బడ్జెటును ముఖ్యమంత్రిగారు నిన్న సభలో ప్రవేశపెట్టడం జరిగింది. ఎన్నికల సందర్భంగా అనేక రాజకీయ పార్టీలు తమతమ మ్యానిఫెస్టోలను ప్రజల ముందు పెట్టడం జరుగుతుంది. అయితే టిఆర్ఎస్ పార్టీ చేపట్టిన పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల వలన ప్రజలు రెండవసారి టిఆర్ఎస్ పార్టీకి అధికారాన్ని అప్పగించడం జరిగింది. టిఆర్ఎస్ పార్టీ వారి మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను తప్పకుండా అమలుచేస్తుంది అని ప్రజలు విశ్వసించబట్టే, ప్రజలు ఆ పార్టీకి అనుకూలంగా తీర్పుని ఇవ్వడం జరిగింది. దానికి అనుగుణంగా టి.ఆర్.ఎస్. ప్రభుత్వం ముందుకు వెళతారని ఆశిస్తున్నాను.

పరిపాలనా సంస్కరణలు కానివ్వండి, రైతాంగానికి సంబంధించి రైతుబంధు పథకం కానివ్వండి, లేదా విద్యుత్తు రంగంలో తీసుకువచ్చిన సంస్కరణలు కానివ్వండి, మెట్ట ప్రాంతంలో సాగుకు కోతలు లేకుండా విద్యుత్తును రైతులకు ఇవ్వడం, ఇవి అన్నీ కూడా ఎన్నికలలో టి.ఆర్.ఎస్. పార్టీకి విజయం చేకూర్చిపెట్టాయి. భవిష్యత్తులో కూడా ఈ పథకాలు అన్నీ కూడా సక్రమంగా అమలుజరిగే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అలాగే ఈ బడ్జెటులో పెట్టిన ప్రాధాన్యతా అంశాల గురించి, ఆయా వర్గాల ప్రజలకు ఫలితాలు అందే విధంగా చూసే క్రమంలో మా సహాయసహకారాలు ఉంటాయని తెలియజేసుకుంటున్నాను.

ప్రధానంగా గురుకుల పాఠశాలల ఏర్పాటుగాని, ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ అమలుగాని, ఆసరా వంటి పెన్షన్ల పెంపు వంటి వాటి విషయంలో గానివ్వండి, రైతులకు ఇచ్చిన హామీల విషయం కానివ్వండి, వాటన్నింటిని యధాతథంగా అమలు చేస్తూ, ముందుకు పోవాలని కోరుకుంటున్నాను. గతంలో ఎన్టీఆర్ పేదలకు మంచి నాణ్యమైన విద్యను అందించాలని గురుకుల విద్యా వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగింది. దానిని స్ఫూర్తిగా తీసుకుని, నేడు ముఖ్యమంత్రిగారు విద్య లేకపోతే వెనుకబడి ఉంటారని, ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీల కొరకు ప్రత్యేకంగా నిధులు కేటాయించి, పెద్ద ఎత్తున గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసి, ఆయా వర్గాల పిల్లలకు మంచి, నాణ్యమైన విద్యను అందించాలని ఏదైతే ప్రయత్నం చేస్తున్నారో దానిని మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నాను.

11.50 ఉ. కె.జి. టు పి. జి. ఉచిత నిర్బంధ విద్యను అందించాలనే సంకల్పం ఏదైతే ఉందో, అందులో భాగంగా దళిత వర్గాలకు సంబంధించి ఒక ప్రత్యేకమైన విశ్వవిద్యాలయాన్ని నెలకొల్పడం ద్వారా మీ ఆశయాలు ఇంకా ముందుకు పోవడానికి వీలుంటుందని తెలియజేస్తున్నాను.

అదే విధంగా, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ అమలు కోసం ఎస్సీ, ఎస్టీ ఎమ్మెల్యేలతో ప్రత్యేకంగా ఒక సమావేశం ఏర్పాటు చేసి, వారి సలహాలు తీసుకుని, ఆయా పథకాల అమలు ఏ రకంగా జరుగుతున్నాయి, ఇంకా మెరుగ్గా పథకాలు అమలు జరగడం కోసం క్షేత్ర స్థాయిలో పరిశీలన చేయాలని ముఖ్యమంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను. పరిపాలనలో అనేక సంస్కరణలను తీసుకురావడం జరిగింది. స్వర్గీయ ఎన్.టి. రామారావు గారు మండల వ్యవస్థను నెలకొల్పితే, ఆ తరువాత వచ్చిన మీరు గ్రామ పంచాయతీలు గాని, జిల్లాలు గాని ఏర్పాటు చేయడం ద్వారా ప్రజలకు ఒక మంచి పరిపాలన అందించడం కోసం మీరు ప్రయత్నం చేస్తున్న విధానం వలన ప్రజలందరు సంతోషంగా ఉన్నారు. ఆ క్రమంలోనే ములుగు, నారాయణపేట జిల్లాలను నూతనంగా ఏర్పాటు చేయడం జరిగింది.

60 వేలకు పైగా ఓటర్లు ఉన్న మండలాలను కూడా విభజించడం కోసం ఆయా జిల్లా కలెక్టర్ల ద్వారా ఒక ప్రత్యేకమైన నివేదికను కోరి ప్రజల ఆకాంక్షను నెరవేర్చాల్సిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను. మా ఖమ్మం జిల్లాలోని సత్తుపల్లి, అశ్వారావుపేట నియోజకవర్గాలను కలిపి ఒక జిల్లాగా ఏర్పాటు చేయాలి. 6లక్షలకు పైగా జనాభా ఉందని ఆయా జిల్లాల నుండి కూడా విజ్ఞాపన పత్రాలు రావడం జరిగింది. కాబట్టి, సత్తుపల్లి మండలాన్ని జిల్లాగా చేసే అంశాన్ని కూడా పరిశీలించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

నిరుపేదలకు సంబంధించి డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణ పథకాన్ని తీసుకొచ్చి నిరుపేదలను ఆనందంగా ఉంచుతున్నారు. ప్రజలకు కావాల్సిన విధంగా సొంత స్థలాల్లో ఇళ్లు నిర్మించుకునే ఒక స్కీమును తీసుకురావాలని కోరుతున్నాను. 1983, 1985 సంవత్సరాల్లో నిర్మించిన ఇళ్లు నేడు శిథిలా వస్థ స్థితిలో ఉన్నాయి. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణంతోబాటు, సొంత స్థలాలు ఉన్న వారికి కూడా ఇళ్లు నిర్మించే పథకాన్ని అమలు చేయాలని కోరుతున్నాను. తెలంగాణ ప్రాంతంలో గత 15సంవత్సరాలుగా భూముల యొక్క రిజిస్ట్రేషన్ విలువలు పెంచలేదు. అందువలన ఖమ్మం జిల్లాలోని సింగరేణి ప్రాంతంలో భూసేకరణ జరుగుతోంది. 2,3 లక్షల రూపాయలకు మించి రిజిస్ట్రేషన్ విలువ లేకపోవడం వలన ఆ భూములు కోల్పోతున్న నిర్వాసితులకు సరైన పరిహారం రావడం లేదు. కరీంనగర్ నుండి గ్రీన్ ఫీల్డ్ హైవే మా ప్రాంతం మీదుగా వస్తోంది. అక్కడ కూడా బహిరంగ మార్కెట్‌లో 40 నుండి 50 వేల రూపాయల విలువ ఉంటే, ప్రభుత్వం భూముల రిజిస్ట్రేషన్ విలువ పెంచకపోవడం వలన నిర్వాసితులు కొంత నష్టపోయే పరిస్థితి వస్తోంది. నేషనల్ హైవే రావడం వలన భూములు కోల్పోతున్న నిర్వాసితులను ఆదుకోవడం కోసం ప్రయత్నం చేయాలని ప్రభుత్వాన్ని కోరుకుంటున్నాను.

ఖమ్మం జిల్లాకు సీతారామ ప్రాజెక్టును ఒక వరంగా ఇవ్వడం జరిగింది. అదే విధంగా ఎస్.ఎస్.పి. కాలువకు సంబంధించి కూడా రైతులు నిరాశకు గురవుతున్నారు. నీళ్ల విడుదల చేసేటప్పుడు ఒక మంచి పద్ధతిని తీసుకు రావాలి. ఉన్న నీటిని ఏ రకంగా వినియోగించాలి అనే విషయమై సభను ఏర్పాటు చేసి భవిష్యత్తులో మంచి సాగునీటి వినియోగ పాలసీని తీసుకురావడం ద్వారా రైతుల మధ్య విభేదాలు రాకుండా చూసే ప్రయత్నం చేయమని కోరుతున్నాను. నాగార్జున సాగర్ ఎడమ కాలువ క్రింద ఉన్న ఖమ్మం జిల్లాను కాపాడే ప్రయత్నం చేయాల్సిన అవసరం ఉంది. రైతుబంధు పథకం ద్వారా భూ రికార్డుల ప్రక్షాళన ఇంకా మిగిలిపోయి ఉంది. పాసు పుస్తకాల జారీ పెండింగ్‌లో ఉన్నందున రైతాంగం ఇబ్బంది పడుతున్నారు. రైతుబంధు పథకాన్ని వేరే రాష్ట్రాలు కూడా ఆదర్శంగా తీసుకోవడం జరిగింది. ఆ పథకంలో చిన్న చిన్న లోపాలున్నాయి. రైతుకు ఉన్న భూమి కంటే ఎక్కువగా నమోదు అయింది. నా నియోజకవర్గంలోనే 10వేల ఎకరాలకు రికార్డులు రాకపోవడం వలన రైతాంగం ఇబ్బందులు పడుతున్నారు. అందువలన ఇటువంటి విషయాల్లో కూడా ప్రభుత్వం దృష్టి పెట్టి రైతాంగం అందరికీ న్యాయం జరిగే విధంగా చూడాలని మనస్ఫూర్తిగా కోరుతున్నాను.

సంక్షేమ రంగంలో తెలంగాణ రాష్ట్రం రోల్ మోడల్‌గా ఉన్నది. అదే విధంగా, భవిష్యత్తులో కూడా తెలంగాణ రాష్ట్రం

భారత దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా ఎదిగేందుకు మీరు చేస్తున్న ప్రయత్నానికి నా సంపూర్ణమైన మద్దతును తెలియజేస్తూ, నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

جناب ٹی راجا سنگھ (JANAB T. RAJA SINGH): اسپیکر صاحب! یہ افسوس کی بات ہے کہ سی ایم صاحب نے علی الحساب بجٹ کی جو تقریر پیش کی ہے، اس کے الفاظ کچھ حد تک وہی ہیں جو گورنر صاحب نے اپنے خطبہ میں استعمال کئے تھے۔ ابھی بھی سی ایم صاحب الیکشن کے موڈ میں دکھائی دے رہے ہیں۔ اس طرح سے عوام کو گمراہ کرنے کے لئے بہت ہی چالاکی سے یہ بجٹ پیش کیا گیا ہے۔ اسپیکر صاحب! الیکشن سے پہلے سی ایم صاحب نے کئی وعدے کئے تھے جو آج تک بھی پورے نہیں کئے گئے۔ اگر ہم تلنگانہ کے نوجوانوں کے سلسلہ میں غور و خوض کریں تو کئی نوجوانوں کو روزگار دینے کا وعدہ کیا گیا تھا، لیکن آج بھی کئی نوجوان بے روزگار ہیں۔ اسی طرح سے ڈبل بیڈروم مکانات کے سلسلہ میں میں کہوں گا کہ تقریباً 2,72,000 مکانات کی تعمیر کا ہمارا نشانہ ہے، لیکن ہم نے ابھی تک صرف 19,195 مکانات ہی بنا سکے جن میں سے GHMC حدود میں صرف 1,008 مکانات ہی بنا سکے۔ اسپیکر صاحب! میں آپ کے ذریعہ سی ایم صاحب سے کہنا چاہتا ہوں کہ آج بھی کئی لوگ ایسے ہیں جن کے پاس مکان نہیں ہے اور وہ لوگ کئی پریشانیوں کا سامنا کر رہے ہیں۔ میں سی ایم صاحب سے کہنا چاہوں گا کہ ہر حلقہ اسمبلی میں ایسے کئی غریب لوگ ہیں جن کے پاس مکان نہیں ہے اور وہ مکان کے خواہشمند ہیں۔ آپ نے ایک بہت اچھا فیصلہ لیا ہے کہ آپ ہر غریب کو مکان بنا کر دیں گے۔ لیکن کچھ اسمبلی حلقوں میں مکانات بنوانے کے لئے جگہ نہیں ہے اور ایسی جگہوں پر کئی مشکلات پیش آ رہی ہیں۔ میرے حلقہ اسمبلی میں اندرونِ شہر کی چالیس ایکڑ زمین خالی پڑی ہوئی ہے جو ہمارے ہی اختیار میں ہے۔ اس زمین کا مرکزی حکومت سے کوئی تعلق نہیں ہے۔ اگر ہم اس میں سے کچھ زمین کا استعمال غریب لوگوں کے لئے گھر بنوانے کے لئے کریں تو عوام کو بہت فائدہ ہوگا۔ ساتھ ہی ساتھ تلنگانہ کی ترقی کا ایک نمونہ یہ ہے کہ پچھلے ساڑھے چار سالوں میں ہماری ریاست میں ایک بھی بڑی صنعت قائم نہیں کی گئی۔ ECIL, BHEL, BDL، ماروتی کار اور ٹاٹا کار وغیرہ کوئی بھی بڑی صنعت ہماری ریاست میں نہیں لائی گئی۔ عادل آباد میں سال 2014 سے پہلے ٹاٹا کمپنی کا قیام عمل میں لایا گیا تھا۔ اسی طریقہ سے ہم بے روزگار بھتہ دینے کی بھی بات کر رہے ہیں۔ تعلیم یافتہ بے روزگار نوجوانوں کے لئے تلنگانہ کی حکومت کی طرف سے 1810 کروڑ روپے اس بجٹ میں مختص کئے گئے ہیں۔ اس رقم کو ہم ان بے روزگار نوجوانوں تک کیسے پہنچائیں گے؟ ٹی ایس پی ایس سی کے مطابق بے روزگار نوجوانوں کی جانب سے پچھلے سال تقریباً تیس لاکھ درخواستیں موصول ہوئی تھیں۔ اگر ہم تمام بے روزگاروں کو ملا لیں تو وہ پچاس لاکھ سے زیادہ بھی ہو سکتے ہیں۔ ہم نے ہر بے روزگار نوجوان کو ماہانہ تین ہزار روپے دینے کا وعدہ کیا ہے جو رقم پورے سال کی 36,000 روپے ہوتی ہے۔ اس طرح سے اگر ہم ان تمام پچاس لاکھ بے روزگار نوجوانوں کو رقم فراہم کرتے ہیں تو وہ تقریباً بیس ہزار کروڑ روپے ہوتی ہے، جبکہ ہم نے صرف اور صرف اٹھارہ سو کروڑ روپے ہی بے روزگار بھتہ دینے کا منصوبہ بنایا ہے۔ تو باقی رقم کہاں سے آئے گی؟ اسی طریقہ سے دیہی معیشت کو سدھارنے کے لئے کوئی بھی بجٹ مختص نہیں کیا گیا ہے۔ اسی طریقہ سے توانائی کے سلسلہ میں بھی نہ کوئی نئی تجویز پیش کی گئی اور نہ ہی نیا بجٹ پیش کیا گیا۔ صاحب! میں بی جے پی کی جانب سے ایک ہی ممبر ہوں، اس لئے مجھے کم سے کم ایک گھنٹہ بولنے کا موقع تو دیا جانا چاہئے۔ اسپیکر صاحب! ہم نئی سڑکوں کی تعمیر کے لئے بھی کئی کروڑ روپے فراہم کرنے کے بارے میں سوچ رہے ہیں لیکن ابھی تک ہمارے پاس اس کام کے لئے نہ کوئی منصوبہ ہے، نہ کوئی نقشہ اور نہ ہی کوئی بجٹ ہے۔ اس سلسلہ میں بھی کوئی وضاحت نہیں ہے۔ ویسے تو ہماری ریاست کے اسمبلی انتخابات ختم ہو چکے ہیں اور پارلیمانی انتخابات ہونے والے ہیں۔ مجھے ایسا لگتا ہے کہ یہ جو علی الحساب بجٹ پیش کیا گیا ہے، یہ آنے والے پارلیمانی انتخابات کو مدنظر رکھتے ہوئے ہی پیش کیا گیا ہے۔ اسپیکر صاحب، آپ نے مجھے جو وقت دیا ہے اس کے لئے میں آپ کا شکریہ ادا کرتا ہوں۔

12.00 మ.

శ్రీమతి పి.సబితా ఇంద్రారెడ్డి (మహేశ్వరం):- ధన్యవాదాలు అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత మొట్టమొదటిసారి అసెంబ్లీలో మాట్లాడే అవకాశం కల్పించిన గౌరవ స్పీకర్ గారికి, అలాగే పార్టీ అధిష్టానానికి, మా నియోజకవర్గ ప్రజలందరికీ నా ధన్యవాదాలు తెలుపుతున్నాను. గతంలో మావారు ఇంద్రారెడ్డి గారు మంత్రిగా ఉన్నప్పుడు తెలంగాణ అభివృద్ధి కోసం, తెలంగాణ ప్రజలు పడుతున్న ఇబ్బందులను చూసి, తెలంగాణ రాష్ట్రం రావాలని తపన పడేవారు. అలాంటి తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఈరోజు అసెంబ్లీలో మాట్లాడటం వ్యక్తిగతంగా నాకు చాలా సంతోషంగా ఉందని తెలియజేసుకుంటున్నాను.

రైతు దేశానికి వెన్నెముక అయితే ప్రభుత్వాలు రైతుకు వెన్నెముక కావాలి. రైతుకు సాగునీరు, గిట్టుబాటు ధర అందించినట్లయితే వారు సంతోషంగా ఉండగలుగుతారు. రైతుకు గాని, వ్యవసాయానికి గాని ఏ ప్రభుత్వం వచ్చినా ఆసరా కల్పించి, ఆదుకునే ప్రయత్నం చేయాలి. 2004 సంవత్సరంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు వ్యవసాయానికి ఉచిత విద్యుత్ ఇస్తామని అంటే, ఆ రోజు వారు హేళన చేసిన సందర్భాలు చూశాం. ఈరోజు తెలంగాణ వచ్చిన తరువాత 7 గంటల ఉచిత విద్యుత్ ఇచ్చిన ఆ మూలమే ఈరోజు 24 గంటల ఉచిత విద్యుత్ ఇవ్వడానికి బీజం పడిందనేది మర్చిపోవద్దని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను.

దానితోపాటు రైతును అప్పుల బాధ నుండి బయటపడేయాలంటే రైతు చేసిన అప్పులను రుణ మాఫీ చేయాలని ఆరోజు యుపిఏ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈరోజు ఏ ప్రభుత్వాలు వచ్చినా కూడా రైతుకు ఉన్న రుణ భారాన్ని తగ్గించాలనే ప్రయత్నం చేస్తున్నారు. రైతులకు ప్రభుత్వం ఎంత సహాయం అందించిన అది తక్కువే అధ్యక్షా.

అలాగే రైతుతోపాటు రైతు కూలీల గురించి కూడా ఆలోచించాలి. ఆ కూలీలను ఆదుకోవడానికి ఆరోజు యుపిఏ ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టింది. ఇప్పటికీ కూడా కొన్ని లక్షల కుటుంబాలకు ఈ పథకం ఆసరాగా ఉందని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను.

ఈ రోజు రైతుబంధు పథకం క్రింద ఎకరానికి రెండు పంటలకి కలిపి సంవత్సరానికి రూ.10000/- వరకు ఇస్తామని ప్రభుత్వం నిన్న బడ్జెట్‌లో ప్రస్తావించారు. దీంట్లో చిన్న క్లారిటీ ఇవ్వాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన కిసాన్ సమ్మాన్ యోజన క్రింద వచ్చే నిధులు దీనికి అదనంగా ఇస్తారా? లేకపోతే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిపి ఈ రూ.10000/- ఇస్తున్నారా అనేది క్లారిటీ ఇవ్వాలని కోరుతున్నాను. ఈ పథకం క్రింద రైతులకు డబ్బులు వేస్తున్నట్లు మెసేజ్‌లు వచ్చాయి కాని, వారి బ్యాంకు ఖాతాలలో డబ్బులు జమ కాలేదు.

ఉదాహరణకు రంగారెడ్డి జిల్లాలో 99 వేల మంది రైతులు ఇప్పటికీ బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారు. ఖాతాలలో డబ్బులు పడ్డాయి, వెళ్లి తీసుకోమని మెసేజ్‌లు మాత్రం వచ్చాయి. ఇంతవరకు వారి ఖాతాలలో డబ్బులు జమ కాలేదనే విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తున్నాను. రైతుబంధు, రైతు బీమా పథకాల బదులు రైతుకు గిట్టుబాటు ధర అందించాలని కోరుతున్నాను. గిట్టుబాటు ధర వస్తే, రైతు అనే వాడు రాజుగా బ్రతుకుతాడు. ఆ గిట్టుబాటు ధర కల్పించడానికి ధరల స్థిరీకరణ రూపంలో కొంత ఫండ్ ఏర్పాటు చేసుకోవడం చాలా అవసరమని విజ్ఞప్తి చేస్తున్నాను. గోదాములు కట్టుకుందామని రాష్ట్ర ప్రభుత్వం చెబుతోంది. గిట్టుబాటు ధర వచ్చే వరకు గోదాములను వాడుకోవచ్చునని రైతులకు అవగాహన కల్పించవలసిన అవసరం ఉంది.

అలాగే భూప్రక్షాళన విషయంలో రైతులకు అన్ని సమస్యలు తీరిపోయి ఎటువంటి ఇబ్బంది ఉండదు, మళ్లీ రెవెన్యూ ఆఫీసుల చుట్టు తిరగవలసిన అవసరముండదని అనుకున్నాను. కానీ ఇప్పటికీ చాలా మంది రైతులు రెవెన్యూ ఆఫీసుల చుట్టూ తిరుగుతూ ఉన్నారు. ఆ సమస్యలు మళ్లీ అలాగే కొనసాగుతున్నాయి. ఇది విమర్శ కాదు. ఈ విషయం గురించి పరిశీలించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

రైతు రుణమాఫీ గతంలో వలె విడతలవారీగా కాకుండా ఒకేసారి మాఫీ చేస్తే బాగుంటుందని నేను ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. నాలుగున్నర సంవత్సరాలలో ఐదుసార్లు రుణమాఫీ చేయడం వల్ల రైతుల కన్నా ఎక్కువగా బ్యాంకులకే మేలు జరిగింది. రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారనే విషయాన్ని ఒకసారి గమనించాలని కోరుతున్నాను. దానివల్ల 2014 సంవత్సరం నుండి ఇప్పటి వరకు ఏ రైతు కూడా బ్యాంకు నుండి రుణమాఫీ తీసుకునే అవకాశం రాలేదని ఒకసారి గమనించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. 2014 సంవత్సరం నుండి దాదాపు 34 లక్షల మంది రైతుల పాసుబుక్‌లు ఇప్పటి వరకు బ్యాంకుల్లోనే ఉన్నాయనేది గమనించాలని ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

అదేవిధంగా రైతుకు కావలసింది సాగునీరు. ఆ సాగునీరు అందించినట్లయితే వారు భూములలో బంగారం పండిస్తారు. దానిని మనం కాదనలేని నగ్నసత్యం. ఈరోజు నీటిపారుదల విషయంలో తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ చూసినా కాళేశ్వరం అనే పదం విరివిగా వినిపిస్తోంది. ఆ విషయంలో తప్పకుండా అభినందిస్తాము. కాని కాళేశ్వరం కన్నా ముందు కట్టిన నాగార్జునసాగర్, శ్రీశైలం, ఎల్లంపల్లి, ఎస్ఆర్ఎస్‌పి మొదలైన ప్రాజెక్టుల గురించి మనం ఒకసారి గుర్తు చేసుకోవాలి. ఇప్పటికి కూడా రాష్ట్రంలో రైతులకు నీరందిస్తున్నామంటే గత పాలకులు నిర్మించిన భారీ సాగు నీటి ప్రాజెక్టులను ఖచ్చితంగా గుర్తు చేయవలసిన అవసరముంది. ఏ కాళేశ్వరం గురించి ఈరోజు మనం మాట్లాడుతున్నామో, దాని నుంచి ఇప్పటి వరకు ఒక్కఎకరానికి కూడా నీరందించలేదనేది ఒకసారి గమనించాలని కోరుతున్నాను. ఇంకొక విషయం కూడా గుర్తు పెట్టుకోవాలి.

12.10 మ. సమైక్య రాష్ట్రంలో జారీ చేసిన అధికారిక ఉత్తర్వులను తెలంగాణ రాష్ట్రానికి కృష్ణా, గోదావరి జలాల్లో 1350 టిఎంసిల నీటి వాటా ఉన్నట్లుగా బడ్జెట్‌లో పొందుపరిచారు. 1350 టిఎంసిల నీటి వాటా తెలంగాణ రాష్ట్రానికి ఉందని

చెప్పాము కాబట్టి వాటిని హక్కుగా వాడుకోవటానికి అవకాశం ఏర్పడిందనే విషయాన్ని మీరు అంగీకరించాలి. తెలంగాణ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టుపై పెట్టిన శ్రద్ధ పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుపై పెట్టలేదని నాకు కొంత బాధగా ఉన్నది. దయచేసి ఆ విషయం గురించి ఆలోచించాలని ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. రెండు పెద్ద ప్రాజెక్టులను మనం తీసుకుంటున్నా జాతీయ హోదా గురించి గట్టిగా పోరాడలేదనే ఆలోచన ఖచ్చితంగా వస్తుంది. రంగారెడ్డి జిల్లా గురించి ప్రత్యేకంగా ఆలోచించాలని గౌరవ ముఖ్యమంత్రి గారికి విన్నవిస్తున్నాను. కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి రంగారెడ్డి జిల్లాను తీసివేసినప్పుడు పాలమూరు-రంగారెడ్డిలో ఇన్‌క్లూడ్ చేస్తామన్నారు. అది ఇప్పటివరకు మొదలుపెట్టలేదు. ఇబ్రహీంపట్నం, మహేశ్వరం నియోజకవర్గానికి సంబంధించి గౌరవ ముఖ్యమంత్రిగారు గతంలో ఒకసారి ఇబ్రహీంపట్నం నియోజకవర్గానికి వచ్చినప్పుడు డిండి ప్రాజెక్టు ద్వారా రెండు నియోజకవర్గాలకు నీళ్లు అందిస్తామని చాలా గట్టిగా హామీ ఇచ్చారు. మరొక్కసారి మీరు ఇచ్చిన హామీని గౌరవ ముఖ్యమంత్రిగారికి గుర్తు చేస్తూ, దిండి ద్వారా ఇబ్రహీంపట్నం, మహేశ్వరం, కల్వకుర్తికి సాగు నీరును అందించడానికి బడ్జెట్‌లో ప్రస్తావన లేదు కాబట్టి ఒక్కసారి గౌరవ ముఖ్యమంత్రిగారికి ఈ విషయాన్ని గుర్తు చేస్తున్నాను.

మిషన్ కాకతీయ అమలులో భాగంగా చెరువుల పునరుద్ధరణ ఎంత ముఖ్యమో చెరువులను నింపే కార్యక్రమం విషయం గురించి కూడా తప్పకుండా ఆలోచించాలి. గతంలో ఇబ్రహీంపట్నంలో గౌరవ ముఖ్యమంత్రిగారు ఒకసారి మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం చెరువు చాలా పెద్ద చెరువు, దానిని ఖచ్చితంగా నింపుతామని హామీ ఇచ్చారు. హైదరాబాద్ నగరం చుట్టుప్రక్కల అలాంటి ఎన్నో చెరువులు ఖాళీగా ఉన్నందున వాటిని నింపితే వ్యవసాయానికి వాడుకోకపోయినా భూగర్భజలాలు పెరిగే అవకాశం ఉంటుంది. ఈ విషయాన్ని పరిశీలించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. హైదరాబాద్‌ను విశ్వనగరంగా చూడాలని అందరం అనుకుంటున్నాము. హైదరాబాద్‌లో ఉన్న చెరువుల పరిస్థితి ప్రత్యేకంగా ఉంటుంది. చుట్టుప్రక్కల కాలనీల డ్రైనేజ్ సిస్టమ్‌ను తీసుకొచ్చి చెరువుల్లో కలపడం వల్ల, హెచ్ఎమ్‌డిఏ పరిధిలో ఉన్న చెరువులన్నీ కూడా ఓపెన్ సెప్టిక్ ట్యాంక్‌లుగా మారిపోయాయి. వాటి మీద ప్రత్యేకమైన దృష్టి పెట్టి, ప్రత్యేకమైన ప్రణాళిక పెట్టాలనే విషయాన్ని ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకొస్తున్నాను.

డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణ విషయం గురించి ప్రస్తావించదలచాను. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి ఎంతో మంది నిరుపేదలు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల గురించి ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వం వచ్చిన కొత్తలో సమగ్ర కుటుంబ సర్వే చేసిన సందర్భంలో ఇళ్లు లేని వాళ్లు దాదాపు 22లక్షల మంది ఉన్నారని ప్రభుత్వం వద్ద నివేదిక ఉన్నది. నిన్న బడ్జెట్ మీటింగ్‌లో మెన్షన్ చేసిన ప్రకారం రెండు లక్షల డెబ్బై అయిదు వేల ఇండ్లను గత నాలుగు సంవత్సరాల నుంచి కడుతూనే ఉన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల అర్హత ఏమిటని ఒక్కసారి క్లారిటీ ఇవ్వకపోవడం వల్ల ఎంతో మంది అప్లికేషన్లు పెట్టుకొని ఎదురు చూస్తున్నారు.

ఉదాహరణకు గతంలో జిహెచ్ఎంసి ఎన్నికలు జరిగిన తర్వాత రంగారెడ్డి జిల్లాలో ఉన్న 50 డివిజన్లకు సంబంధించిన వాళ్లందరూ కలెక్టరేట్ దగ్గర దరఖాస్తులు పెట్టుకోమని అంటే మొత్తం మూడు లక్షల యాభై వేల మంది డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కోసం దరఖాస్తులు పెట్టుకున్నారు. ఎన్నికలు అయిపోయిన తర్వాత మీ సేవా కేంద్రాల ద్వారా మళ్లీ అలాంటి దరఖాస్తులు పెట్టుకుంటున్నారు. ఇప్పటికైనా అర్హత గురించి ఒక క్లారిటీ ఇస్తే వాళ్లు దళారుల బారిన పడకుండా ఉంటారని గుర్తు చేస్తున్నాను. సొంత స్థలం ఉండి ఇళ్లు కట్టుకోవడానికి ఆర్థిక సహాయం ఇస్తామని చెప్పారు. అది ఎప్పటి నుంచి ఇస్తారనే క్లారిటీ ఇవ్వాలి. గ్రామాలలో స్థలాలు లేని వాళ్లకు కూడా స్థలాలు ఇస్తే బాగుంటుందని ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను. ఎందుకంటే చిన్నచిన్న ఇళ్లు ఉంటాయి, కుటుంబాలు పెరిగి ఉంటాయి కాబట్టి ఈ విషయం గురించి ప్రభుత్వం ఆలోచన చేయాలి.

గతంలో గౌరవ ముఖ్యమంత్రిగారు అసెంబ్లీ సాక్షిగా ఒక హామీని ఇచ్చారు. హైదరాబాద్ చుట్టుప్రక్కల జెఎన్ఎన్‌యుఆర్ఎమ్, రాజీవ్ గృహకల్ప ఇళ్లు కట్టారు. దాదాపు 80వేల ఇళ్లలో 50వేల ఇళ్లు అలాట్ చేయబడ్డాయి. 30వేల ఇళ్లు ఖాళీగా ఉన్నాయి. వాటిని అర్హత కలిగిన వాళ్లకు ఇవ్వాలి. జెఎన్ఎన్‌యుఆర్ఎమ్, రాజీవ్ గృహకల్పకు సంబంధించిన బ్యాంకు బకాయిలన్నీ కూడా మాఫీ చేస్తామని ఇదే అసెంబ్లీ సాక్షిగా గౌరవ ముఖ్యమంత్రిగారు హామీ ఇచ్చారు. ఆ రోజు ఆ ఇళ్లకు సంబంధించిన వాళ్లందరూ చాలా సంతోషపడ్డారు. బ్యాంక్‌వాళ్లందరూ జబర్దస్తీగా బ్యాంక్ లోన్ కట్టాలని వాళ్లను వేధిస్తున్నారు. కొంత మంది ఇప్పటికే లోన్ కట్టారు, కొంత మంది కడుతూ ఉన్నారు.

శ్రీ కె.చంద్రశేఖర రావు:- ఇండ్ల రుణమాఫీ గురించి చెప్పిన అంశాన్ని మరొక్కసారి చెప్పండి.

శ్రీమతి పి.సబితా ఇంద్రారెడ్డి:- హైదరాబాద్ చుట్టుప్రక్కల జెఎన్ఎన్‌యుఆర్ఎమ్, రాజీవ్ గృహకల్ప ఇళ్లను గతంలో కట్టారు. 80వేల ఇళ్లు కడితే, 50వేల ఇళ్లు గతంలో అలాట్ చేశాము. 30వేల ఇళ్లు ఖాళీగా ఉన్నాయి. వాటిని కూడా అర్హత కలిగిన వారికి ఇవ్వాలి. గౌరవ ముఖ్యమంత్రిగారు ఇదే అసెంబ్లీ నుంచి గతంలో ఒక హామీ ఇచ్చారు. జెఎన్ఎన్‌యుఆర్ఎమ్, రాజీవ్ గృహకల్పలో ఉన్న వాళ్లకు బ్యాంకులకు కట్టాల్సిన బాకీ మాఫీ చేస్తున్నామనే హామీ ఇచ్చారు. దయచేసి ఈ విషయాన్ని పరిశీలించమని కోరుతున్నాను. అప్పుడు ఒక సంవత్సరం బ్యాంకు వాళ్లు ఊరుకున్నారు. సంవత్సరం తర్వాత బ్యాంకు వాళ్లు బకాయిలు కట్టమని అడగసాగారు. ముఖ్యమంత్రిగారు ఇచ్చిన హామీని తప్పకుండా నిలబెట్టుకుంటారని వారు ఎదురుచూస్తున్నారనే విషయాన్ని ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకొస్తున్నాను.

మహిళలకు సంబంధించి, రాష్ట్రంలో మహిళా సంఘాల పనితీరు ఏ విధంగా ఉన్నదో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. మహిళా సంఘాలకు ఇవ్వాల్సిన వడ్డీని రిలీజ్ చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. రంగారెడ్డి జిల్లాలో మహిళా సంఘాలు 13 మహిళా బ్యాంకులు రన్ చేస్తున్నాయి. 15సంవత్సరాల నుంచి చాలా పర్ఫెక్ట్‌గా పద్ధతిగా రన్ చేస్తున్నారు. ఈ మధ్య అధికారులు మీరు ఆ బ్యాంకులను క్లోజ్ చేసుకోండి, ఆ బ్యాంకులను రన్ చేయాల్సిన అవసరం లేదని చెబుతున్నారు. కమర్షియల్ బ్యాంకులు ఏ విధంగా లోన్లు ఇస్తున్నాయో వీళ్లు కూడా ఆ విధంగా లోన్లు ఇస్తూ బాగా రన్ చేస్తున్నారు కాబట్టి వాళ్లను ఎంకరేజ్ చేస్తే బాగుంటుందని గౌరవ ముఖ్యమంత్రిగారికి తెలియజేస్తున్నాను.

ఆసుపత్రుల విషయం గురించి నిన్న బడ్జెట్‌లో ప్రస్తావించారు. హైదరాబాద్‌లో బస్తీ దవాఖానాలు ఏర్పాటు చేస్తున్నారని చెప్పారు. హైదరాబాద్‌లోనే కాకుండా మున్సిపాలిటీల్లో కూడా ఇలాంటి బస్తీ దవాఖానాలు ఏర్పాటు చేస్తే పేదవారికి ఉపయోగకరంగా ఉంటుందని ముఖ్యమంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. కొత్తగా 68 మున్సిపాలిటీలను ఏర్పాటు చేశారు. పాత మున్సిపాలిటీలు కాకుండా కొత్త మున్సిపాలిటీలకు అధికారులను సరిగ్గా నియమించలేదు. పాత గ్రామపంచాయితీలో ఉన్న సిబ్బందినే ఇప్పటివరకు కంటిన్యూ చేస్తున్నారు. వాళ్లకు సరైన డైరెక్షన్ లేకుండా చాలా ఇబ్బందులు ఎదుర్కుంటున్నారు. కాబట్టి పూర్తిగా సిబ్బందిని నియమించేట్లు ప్రయత్నం చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. గ్రామపంచాయితీలు కానీ, మున్సిపాలిటీలు కానీ అద్దంలా మెరవాలనుకుంటున్నామని ఇంతకు ముందు గౌరవ ముఖ్యమంత్రిగారు చెప్పారు. అందుకు అందరం కూడా సహకరిస్తాము. నిజంగా అలా మెరవాలంటే గ్రామపంచాయితీలకు, మున్సిపాలిటీలకు స్పెషల్ ఫండ్ ఇస్తే బాగుంటుంది. ఉదాహరణకు నా నియోజకవర్గంలో జల్‌పల్లి అనే మున్సిపాలిటీ ఉన్నది. అక్కడ 95శాతం ముస్లిం సోదరులు ఉంటారు. అక్కడ చాలా దారుణమైన పరిస్థితులు ఉంటాయి. ఇలాంటి మున్సిపాలిటీలకు అదనంగా నిధులు ఇస్తే అన్ని మున్సిపాలిటీలు అభివృద్ధి కావడానికి అవకాశం ఉంటుందని గౌరవ ముఖ్యమంత్రిగారిని కోరుకుంటున్నాను.

నియోజకవర్గానికి ఒక ఆసుపత్రిని నిర్మిస్తామన్నారు. దాని గురించి ప్రత్యేకంగా ఆలోచించాలని కోరుతున్నాను. విద్యా రంగానికి సంబంధించి స్కూల్ ఎడ్యుకేషన్ ఎంత ముఖ్యమో, హయ్యర్ ఎడ్యుకేషన్ కూడా అంతే ముఖ్యం. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలని గౌరవ ముఖ్యమంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఎందుకంటే, ఎస్సి, ఎస్‌టి, బిసి, మైనారిటీ విద్యార్థులు ఎక్కువగా ఉంటారు కాబట్టి ఈ విషయంలో ప్రత్యేకమైన దృష్టి పెట్టాలని కోరుతున్నాను. మిషన్ భగీరథలో పాడైపోయిన రోడ్ల మీద దృష్టి పెట్టాలని కోరుకుంటున్నాను. చివరగా నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు చెబుతున్నాను. మహిళలకు ఏ అవకాశం ఇచ్చినా బాగా చిత్తశుద్ధితో చేయగలుగుతారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన మొదటి ప్రభుత్వంలో మహిళలకు కేబినెట్‌లో ప్రాధాన్యత కల్పించ లేదు. కనీసం, రెండవ ప్రభుత్వంలోనైనా మహిళలకు ప్రాతినిధ్యం ఇవ్వాలని తెలంగాణ మహిళా సమాజం తరఫున కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

MR.SPEAKER:- Discussion on Annual Financial Statement (Budget) (Vote on Account) for the financial year 2019-2020 and also Supplementary Estimates and Expenditure for 2018-2019 is over. Now, I request the Hon'ble Chief Minister to give reply.

12.20 మ. **శ్రీ కె. చంద్రశేఖర రావు** :- అధ్యక్షా, ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ మీద చర్చలో పాల్గొన్న గౌరవ సభ్యులు శ్రీధర్‌బాబు గారు, పువ్వాడ అజయ్ కుమార్ గారు, మౌజం ఖాన్ గారు, సండ్ర వెంకట వీరయ్య గారు, రాజాసింగ్ గారు, సబితా ఇంద్రారెడ్డి గారు మంచి సలహాలు ఇచ్చారు. ఇంకా బాగా సలహాలు వస్తాయని ఆశించాను కానీ అంత గొప్పగా రాలేదు. కొన్ని విమర్శలు కూడా చేశారు. ఏం చేసినా చర్చలో పాల్గొని కొన్ని సూచనలు ఇచ్చినందుకు వారందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. శ్రీధర్‌బాబు గారు వారి ప్రసంగంలో చేసిన అంశాలకు సంబంధించి గత నాలుగున్నర సంవత్సరాల నుంచి ఇవే విమర్శలు చేస్తున్నారు. దాని తరువాతనే ఎన్నికలకు వెళ్లాము, ప్రజలు తీర్పు చెప్పారు. కాబట్టి ఇతర అంశాలు మాట్లాడితే బాగుండేది. సబిత గారు మాట్లాడుతూ మంచి సూచనలు చేసినందుకు వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. నిర్మాణాత్మకమైన సలహాలు చాలా ఇచ్చారు. వారు చెప్పిన సలహాలను తప్పనిసరిగా అమలు చేయాల్సిన అవసరమున్నది. శ్రీధర్‌బాబు గారు చాలా సీనియర్ సభ్యులే కాకుండా గతంలో మంత్రిగా కూడా పనిచేశారు. ఓట్ ఆన్ అకౌంట్‌లో 44 శాతం ఎందుకు తీసుకుంటున్నారని అడిగారు. కానీ అసలు మనం తీసుకున్నది 50 శాతం. వారికి అవగాహన ఉండాలి. ఎందుకంటే తీసుకున్న ఎనభై వేల కోట్ల రూపాయలను హౌస్ తప్పనిసరిగా పాస్ చేయాలి. సభకు ఇచ్చిన అకౌంట్లలో ఆ అకౌంట్ కూడా ఉన్నది. దీనిని చార్జ్‌డ్ అకౌంట్ అని అంటారు. అది సభ పాస్ చేయాల్సిన అవసరముండదు. ఉదాహరణకు రాజ్ భవన్ ఎక్స్‌పెండీచర్, కేబినెట్ ఎక్స్‌పెండీచర్ వంటివి చార్జ్‌డ్ అకౌంట్ కిందకు వస్తాయి. రెండూ కలిపి చూసినప్పుడు దాదాపు ఎనభై వేల రెండు వందల ఎనభై కోట్ల రూపాయలు సభ మంజూరు చేయాల్సిన అవసరముంటుంది. చార్జ్‌డ్ అకౌంట్ రూ.10వేల 737 కోట్లుగా వారికిచ్చిన లెక్కలలో ఉన్నాయి. మరి శ్రీధర్‌బాబు గారు మంత్రిగా ఉన్నప్పుడు వారికి మంచిగా ట్రైనింగ్ ఇచ్చారా లేదా అనేది తెలియదు. అసలు లోపం ఎక్కడున్నదో అర్థం కావడం లేదు. సభ్యులు చూసి మాట్లాడితే సభ గౌరవంతోబాటు సభ్యుల గౌరవం కూడా పెరుగుతుంది.

ఓట్ ఆన్ అకౌంట్ మూడు నెలలకు, నాలుగు నెలలకు ఎందుకనేది నాన్ ఇష్యూ, బడ్జెట్ యొక్క గుణాత్మకతను చూడాలే గానీ, గణాత్మకతను కాదు చూడవలసినది. ఇంకో గణాత్మక విషయంలో కూడా వారు పప్పులో కాలు వేశారు. 2018-19 బడ్జెట్‌కు సంబంధించిన మొత్తం ఫిగర్ ఏదైతే ఉందో, it is not making any change to the total figure of the budget of 2018-19. Within the framework ఉండే అటువంటి లిమిట్స్ మారుతాయి. ప్రతి సంవత్సరం కేంద్ర, రాష్ట్రాల్లో ఏ పార్టీ ఉన్నా, ఏ ప్రభుత్వం ఉన్నా అత్యంత సహజంగా జరిగే బడ్జెట్ ప్రక్రియ ప్రతిదానికి ఆ మార్పు చేర్పులకు, వాడకాలకు కూడా శాసన సభ

అనుమతి తప్పనిసరి కావునా, అది రాజ్యాంగ విధి కాబట్టి **supplementary estimates** అని చెప్పి ప్రతి బడ్జెట్‌తో వస్తుంది. శ్రీధర్ బాబుగారు మినిస్టర్‌గా ఉన్నప్పుడు కూడా **supplementary estimates submit** చేశారు. చేయడం ఆనవాయితీ కూడా. అదే ఇక్కడ జరిగింది అందులో ఏమి తప్పులేదు. మీరు 23వేల కోట్ల రూపాయలు అదనంగా అన్నారు.

(అంతరాయం)

అది చివరగా అడగండి. ఇలాంటి టెక్నికల్ విషయాలు చూసి మాట్లాడితే మన సభ గౌరవం ఇనుమడిస్తుంది. సభ్యులకు కూడా మంచిది. ఇంకా కొన్ని విషయాలు గౌరవ సభ్యులు హౌజ్‌ను మిస్‌లీడ్ చేసినారు బాధాకరం.

FRBM limit దాటినామని చెప్పారు. ఎక్కడ కూడా దాటలేదు. The greatness, the credibility, the prudence of the Telangana Government is neither we have increased FRBM limit nor we have defaulted in the debt service. అదే ఈరోజు మాకున్న గౌరవం. మన తెలంగాణ భాషలో చెప్పాలంటే పతారా అంటాం మనము. తెలంగాణ ప్రభుత్వానికున్న పతారా ఏందంటే మనం మార్కెట్‌ల్లో డబ్బు తీసుకుంటే Reserve Bank of India మనకు nodal agency. వారే ప్రకటిస్తారు మనం సొంతంగా మార్కెట్‌కు పోయి తీసుకుని రాము. ఏ ఒక్క రూపాయి మనం తీసుకునే అప్పు అయినా మనం ఆర్‌బీఐ వద్ద నుండే తీసుకుంటాము. అటు కేంద్రానికైనా రాష్ట్రానికైనా RBI నోడల్ ఏజెన్సీగా ఉంటుంది. మనకు అవసరమున్న requisition బాండ్స్ రూపంలో మనము ఇస్తాము. ఇస్తే వారు various funding agencies like LIC ఇంకా ఇన్స్యూరెన్స్ కంపెనీ కావచ్చు, కమర్షియల్ బ్యాంక్స్ కావచ్చు వారికి ఆఫర్ చేస్తారు. So and so గుజరాత్ గవర్నమెంట్ వారు రెండువేల కోట్లు అడుగుతున్నారు. ఫలానా గవర్నమెంటు వారు ఇంత అడుగుతున్నారని. ఇది ప్రతి నెలా రిజర్వు బ్యాంకు వారు చేసే నిత్యకృత్యం. కేంద్రం గాని, రాష్ట్రాలు గాని మార్కెట్స్ బారోయింగ్స్ గురించి మన అవసరాన్ని మనం ఆర్‌బిఐ కి తెలియజేస్తాం. ఆర్‌బిఐ వారు అది మార్కెట్‌లో పెడతారు. పతారా ఉన్న రాష్ట్రాలకేమో తొందరగా అమ్ముడు పోతాయి. మన Credibility, మనకున్న prudence ఏమంటే, సాధారణంగా పది సంవత్సరాలు, ఏడు సంవత్సరాలు funding agency తిరిగి చెల్లించడానికి పర్మిషన్ ఇస్తుంది. 15000 రూపాయల బాండ్స్ అమ్ముడుపోవడమే చాలా కష్టం కానీ, మన గొప్పతనం ఏమంటే మనది కొత్త రాష్ట్రమైనప్పటికీ కూడా 25 సంవత్సరాల బాండ్స్ కూడా హాట్ కేక్‌లాగా అమ్ముడుపోతున్నవి. ఉదయ్ బాండ్స్ కూడా అందరికన్నా నంబర్ వన్ తెలంగాణ బాండ్స్‌ను బ్యాంకులు పోటీపడి కొనుక్కున్నాయి. అది మన ప్రూడెన్స్‌ను సూచిస్తుంది. మన కంటే కూడా ఊర్లలో అప్పు ఇచ్చే ఆసామి కూడా ఈ మనిషికి అప్పు ఇస్తే తిరిగి చెల్లిస్తాడా లేదా అని చూసి నమ్మకం ఉంటేనే అప్పు ఇస్తాడు. మనమేదో వరల్డ్ బ్యాంక్, ఐయంఎఫ్, నాబార్డు అని మాట్లాడితే, ఊళ్లో ఉన్న వారిలాగే ఉంటుంది వారి గుణం కూడా. ఊళ్లో ఉన్న షావుకారి హుషారుగా ఉండడు గాని వీళ్లు ఇంకా హుషారుగా ఉంటారు. ఎంత Critical analysis చేసి చేస్తారంటే, ఒక అప్పువాళ్లను మనం అప్పు అడిగితే లక్షా తొంభై పత్రాలు అడుగుతారు. మన అర్థిక శాఖావారు సబ్‌మిట్ చేయలేక ఇబ్బంది పడతారు. ఎక్కడలేని అనాలసిస్ వాళ్ల దగ్గర ఉంటుంది. వాళ్లు చాలా నిశితంగా మన ప్రభుత్వ పనితీరును, మన అకౌంటెన్సీని, మనం పెట్టే ఖర్చులను ఎలా గమనిస్తారంటే మనం కూడా ఓవర్‌సైట్ అయిన అంశాలను తీసి చూపెడతారు. మీ లెక్కలు ఈ విధంగా ఉన్నాయి కదండీ what is this అంటాడు. మన ట్యాక్స్ కలెక్షన్‌ను, మన ఎఫిషియెన్సీని పరిగణనలోనికి తీసుకున్న తరువాతనే మనకు ఆ డబ్బులు సమకూరుస్తారు తప్ప ఊరికే ఇవ్వరు. కొన్ని రాష్ట్రప్రభుత్వాలు ఎంత పనిచేసినా, ఎంత బ్రతిమాలినా వారికి రుణాలు ఇవ్వరు. కానీ మన రాష్ట్రానికి ఇస్తున్నారు. ఇంకొక విషయమేమిటంటే నేను గౌరవ సభ్యులందరికీ తెలియడం కోసం ఈ విషయాన్ని చెబుతున్నాను. విస్‌డమ్ ఆఫ్ ఎకానమీ అంటారు. అప్పులు అనేవి 1940, 1950 సంవత్సరాల నాటి ముచ్చట. రాష్ట్రప్రభుత్వాలకు, ప్రైవేట్ బడ్జెట్‌కు చాలా వ్యత్యాసముంటుంది. నేను గతంలో కూడా చెప్పాను.

అయినప్పటికి ప్రస్తుతం ఈ సభలో కొత్తగా ఎన్నికైన సభ్యులు చాలా మంది ఉన్నందున వారి బెనిఫిట్ కోసం నేను మళ్లీ చెబుతున్నాను. ప్రభుత్వాలు చేసే అప్పులు ప్రైవేటు అప్పుల మాదిరిగా ఉండవు. This has to be understood. అసలు దానిని అప్పుగా పరిగణించము. అప్పు తెచ్చి ఎక్కడ, ఎందుకు ఉపయోగిస్తున్నామనేది ఉంటుంది. అది క్యాపిటల్ ఎక్స్‌పెండీచరా, మరొకటా అనేది ఉంటుంది. వాటి మీద ఆధారపడి మాత్రమే సమకూర్చే వారు సమకూరుస్తారు. మా ప్రభుత్వం రెండవసారి అధికారంలోకి వచ్చిన తరువాత అయిదారు రోజులలో పవర్ ఫైనాన్స్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా, రూరల్ ఎలక్ట్రికల్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా, ఇంకొక సంస్థ కూడా ఫోన్‌చేసి ఇంకొక పదిహేను వేల కోట్ల రుణం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని నాకు స్వయంగా చెప్పారు. నేను రామకృష్ణారావు గారికి కూడా చెప్పాను. కాళేశ్వరం ప్రాజెక్టు చివరి భాగం పనులు పూర్తి చేయడానికి డబ్బులు తీసుకురమ్మని చెబితే మన చీఫ్ సెక్రటరీ గారు, ఫైనాన్స్ సెక్రటరీ గారు ఆ ప్రయత్నంలో ఉన్నారు. ఇంత మాత్రానికి ప్రతిపక్ష సభ్యులు మమల్ని అప్పులు చేస్తున్నారని విమర్శిస్తున్నారు. ప్రైవేట్ వాళ్లు తీసుకునే అప్పులు వేరు. బడ్జెట్ మేకింగ్‌లో కూడా నిధుల యొక్క కూర్పు అంటారు. అది రాజ్యాంగం, భారత ఆర్థిక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసిన అనేక నిబంధనలు, అనేక పద్ధతులకు లోబడి ఉంటుంది. దానికి మించి కూడా మనం పోలేము. మన రాష్ట్రం అటానమస్ గవర్నమెంట్ అని చెప్పుకున్నప్పటికీ మన దేశంలో ఇవ్వాల్సినంత అటానమీ రాష్ట్రాలకు ఇవ్వలేదు. మొన్న XV ఫైనాన్స్ కమిషన్ వస్తే కూడా నేను చాలా గట్టిగా, వెహిమెంటుగా మాట్లాడటం జరిగింది. ఈ మధ్య నేను ప్రతిపాదిస్తున్న ఫెడరల్ ఫ్రంట్ కూడా ఏజెండాలో పెట్టాము. దురదృష్టకరమేమంటే మన దేశంలో ఎంత గొప్ప ప్రజాస్వామ్యం ఉన్నదనేది సభ్యులకు అర్థం కావాలని చెబుతున్నాను. అభివృద్ధి, ప్రజల జీవిక వంటి ప్రాథమికతలు పోయి దురదృష్టవశాత్తూ పొలిటికల్ ప్రియారిటీ ముందుకొస్తున్నది. కేంద్ర ప్రభుత్వాలు వారికి కూడా ఓట్లు రావాలి కదా అనే ఒక చిలిపి దృక్పథాన్ని అమలు చేస్తున్నాయి. అది యూపీఏ, ఎన్డీయే అని కాదు. కేంద్రంలో ఏ ప్రభుత్వం వచ్చినా కేంద్రీకృత అధికారాలు ఎక్కువగా జరుగుతున్నాయి. దురదృష్టమేమంటే రాష్ట్రాల పరిధిలో ఉండే అనేక శాఖలు అనేక సబ్జెక్టులను గత కాంగ్రెస్ ప్రభుత్వాలు ప్లస్ ఎన్డీయే ప్రభుత్వాలు ఇద్దరూ కంకరెంట్ లిస్టులో పెట్టారు. ఈ కంకరెంట్ లిస్టు అంటే అదొక పెద్ద మాయ. అదొక తమాషా, విచిత్రమైనది. సెంట్రల్ పవర్స్, స్టేట్ పవర్స్, కంకరెంట్ పవర్స్ వంటివి మూడు లిస్టులు ఉన్నాయి. కంకరెంట్ లిస్టు అంటే మన మెడ మీద కత్తి. కంకరెంట్ లిస్టు ఉండి కేంద్రం సైలెంటుగా ఉంటే మనం చట్టం చేసుకోవచ్చు. ఒకవేళ కేంద్రం చట్టం చేస్తే గనుక అదే అమలవుతుంది. That prevails over the State Act. మనకున్న వ్యవసాయాన్ని తీసి కంకరెన్స్ లిస్టులో పెట్టారు. ఇది వాళ్ల పాలసీ.

12.30 మ.

అంటే చెవిటి వాడి ముందు శంఖం ఊదినట్లుగా ఉంటుంది. నేను ఇప్పుడున్న ప్రధానమంత్రి గారికి కూడా గంటన్నరసేపు చెప్పాను. నేను నిర్మొహమాటంగా, నిర్భయంగా మాట్లాడతాను కాబట్టి చాలా దురుసుగా నీతి ఆయోగ్‌లో కూడా చెప్పాను. గద్వాల జిల్లాలోని గట్టు మండలంలో ఒక ప్రాథమిక పాఠశాల నడిపితే దాని గురించి కేంద్ర ప్రభుత్వానికి ఏం సంబంధ వుంటుంది? కాగజ్‌నగర్‌లోని చింతమానేపల్లి మండలంలోని పిహెచ్‌సి మంచి, చెడ్డలు చూడటానికి కేంద్ర ప్రభుత్వం కావాలా? కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గంలోని మారుమూల గ్రామంలో పనిచేసే రోజువారీ కూలీల యొక్క కూలీ వేతనాలను కేంద్ర ప్రభుత్వం ఢిల్లీలోని టప్పాఖానాలో వేయాలా? ఇలాంటి పరిస్థితులు కొనసాగితే ఈ ముఖ్యమంత్రులెందుకు, ఈ కేబినెట్ ఎందుకు, ఈ సెక్రటరీలు ఎందుకు, ఇంత పెద్ద అట్టహాసమెందుకు? ఇంత దుర్మార్గంగా కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల అధికారాలను తన గుప్పిట్లో పెట్టుకుంటున్నది. ఫిస్కల్ పాలసీని కూడా అదే పద్ధతిలో చాలా రిజిడ్‌గా మెయింటెయిన్ చేస్తున్నారు. Broad fiscal policy lies with the Government of India, but

not with the States. జీఎస్‌డిపిలో మూడు శాతం మించి రుణం తీసుకోవాలంటే మన ఆర్థిక శాఖ సెక్రటరీ కనీసం ముప్పై నలభై సార్లు వారిచుట్టూ తిరగాలి. నేనే చాలాసార్లు విమానం ఖర్చులు దండగ అని అన్నాను.

ఇప్పుడున్న కేంద్ర ప్రభుత్వంలోని ఆర్థికశాఖ మంత్రిగారు మాకు ఈ మధ్యనే ఒక లెటర్ పంపించారు. సెంట్రల్ డెవల్యూషన్స్ అంటే కేంద్ర పన్నులలో రాష్ట్రం వాటా. దీనికి సంబంధించి ఎవరి దయా, దాక్షిణ్యాలు అవసరం లేదు. ఇది రాజ్యాంగ బద్ధంగా మనకు రావలసిన డబ్బు. కేంద్రంలో నరేంద్రమోదీ గారి కంటే ముందున్న ఏ పార్టీ ప్రభుత్వం నుంచైనా టంచన్‌గా ప్రతి నెలా ఒకటవ తారీఖునాడు సెంట్రల్ డెవల్యూషన్ ఫండ్ రాష్ట్రాలకు వచ్చేది. దీని మీద ఆధారపడి రాష్ట్రాల జీతభత్యాలు, ఇతరత్రా ఖర్చులను చూసుకుంటారు. ఇలాంటి తరుణంలో ఈ మధ్యనే భారత ఆర్థిక శాఖ మంత్రిగారు ఒక లెటర్ ద్వారా తెలియజేసిందేమిటంటే రాష్ట్రాల నుంచి వివిధ రకాల ట్యాక్స్‌లు కేంద్రానికి ప్రతినెలా 15, 16 తేదీలకు అందుతున్నాయి. ఒకవేళ టంచన్‌గా రాష్ట్రాలకు ఒకటవ తారీఖునాడే డెవల్యూషన్ ఫండ్ ఇచ్చినట్లైతే ప్రతినెలా ఒకటవ తారీఖు నుంచి 18 తారీఖు వరకు మాకు వడ్డీ పడుతున్నది. కాబట్టి మేం ఒకటవ తారీఖునాడే సెంట్రల్ డెవల్యూషన్ ఫండ్ ఇవ్వము అని చెప్పారు.

ఒక విచిత్రమేమిటంటే పంజాబ్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన ముఖ్యమంత్రి అమరేందర్ సింగ్ గారు ఒక స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఆయన అపొజిషన్ పార్టీకి చెందిన ముఖ్యమంత్రి కాబట్టి వారి రాష్ట్రంలోని ఉద్యోగులకు జీతాలు చెల్లించలేదు. పత్రికా విలేకరులు ఉద్యోగులకు ఒకటవ తారీఖునాడు ఎందుకు జీతాలు చెల్లించలేదని అడిగితే కేంద్ర సర్కార్ పైసే నహీ దియా, ఇసీలియే మై నహీ దియా అని చెబితే దీని గురించి పార్లమెంటులో కూడా పెద్ద గొడవ జరిగింది. కేంద్రం నుంచి మన రాష్ట్రానికి మన హక్కు కింద వచ్చే నిధులను కూడా వారు అదిమిపట్టి వ్యవహారం చేస్తున్నారు. కేంద్రంలో ఉండే పెద్దలకు ఎప్పుడు జ్ఞానోదయం అవుతుందనేది భగవంతుడి దయ. భారత ప్రజానీకం తిరుగుబాటు చేస్తున్నారు. బాధలు తీరడం లేదు, పాలసీలు మారడం లేదు. అవే పాత డైలాగులు తూ కిత్తా అంటే మై కిత్తా అనే విధంగా ఉన్నది తప్ప గుణాత్మకమైన మార్పు, క్వాలిటేటివ్ ఛేంజ్ రావడం లేదు.

మొన్న జరిగిన XV ఫైనాన్స్ కమిషన్ ముందు కూడా నేను గట్టిగా చెప్పాను. ఈ విషయాన్ని కొన్ని పత్రికలు రాశాయి, కొన్ని పత్రికలు రాయలేదు. ఎంత మొద్దు నిద్రలో మన కేంద్ర ప్రభుత్వాలు పనిచేస్తున్నాయంటే విదేశీ మారక ద్రవ్య విలువలను బ్యాలెన్స్ చేయడానికి కొన్ని నిధులు అవసరం. కాబట్టి రిజర్వ్ బ్యాంకులో కొన్ని నిధులు రిజర్వ్‌లో ఉండాలి. కానీ కేంద్రం దగ్గర ఎంత ఘోరమైన రిజర్వ్స్ ఉన్నాయంటే ఇప్పుడు రూ.13 లక్షల కోట్లు ఉన్నాయి. గతంలో పబ్లిక్ సెక్టార్ అండర్‌టేకింగ్స్ నవ రత్నాలుగా ఉండేవి ఇప్పుడు మహా రత్నాలయ్యాయి. వీరి దగ్గర కూడా సుమారు రూ.11 లక్షల కోట్లు రిజర్వ్‌లో ఉన్నాయి. వాళ్లు సదరు డబ్బును ప్రతి పదిహేను రోజులకొకసారి ఆక్షన్ వేసి ఎక్స్ బ్యాంకు నుంచి వై బ్యాంకుకు, వై బ్యాంకు నుంచి జెడ్ బ్యాంకుకు ట్రాన్స్‌ఫర్ చేస్తారు. ఈ రకంగా రూ.23 లక్షల కోట్లు ఈ బ్యాంకుల మధ్యనే తిరుగుతుంటుంది. అంటే ఈ డబ్బు ఆల్‌మోస్ట్ కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌తో సమానం. వికసిస్తున్నటువంటి, అభివృద్ధి చెందుతున్నటువంటి భారతదేశానికి ఈ డబ్బు అంత ఐడిల్‌గా పడి ఉండటం అవసరమా? **It is a crime.** నేను నిర్భయంగా మోదీ గారికి చెప్పిందేమిటంటే మీరు బయట ఫెడరలిజం గురించి చాలా గొప్పగా చెబుతున్నారు, అసలు కో ఆపరేటివ్ ఫెడరలిజం ఎక్కడ వచ్చింది, అసలు కో ఆపరేషనే లేదని చాలా స్పష్టంగా చెప్పాను. పరిస్థితులు మారేకొద్దీ పాలకుల విధానాలు కూడా మారాలి, డైనమిక్‌గా ఉండాలి. ఆ స్థాయి మెయింటెయిన్ చేయాలి. మార్పుకు అనుగుణమైన పద్ధతిలో పరిపాలకులు మారకపోతే మన దేశంలో ఉన్న పరిస్థితులే ఉంటాయి. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు దళితులు ఇబ్బందులు పడడానికి కారణమేంటి? స్వాతంత్ర్యం వచ్చి

73 సంవత్సరాలు అయినప్పటికీ ఎందుకు గిరిజనులు ఇంకా లబో దిబో అంటున్నారు. ఇప్పుడు రెడ్డీలు కూడా ప్రత్యేక కార్పోరేషన్ కావాలంటున్నారు. వైశ్యులు వారికి ప్రత్యేక కార్పోరేషన్ కావాలంటున్నారు. వెలమలు వచ్చి వారిని ఎస్సీలలో కలపమంటున్నారు. ఈ పరిస్థితికి కారణమేంటి, దీనికి మూలం ఎక్కడున్నది?

చైనా దేశం హిమాలయాలకు అటువైపు ఉన్నది, మనం ఇటువైపు ఉన్నాము. మనకంటే కూడా వారి జిఎస్‌డిపి 1980 సంవత్సరం వరకు కూడా తక్కువగానే ఉండేది. గతంలో మనకంటే కూడా వారు పరమ దరిద్రంలో ఉండేవారు. మావోగారు అధ్యక్షులుగా ఉన్నప్పుడు కరువు వచ్చి, ఒక కరువులో మూడు లక్షల మంది, మరొక కరువులో ఏడు లక్షల మంది చనిపోయారు. అదే విధంగా ఎలియబుల్ ల్యాండ్ మన దేశం కంటే కూడా మూడింతలు ఎక్కువ భూభాగం ఉంటుంది. కానీ చాలా డిస్ అడ్వాంటేజెస్ ఉంటాయి. మొత్తం హిల్ ఏరియా, మౌంటెన్స్ ఉంటాయి. వ్యవసాయ భూమి భారతదేశం కంటే కూడా చాలా తక్కువ. వెస్టర్న్ చైనా అంతా భయంకరమైన డెజర్ట్స్ ఉంటాయి. ఆ విధంగా ఎన్నో రకాలైన అనుకూలతలు, ఎన్నో రకాలైన ప్రతికూలతలు ఉండి ఆల్‌మోస్ట్ 1980 వరకు మనకంటే పేదరికంగా ఉండి జిఎస్‌డిపిలో తక్కువగా ఉండే చైనా దేశం ఇప్పుడు సెకండ్ లార్జెస్ట్ ఎకనామిక్ పవర్, ఫస్ట్ లార్జెస్ట్ పవర్ లేదా సెకండ్ లార్జెస్ట్ పవర్ ఎకనమిక్ పవర్ ఇన్ ద వరల్డ్. దీని గురించి ఉత్తమ్ కుమార్ రెడ్డి గారికి బాగా తెలుసు. అంతపెద్ద శక్తివంతమైన దేశంగా within a span of two to three decades వారు ఎదిగారు. మన దగ్గర చాలా విచిత్రమైన పోకడలు మనం చూస్తుంటాము. I am telling this because I wanted to be on record. మన దగ్గర ఎకానమీ లివరేజ్ చేసే ఆలోచన లేదు. నిన్న ఒకాయన అశోక్ లహరీ గారు అనే వ్యక్తి XV ఫైనాన్స్ కమిషన్‌లో మెంబర్ కాబట్టి మన సెక్రటరీ జి.ఆర్. రెడ్డి గారు మన రాష్ట్రానికి ఇది రావాలి, అది రావాలని అడుగుతుంటే "వహ్ పర్ కామ్ దిన్ నహీ హై, వహ్ కామ్‌ధేన్ రహతా క్యా? హంభీ జాన్‌తే హైకి వహ్ కామ్‌ధేన్ నహీ హై" అని మాట్లాడారు. కామధేనువు మీ దగ్గర లేదు కానీ ఏదైతే ఎకానమీ లివరేజ్ చేయాలో దానికి సంబంధించి చర్యలు తీసుకోవడం లేదు. It is leveraging the economy. అది వారు చేయనందున ఇబ్బందులు పడుతున్నామని చెప్పాను. అనేక దేశాలు వారి ఎకానమీని లివరేజ్ చేసుకోవడానికి చాలా కొత్త మార్గాలు అవలంభించాయి.

12.40 మ. మన దురదృష్టం, మన దేశంలో జరగడం లేదు. చెవిటి వాడి ముందు శంఖం ఊదినట్లే ఉంది. ఇన్‌కమ్ ట్యాక్స్ ఎగ్గొట్టే వాళ్లుంటారు కదా, ఆ విషయం మనందరికీ తెలుసు. దాంట్లో సిగ్గు పడేదేమీ లేదు, దాచేదేమీ లేదు. మన దేశంలో ఇప్పటి వరకు 14 సార్లో, 15 సార్లో అమ్నెస్టీ ఇచ్చారు. వాలంటరీ డిస్‌క్లోజర్ స్కీమని, ఇంకొకటని ఇచ్చారు. ఇందిరాగాంధీ గారి టైము నుంచి మొదలుకొని చాలా ప్రధానమంత్రులు ఇచ్చారు. మొన్న మోదీగారు కూడా ఇచ్చారు. ఇండోనేషియాలో కూడా అమ్నెస్టీ ఇచ్చారు, జనాభాలో కానీ, ఎకానమీలో కానీ అది మనకన్నా చాలా చిన్న దేశం. ఇండోనేషియాలో అమ్నెస్టీ ఇస్తే రూ.24 లక్షల కోట్లు మార్కెట్లోకి వచ్చేశాయి. వాళ్లు పెట్టిన అమ్నెస్టీ ఏమంటే ఎవరైతే దొంగ డబ్బు దాచుకున్నారో వాళ్లు కేవలం 5 శాతం ట్యాక్స్ పే చేయండంటే, మార్కెట్లోకి రూ.24 లక్షల కోట్లు వచ్చాయి. This is almost equivalent to Government of India's budget. వాళ్ల మార్కెట్లోకి వచ్చేసింది. మన దగ్గర ముందే 30 శాతం ట్యాక్స్ ఎగ్గొడతారు. మన దగ్గర అమ్నెస్టీ పెడితే 70 శాతం ట్యాక్స్ కట్టమంటారు, ఇక కడతారా? ఎంత విచిత్రమైన ఆలోచనా ధోరణి! ఇటువంటి పెడధోరణుల వల్ల, ఎకానమీని లివరేజ్ చేయలేని అశక్తత వల్ల ఈరోజు దేశం దెబ్బతింటోంది. దీంట్లో మనం కూడా one of the sufferers. అప్పులు చేస్తున్నారని మాట్లాడుతున్న మిత్రులను కోరుతున్నాను, దయచేసి మీ ఓరియంటేషన్ ఛేంజ్ చేసుకుంటే మంచిది. It is leveraging the State's economy. It could not be seen, it should not be seen in terms of loans. అధ్యక్షా, నేనొక మాట చెబుతాను. మంచిగా పని చేసే రాష్ట్రమైతే ఆ రాష్ట్ర ద్రవ్య

విధానానికి పెరుగుదల ఉంటుంది. ఆ పెరుగుదల 14 శాతమని మనం లెక్క పెడితే, ఎగ్జాక్ట్‌గా ఐదు సంవత్సరాలలో వాళ్ల బడ్జెట్ డబుల్ అవుతుంది. For example మనమే ఉన్నాం, తెలంగాణ రాష్ట్రం కొత్తగా వచ్చినపుడు చాలా భయపడ్డాం. ఇప్పుడున్న తెలంగాణ ఎప్పుడూ రాష్ట్రంగా లేదు. ఈ భౌగోళిక పరిస్థితులతో ఎప్పుడూ లేదు. ఏమి అవుతుందో, ఏమి సంగతో, శాపాలు, దీవెనలు, చాలా చాలా కథలు, పండితుల వ్యాఖ్యానాలు జరిగాయి. ఎగ్జాక్ట్‌గా రూ.4.75 లక్షల కోట్ల నుండి రూ.5 లక్షల కోట్ల మధ్య మన మొత్తం బడ్జెట్, ఎక్స్‌పెండిచర్ ఉండేది. Next five years to go, మన ఫిగర్ డబుల్ అయింది. ఇయర్ టు ఇయర్ పెరుగుతున్నది. గత ఐదు సంవత్సరాలలో ప్రభుత్వానికి రూపాయి రాక, రూపాయి పోక సుమారు రూ.5 లక్షల కోట్లయితే, తప్పకుండా నెక్స్ట్ ఐదు సంవత్సరాలలో రూ.10 లక్షల కోట్లు అవుతుంది. In another five years, by 2028, నేను ఈరోజు ఈ హౌస్‌లో మాట్లాడుతున్న టైము నుంచి, కరెక్టుగా పదో సంవత్సరం ముగిసే నాటికి తెలంగాణ రాష్ట్రం ఖర్చు పెట్టబోయే డబ్బు రూ.30 లక్షల కోట్లు. Next five yearsలో ఉండే రూ.20 లక్షల కోట్లు, ఈ టెర్మ్‌లో ఉండే రూ. 10 లక్షల కోట్లు కలిపి మొత్తం రూ. 30 లక్షల కోట్లు ఖర్చు పెట్టబోతున్నాం. ఈ visualization, ఈ అవగాహన పరిపాలకులకు ఉండాలి. ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం, ఆ దేశానికి ఆ దేశం చేసుకొని చెప్పాలి, ప్రజలకు వివరించాలి. మనం ఇవన్నీ ఏమీ చెప్పం. అప్పులు తెచ్చారని ఒట్టిగా అంటుంటారు. అప్పులు తెచ్చి తినేస్తారా? కాళేశ్వరం ప్రాజెక్టుకి పెడుతున్నారని అంటున్నారు, యస్, ఇరిగేషన్ ప్రాజెక్టులకు ఖర్చు పెడతాం . కేపిటల్ ఎక్స్‌పెండిచర్ ఎందుకు చేయకూడదు? ఇక ఆ ఖర్మ అలాగే ఉండాలా? ఇంతకు ముందు ప్రాజెక్టులు కడితే దశాబ్దాల తరబడి కట్టేవాళ్లు. మొన్న కూడా ప్రధానమంత్రి గారికి చెప్పాం. నేనంటే నిష్ఠూరం అవుతుంది. 2004 లో ఒక ట్రిబ్యునల్ అపాయింట్ అయింది. ఈరోజుకి కూడా అవార్డు ఏమీ రాదు. ఒక ట్రిబ్యునల్ అవార్డు ఇవ్వడానికి 15 సంవత్సరాలు గడచినా రాదు. మేము కొత్త రాష్ట్రంగా ఏర్పడ్డాం, నదీ జలాలలో మా వాటా ఏమిటో తేల్చండని కోరాం. నదీ జలాల వాటాల పంపిణీకి మన రాజ్యాంగంలో రెండు పద్ధతులు చెప్పారు. ఒకటి – either you make an understanding by mutual interest, mutual understanding చేసుకోండి, పంచుకోండి, లేదా, రెండు సెక్షన్ 3 క్రింద కేంద్రానికి అప్లికేషన్ పెట్టుకోవాలి. కేంద్రానికి అప్లికేషన్ పెట్టుకుంటే వాళ్లు ట్రిబ్యునల్‌కి రెఫర్ చేస్తారు. జడ్జిమెంటు కేంద్రం ఇవ్వదు, జడ్జిమెంటు ఇచ్చే అధికారం వాళ్లకు లేదు. ఈరోజుకి ఐదు సంవత్సరాలు గడచిపోతోంది, ఈ దేశ ప్రధానమంత్రి గారికి నేను స్వయంగా వంద లెటర్లు ఇచ్చాను. Section-3 క్రింద మేము మీకు అప్పీల్ చేశాం, మాది కొత్త రాష్ట్రం, please refer our matter to the Tribunal అని అడిగాం, five years have gone, so far, they have not referred. Is this the way this Country functions? ఎన్ని ప్రతికూలతలు? దీన్ని అధిగమించి మనం ప్రాజెక్టులు కడుతున్నాం. ఎందుకు పెట్టారో, ఏ ఉద్దేశ్యంతో పెట్టారో ఆ భగవంతునికి ఎరుక, ట్రిబ్యునల్స్ మీద ట్రిబ్యునల్స్ వచ్చేశాయి. వాడు స్టే ఇస్తడు. రూ.20 వేల కోట్లు, రూ. 30 వేల కోట్లు అప్పు తీసుకొని ఒక ప్రాజెక్టు కడుతున్నాం, కానీ నిర్దాక్షిణ్యంగా స్టే ఇచ్చేస్తారు. అక్కడున్న కాంట్రాక్టర్, ఎస్టాబ్లిష్‌మెంటు, అనేక వేల మంది కూలీలు ఏమి కావాలి? వాళ్లకి పని లేకపోతే ఎక్కడికి పోతారు? Dislocate అయితే, dislodge అయితే, మళ్లీ restart కావాలి. నేను అడిగాను వాళ్లను, మీరెలా స్టే ఇస్తారు ఇంత అన్యాయంగా అని అడిగాను. ఒక రోజుకి, ఒక నెలకి ఎంత ఇంట్రెస్ట్ అవుతుంది? ప్రాజెక్టు పూర్తయి, రీప్రొడక్షన్ జరిగితే మా ఆదాయం పెరుగుతుంది, మా ట్యాక్సులు పెరుగుతాయి, మా రైతులు బతుకుతారు, దాని కోసం ఉద్దేశించిన లక్ష్యం నెరవేరుతుంది, అలాంటపుడు ఇంత నిర్దాక్షిణ్యంగా ఎలా స్టే ఇస్తారని అడిగితే జవాబు చెప్పరు. కేంద్రానికి అనేక సూచనలు చేశాం. వాళ్లు పరిగణనలోకి తీసుకోరు. మనం ఎంత చెప్పినా గోడకి చెప్పడం నయమనే పరిస్థితి ఉంటోంది. సరే రాబోయే రోజుల్లో ఏమి జరుగుతుందో, ఎలా జరుగుతుందో చూద్దాం. భగవంతుడు మన్నించి రాష్ట్రాల అధికారాలు పెరుగుతాయని ఆశిద్దాం. ఇన్ని

ప్రతికూల పరిస్థితుల్లో ప్రాజెక్టులు కడుతున్నాం. సరే, ప్రక్క రాష్ట్రాలు పెట్టే పంచాయతీలున్నాయి, అనేక అవరోధాలున్నాయి, గందరగోళాలున్నాయి. అయినప్పటికీ పురోగామి రాష్ట్రంగా మనం సముదాయించి, కన్విన్స్ చేస్తూ ముందుకు పోతున్నాం. నాకన్నా తక్కువ ప్రొటోకాల్ ఉన్న మంత్రుల దగ్గరకి వెళ్లాను. రాష్ట్రం పట్ల తపన, చేసుకోవాలనే తపన ఉంది కాబట్టి నేను వాళ్ల దగ్గర గంట సేపు కూర్చొని రిక్వెస్టు చేశాను. అయ్యా మా అవసరం ఇది అని చెప్పాను. They were kind enough. మన రాష్ట్రంలో ప్రధానమైన ఇరిగేషన్ ప్రాజెక్టులన్నింటికీ అనుమతులన్నీ వచ్చాయి. కాళేశ్వరం ప్రాజెక్టుకి నూటికి నూరు శాతం అన్ని అనుమతులు వచ్చాయి. సీతారామ ప్రాజెక్టుకి కూడా నూటికి నూరు శాతం అనుమతులు వచ్చాయి. పాలమూరు ఎత్తిపోతల పథకానికి ఒకటి తప్ప అన్ని అనుమతులు వచ్చాయి. బహుశా అది కూడా త్వరలో వస్తుంది. మా ఆఫీసులో Retired IAS Officer భూపాల్ రెడ్డి గారున్నారు, he is after it. నాకు తెలిసి very short period లో అది కూడా రాబోతోంది. అది వస్తే ఇక పీడ వదలిపోతుంది. ఇంతకు ముందు సబిత గారు చెప్పింది వంద శాతం కరెక్టు. కాళేశ్వరం పోతున్న స్పీడుగా పాలమూరు ప్రాజెక్టు పోతలేదని వారు బాధను వ్యక్తం చేశారు. పాత పాలమూరు జిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తున్న మా మిత్రులు నిరంజన్‌రెడ్డి గారు, శ్రీనివాస్‌గౌడ్ గారు, మాజీ మంత్రి లక్ష్మారెడ్డిగారు ప్రతిసారీ తమ ఆవేదనను వెలిబుచ్చుతుంటారు. రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం గౌరవ సభ్యులు కావచ్చు, అనేక మంది నాతో ఫైట్ చేస్తుంటారు. సార్, మాకు నీళ్ల లేవు, మా సంగతేమిటని అడుగుతుంటారు. దానికి ఆటంకాలున్నాయి, స్టేలున్నాయి, కోర్టు కంటెంప్ట్ కేసులున్నాయి, రకరకాలుగా ఇబ్బందులున్నాయని చెప్పాం. భగవంతుని దయ వల్ల అవన్నీ తొలగిపోతున్నాయి. సబితగారు కోరినట్లుగా ఇప్పుడు చాలా ప్రయత్నం చేస్తున్నాం. దానికి ఫండ్స్ టైఅప్ అవుతోంది. ఈ టెర్మ్‌లో పాలమూరు ఎత్తిపోతల పథకాన్ని నూటికి నూరు శాతం సమగ్రంగా పూర్తి చేసి, రంగారెడ్డి జిల్లాకి సమగ్రంగా నీళ్లు ఇస్తామని నేను హామీ ఇస్తున్నాను. నూటికి నూరు శాతం హామీని నెరవేరుస్తాం. పాలమూరు జిల్లాలో ఇప్పటికే ఆన్ గోయింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయడం ద్వారా 8.5 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టు ఆల్‌రెడీ వచ్చింది. జూరాల ప్రాజెక్టు క్రింద ఒక లక్ష ఎకరాల పాత ఆయకట్టు ఉంది. అన్నీ కలిపి దాదాపు 10 లక్షల ఎకరాలు ఇరిగేట్ అవుతోంది. చాలా సంతోషంగా ఉంది. ఒకప్పుడు మహబూబ్‌నగర్ జిల్లాకి పోతుంటే దుఃఖప్రాయంగా ఉండేది. ప్రొఫెసర్ జయశంకర్ గారు బ్రతికున్న రోజుల్లో, ఉద్యమ సమయంలో మేము అక్కడ పోతుంటే ఎక్కడ చూసినా ఎడారిలా ఉండేది. కానీ మొన్న ఎన్నికల సందర్భంగా మేము అక్కడ పోతుంటే వందలాది చెరువులు నిండుగా ఉన్న విషయాన్ని గమనించాం. ఒక పది లక్షల ఎకరాలు పచ్చగా కనబడుతోంది. కొంత తృప్తికరంగా ఉంది. నిన్న పత్రికలలో కూడా చూశాం. అద్భుతమైన పల్లీ పంట వచ్చింది, ఒక లక్ష టన్నుల పంట రైతుల దగ్గర ఉంది, కొనుగోలు చేయాలని అడుగుతున్నారు. కొద్ది రోజుల్లో లోక్‌సభ ఎన్నికలున్నాయి. 60, 70 రోజుల్లో భవితవ్యాలు తేలిపోతాయి. ఇప్పుడైనా కొంచెం గుణాత్మకమైన ప్రభుత్వం రావాలని, ఎకానమీని కొంత లివరేజ్ చేసే గవర్నమెంటు రావాలని భగవంతుణ్ణి ప్రార్థిద్దాం, అది జరుగుతుందని ఆశిద్దాం. అందుకోసం మేము కూడా తప్పకుండా మా ప్రయత్నం చేస్తామని మనవి చేస్తున్నాను.

12.50 మ. ప్రుడెన్సీ ఉంటేనే అప్పులు వస్తాయి, లేకపోతే రావు. వాళ్లు అంటున్నది wrongly understood. అది ఓల్డ్ కల్చర్. ఈరోజు జపాన్ వాళ్లు తమ జిఎస్‌డిపికి ఎగైనెస్ట్‌గా 300 శాతం లోన్లు తీసుకుంటున్నారు. ఈరోజు ఈ భూమండలం మీద అందరి కంటె అత్యంత ధనిక దేశం అమెరికా. అత్యధిక అప్పులు గల దేశం ఏదంటే అమెరికానే. మరి వాళ్లు తెలివి తక్కువ గలవారా? వాళ్ల జిఎస్‌డిపిలో వాళ్లకి అనేక శాతం లోన్లు ఉంటాయి. మనం అనవసరమైన భయాలకు గురవుతున్నాం. చైనా వాళ్లు కన్జర్వేటివ్‌గా ఉన్నారు, but in 1980's డెంగ్ జియోపింగ్ నాయకత్వంలో అద్భుతమైన, క్రాంతివంతమైన నిర్ణయం తీసుకున్నారు. మొత్తం ట్రాన్స్‌ఫార్మేషన్ అయిపోయి 24, 25 ఏళ్లలో మనం నమ్మలేని ప్రపంచాన్ని వాళ్లు సృష్టించారు. అటువంటి సృష్టి

మన దేశంలో కూడా జరగాలి. మనం కూడా కోరుకుంటున్నాం, ఎలా ఉంటుందో చూద్దాం, భగవంతుని దయ. నేను స్పష్టంగా మనవి చేస్తున్నాను, దీంట్లో దాచనక్కర్లేదు. మేము అధికారంలోకి వచ్చే నాటికి ఉన్న రూ.70 వేల కోట్లు, రూ.80 వేల కోట్ల అప్పులు కావచ్చు, మేము వచ్చిన తర్వాత తీసుకున్న అప్పులు కావచ్చు, అది ఎఫ్ఆర్బియం కావచ్చు, నాన్ ఎఫ్ఆర్బిఎం కావచ్చు, వీటి రీపేమెంటును చాలా prudentగా చేస్తున్నాం. ఒక్క రోజు, ఒక్క రూపాయి కూడా మనం డీఫాల్ట్ కాలేదు. అదే విధంగా ఈ టెర్మ్‌లో సుమారుగా రూ.2.30 లక్షల కోట్ల డెట్ సర్వీసు చేస్తున్నాం. తెలంగాణ ఏర్పడే నాటికి వారసత్వంగా వచ్చిన అప్పులు కావచ్చు, తెలంగాణ ఏర్పడిన తర్వాత తీసుకున్న అప్పులు కావచ్చు, అన్నీ కలిపి ఈ ఐదేళ్లలో తప్పకుండా మనం రూ.2.30 లక్షల కోట్ల రుణాలకు మనం డెట్ సర్వీసు చేయబోతున్నాం. అందుకే ఈ బడ్జెటులో కూడా పెట్టాం. ఆ ప్రుడెన్స్, ఆ కెపాసిటీ, ఆ శక్తి మనకుంది. రీపేయింగ్ కెపాసిటీ మనకుంది.

సభ్యుల సమాచారం కోసం ఒక విషయాన్ని మనవి చేస్తున్నాను. రాష్ట్ర ప్రభుత్వాలు కావచ్చు, కేంద్ర ప్రభుత్వం కావచ్చు, వివిధ సంస్థలు కావచ్చు, ఎలక్ట్రిసిటీ సంస్థలైన ట్రాన్స్‌కో, డిస్కో, జెన్కో సంస్థలు కావచ్చు, మనకొక్కరికే కాదు, దేశ వ్యాప్తంగా ఉండే సంస్థలకు రుణాల రీషెడ్యూల్‌కు రిజర్వ్ బ్యాంకు అవకాశం ఇచ్చింది. మొన్ననే నేను, ఛీఫ్ సెక్రటరీ, ఫైనాన్స్ సెక్రటరీ ప్రత్యేకంగా కూర్చొని చాలా దీర్ఘమైన ఆలోచన చేశాం. నేను వాళ్లకి స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఈ అసెంబ్లీ సమావేశాలు ముగిసిన మరుక్షణం నుంచి మన రాష్ట్రానికి సంబంధించిన అన్ని లోన్లను రీషెడ్యూల్ చేయించండి, మనకు చాలా కుషన్ ఉంది కాబట్టి చేయమని చెప్పాను. దాంతో కొంత మనకి కలిసి వస్తుంది. లోన్స్ స్ట్రెచ్ పెరుగుతుంది, ఏడేళ్లు ఉన్నది 15 ఏళ్లకి పోతుంది, 15 ఏళ్లున్నది 25 ఏళ్లకి పోతుంది. మనకి డబ్బులు మిగిలే ఆస్కారం ఉంది. తద్వారా ఎక్కువ కేపిటల్ ఎక్స్‌పెండిచర్ చేసే ఆస్కారం ఉంటుంది, ఎక్కువ ప్రగతి సాధించే ఆస్కారం ఉంటుంది. భగవంతుడు మాకు ఇచ్చిన విజ్ఞతతో విషయాన్ని సంపూర్ణంగా అర్థం చేసుకొని, కేంద్ర ప్రభుత్వం కొంత నియంతృత్వ దృక్పథంతో ఉన్నప్పటికీ, ఆ వచ్చే కొద్ది వెసులుబాటుతో పూర్తి స్థాయిలో చేసే ప్రయత్నం చేస్తున్నాం. అది గౌరవ సభ్యులకు, గౌరవ ప్రజానీకానికి తెలియజేస్తున్నాను.

శ్రీధర్‌బాబు గారూ, somebody wrongly told you. పెద్దంపేట, మహదేవ్‌పూర్, కాటారం మండలాల్లో విద్యుత్ సరఫరా పరిస్థితిని నేను మళ్లీ తెలుసుకున్నాను. ఇంకొక మాట కూడా చెబుతున్నాను. ఇప్పుడు పరిస్థితి వెనుకటి జమానాలా లేదు. నేను ఇప్పుడు మొత్తం మార్చేశాను. This can be viewed online also. ఎక్కడ, ఏ కేబుల్ మీద ఎంత సప్లై అవుతోందో తెలిపే సమాచారం .. it is online. నా కంప్యూటర్‌లో, ఐపాడ్‌లో ఉంది, ఇది నేను ఆల్‌మోస్ట్ ప్రతిరోజూ చూస్తుంటాను. తమరికి కావాలంటే నేను ఎలక్ట్రికల్ ఇంజినీర్స్‌ను పంపిస్తాను, దయచేసి మీ కంప్యూటర్‌లో కూడా పెట్టండి, వాచ్ చేయండి. It is online. Errata ఉంది, కొంతమంది బహుశా మీకు రాంగ్‌గా చెప్పి ఉంటారు. నా దగ్గర డేటు, టైము ఉంది, ఏరోజు ఏటైములో ఇంటరప్షన్ వచ్చిందో రికార్డ్ అయి ఉంటుంది. ఆన్‌లైన్ అయ్యాయి కాబట్టి ఎవ్వరూ కూడా ఎస్కేప్ చేయలేరు. ఒక రెండు, మూడు రోజులు ఒకటి, రెండు గంటలు డిస్‌రప్ట్ అయిన మాట వాస్తవం, కానీ టోటల్‌గా మాత్రం కాలేదు. మీరు గమనించండి, ఇబ్బంది ఉంటే నాకు చెప్పండి, definitely that can be corrected. That is not a problem.

అప్పుల గురించి sufficient గా చెప్పాను. దానికి మనమేమీ భయపడవలసిన అవసరం లేదు. Comfortable గా చేయవచ్చు. ఈ టెర్మ్‌లో మనకి రూ.2.30 లక్షల కోట్లు మొత్తం పోదు, మళ్లీ మనకి రూ.1.18 లక్షల కోట్ల ఎలిజిబిలిటీ వస్తుంది. తప్పకుండా ఆ రూ.1.18లక్షల కోట్ల అప్పులు తీసుకుంటాం. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే అప్పులు తీసుకోవాలి, కానీ వాటితో కేపిటల్ ఎక్స్‌పెండిచర్ చేయాలి. ప్రజల అభివృద్ధి కోసం చేయాలి. రెసిడెన్షియల్ స్కూల్స్ పెట్టాం,

వాటికి బిల్డింగులు కావాలి. ఇంకా కొత్త రెసిడెన్షియల్ స్కూల్స్ కట్టాలి. పిల్లలకు బుద్ధి రావాలి. ఇంకా వయం వెనుకబాటుతనంలో ఉండకూడదు.

గౌరవనీయురాలు సబితా ఇంద్రారెడ్డి గారు మాట్లాడుతూ, మున్సిపాలిటీలలో కూడా బస్తీ దవాఖానాలు పెట్టాలన్నారు. మాట అంటాం, మాటలతో అవుతుందా, పైసలు కావాలి కదా. డాక్టర్లు కావాలి కదా, వాళ్లను రిక్రూట్ చేయాలి కదా, చేస్తే వాళ్లకి శాలరీస్ ఇవ్వాలి కదా, అవసరమైన మందులు కూడా కొనాలి కదా. ఇది జరగాలంటే వికాసం అన్నది ఎక్కడికక్కడ రావాలి. ఆ దృష్టితో నూటికి నూరు శాతం కఠినంగా ఉన్నప్పటికీ పంచాయతీరాజ్ చట్టం తెచ్చాం. Much before the Municipal elections, ఖచ్చితంగా మున్సిపల్ యాక్ట్‌ని సమూలంగా మార్చబోతున్నాం. కొత్త చట్టం చేయబోతున్నాం.

సబితా గారు, శ్రీధర్‌బాబు గారు మాట్లాడుతూ ఇంకొక మాట కూడా చెప్పారు. భూ రికార్డుల ప్రక్షాళన గురించి మాట్లాడారు. చాలా మంది నాతో మాట్లాడారు. రైతుబంధు పథకం తేవాలని అనుకున్నపుడు, దాన్ని ఎలా అమలు చేయాలి? భట్టి విక్రమార్క గారు, ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు ఈ విషయాన్ని అప్రిషియేట్ చేస్తారని అనుకుంటున్నాను. ప్రతి సంవత్సరం ఆర్ఓఆర్ చేస్తారు, జమాబందీ చేస్తారు, మరి జమ ఎక్కడికి పోయింది, బందీ ఎక్కడికి పోయింది? If the records are updated every year, why this pendency is there? We have to introspect. అంటే అంతా ఫార్స్.

నేను రంగారెడ్డి జిల్లా, కేశవరం అనే గ్రామానికి పోతుంటే, మిషన్ భగీరథ గురించి తెలుసుకుందామని సడన్‌గా అక్కడ బస్సు ఆపడం జరిగింది. జనం జమ అయ్యారు, వాళ్లేదో డిమాండు చేస్తే, మళ్లీ నేను వస్తానని చెప్పాను. సుధీర్‌రెడ్డిగారు అప్పుడు మేడ్చల్ ఎమ్మెల్యేగా ఉండేవారు, ఇప్పుడు ప్రస్తుత మంత్రి మల్లారెడ్డి గారు అక్కడ ఎమ్మెల్యేగా ఉన్నారు. నేను మళ్లీ అందరినీ తీసుకొని వెళ్లాను. ఇప్పుడు మెదక్ జిల్లా కలెక్టర్‌గా ఉన్న ధర్మారెడ్డిగారు ఆనాడు మేడ్చల్ జిల్లా జాయింట్ కలెక్టర్‌గా ఉండేవారు. నేను స్ట్రెయిట్‌గా వారిని అడిగాను, అయ్యా మీదగ్గర రెవెన్యూ సిస్టం ఎలా ఉందో చూపించండని అడిగాను. 419 డెడ్ ఖాతాలున్నాయి, మనిషి బతికుండాలి కదా, ఈ డెడ్ ఖాతా ఏమిటని అడిగాను. మనిషి చచ్చిపోయాడు, కానీ భూమి మారలేదు. ఆయన పేరు మీదే కంటిన్యూ అవుతోంది. నీ ఆర్ఓఆర్ ఎక్కడికి పోయింది, జమాబందీ ఎక్కడికి పోయిందని అడిగాను. అలాగే ఉందని నవ్వాడు, మౌనం పాటిస్తారు. ఖచ్చితంగా దాన్ని చేయాలంటే చాలా పెద్ద విల్ కావాలి. మేము చేయించాం. కేంద్ర ప్రభుత్వంలో భూభారతి కార్యక్రమాన్ని చూసే జాయింట్ సెక్రటరీ హుకుంసింగ్‌ని పిలిపించాం. మీ సలహా కావాలని అడిగాం. ఆయన ఏమి చెప్పారంటే .. మేము మూడు రాష్ట్రాలలో అమలు చేయడానికి వెళ్లాం. బీహార్‌లో స్టార్ట్ చేశాం, అక్కడ రెవెన్యూ సిబ్బంది మొత్తం సమ్మె చేశారు, ఇంకొక రాష్ట్రంలో చేశాం, అక్కడ కూడా రెసిస్టెన్స్ వచ్చిందన్నారు. ప్రస్తుత ప్రధానమంత్రిగా ఉన్న నరేంద్ర మోదీగారు, గుజరాతు ముఖ్యమంత్రిగా ఉన్నపుడు ఆ రాష్ట్రంలో స్టార్ట్ చేశారు, ఇప్పటికి 9 సంవత్సరాలైంది, ఇంకా కాలేదు, పెండింగులో ఉందని చెప్పారు. మీరు చేసేది దుస్సాహసం అని ఆయన అన్నారు. ఫర్వాలేదు, ఎంత వరకు వస్తుందో చూద్దామన్నాం. నేనే స్వయంగా ఒక నలభై మీటింగులు పెట్టి మార్పులు చేశాం. గౌరవ సభ్యులు అప్రిషియేట్ చేస్తారని నేను భావిస్తున్నాను. నేను భూ రికార్డుల ప్రక్షాళనకు పూనుకోవడానికి ముందు రైతుకుండే పహాణీలో 36 కాలమ్స్ ఉండేవి. ఎందుకని? అది ఎవ్వరికీ అర్థం కాదు. ఆ గజిబిజి ఎందుకుండాలి? ఎవరు పట్టాదారైతే వాళ్ల పేరు రాస్తే సరిపోతుంది, that's all.

శ్రీధర్‌బాబు గారు కౌలు రైతుల గురించి మాట్లాడారు. కౌలు రైతులుంటారు. నేనున్నాను, ఈ సంవత్సరం నాకు హెల్త్ బాగుంది, నేనే స్వయంగా వ్యవసాయం చేసుకుంటాను. వచ్చే సంవత్సరం నాకు చేతకాక ఇంకొక వ్యక్తికి కౌలుకిస్తాను. ఆ మరునాడు ఇంకొకరికి, మూడో సంవత్సరం మరొకరికి ఇస్తాను. గవర్నమెంట్‌కి ఇదే పనా? కెసిఆర్ అనే వ్యక్తి ఈ

సంవత్సరం తన భూమి ఎవరికి కౌలుకి ఇచ్చాడు, ఆ తర్వాతి సంవత్సరం ఎవరికిచ్చాడో రాసుకుంటూ కూర్చోవాలా? గవర్నమెంటుకి పనేమీ లేదా? కరెక్టుగా ఆలోచిస్తే అర్థమవుతుంది. రైతులను ఎన్నో రకాలైన ఇబ్బందులకు గురి చేస్తున్నారు. పాసుబుక్ పట్టాదారు పేరు, అనుభవదారుడి పేరు, ఆ పేరు మీద ఉల్టా రాయాలి, వాడు వెళ్లి కేసు పెట్టాలి, ఈయన తిరగాలి, ఇదేమి పద్ధతి? అనుభవదారుని పేరు రికార్డులో రాయాల్సి వస్తే, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్‌లో ఉండే బంగళాలు కిరాయికి తీసుకుంటే, అనుభవదారుని పేరు రాస్తారా? ఎందుకు రాయరు? గవర్నమెంటుకి రెండు పాలసీలు ఉండకూడదు కదా. హైదరాబాదులో కిరాయికి ఇచ్చే ఇళ్లకి సంబంధించి అనుభవదారుని పేర్లు రాస్తున్నారా? రైతులు అగ్గువకి దొరికినారా? వాళ్లను పీడించవచ్చు, ఇష్టమొచ్చినట్లు ఉల్టా పల్టా చేయవచ్చు, వేలకు వేలు లంచాలు తీసుకోవచ్చు, ఇదా పద్ధతి? కాబట్టి మేము నిర్ణయం తీసుకున్నాం. ఒక పాలసీ తీసుకున్నాం. ఎన్నికల ముందు కూడా ఇదే సభలో ఇదే ప్లేస్ నుంచి నేను కుండ బద్దలుగొట్టినట్లు చెప్పాను. మేము ఎట్టి పరిస్థితుల్లో రైతు పక్షపాతిగా ఉంటాం. రైతు మీద ఇంకొకడు సవారీ చేస్తామంటే ఒప్పుకోం. రైతులు ఎంత కష్టపడి తమ భూములను కాపాడుకుంటారో మాకు తెలుసు. మేమూ కాపోల్లమే. మేము కూడా రైతులవేం. మాకు కూడా వ్యవసాయం వంశపారపర్యంగా ఉంది. తమరు కూడా రైతే. అవసరమైతే రైతులు రెండు పూటలు ఉపవాసం ఉంటారు కానీ భూమి అమ్మరు. అంత కష్టపడి కాపాడుతారు. ద్రౌపదికి ఐదు మంది భర్తలైతే, రైతుకి పది మంది భర్తలు. ఎంత భయంకరమైన టార్చర్, ఎన్ని రకాలైన బాధలు రైతుకి. అందుకోసమే మేము నిర్ణయం తీసుకున్నాం. ఇప్పుడు మీరు రైతు పట్టాదారు పాసు పుస్తకాలు చూడండి, మూడు కాలమ్స్ మాత్రమే పెట్టాం. ఇంతకు ముందు 36 కాలమ్స్ ఉంటే అందులో 33 కాలమ్స్ ఎత్తిపారేశాం. సాంప్రదాయ రెవెన్యూ ఆలోచన సరళి ఉన్న వారంతా అన్నారు, సార్ ఇది చాలా ప్రమాదకరం, మీరు మొత్తం మార్చేస్తున్నారని అన్నారు. ఏమీ భూకంపం రాదు, ఎవ్వడూ చచ్చిపోడని చెప్పాను. ఏడాది అయింది, ఎవ్వడూ చచ్చిపోలేదు, అందరూ సుభిక్షంగానే ఉన్నారు, రైతులు మాత్రం సంతోషంగా ఉన్నారు. ఆ కాలమ్స్ పోయాయి, అనుభవదారులు లేరు.

గవర్నర్‌గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంలో రాష్ట్ర రైతులకు నేను స్పష్టంగా అప్పీల్ చేశాను. ఒక బాధ్యత గల వ్యక్తిగా, ముఖ్యమంత్రిగా అప్పీల్ చేశాను. మీకు కొంత డబ్బు ప్రభుత్వం ఇస్తోంది కాబట్టి, నాలుగు వేలను ఐదు వేలు చేస్తున్నాం కాబట్టి మీరు కూడా కౌలు రైతులకు మానవీయ కోణంలో కొంత సహాయం చేయండని చెప్పాం. అది రైతుకు, కౌలుదారుకు మధ్య ఉన్న దందా, మన గవర్నమెంటుకు సంబంధం లేదు. కాబట్టి మేము రైతుల గురించి మాత్రమే పట్టించుకుంటాం. రైతులకు నేను మళ్లీ అప్పీలు చేస్తున్నాను, కౌలుదార్లపట్ల మెర్సిఫుల్‌గా ఉండండి, వాళ్లకు ఏమైనా సహాయం చేయండి. ప్రభుత్వం మీకు ఇస్తోంది కాబట్టి, మీ భూమి ఇతరులు చేస్తున్నారు కాబట్టి వాళ్లకు మీరు కూడా పెట్టుబడి సహాయం చేయండని నేను సిన్సియర్‌గా అప్పీల్ చేస్తున్నాను. కానీ మేము రైతులను మాత్రం గందరగోళంలో దింపి, అనుభవదారు పేరు రాసి, రైతుల హక్కులకు వాళ్ల భూమికు ఎట్టి పరిస్థితుల్లో భంగం కలగనీయం. ఈ మధ్యనే మా ప్రభుత్వ సలహాదారు, మన మాజీ చీఫ్ సెక్రటరీ రాజీవ్ శర్మ గారిని రిక్వెస్ట్ చేశాను. మన దేశంలో పాలసీ బాగా లేదు. ఈసారి మంచి పాలసీ తీసుకురావాలని ప్రయత్నం చేస్తున్నాం. తప్పకుండా తెస్తాం, ఎందుకంటే డబ్బులు, లెక్కలే కాదు. One good policy will be more powerful than the financial sanction. తప్పకుండా ఈ టెర్మ్‌లో తెస్తాం, మేము ఆ ప్రయత్నంలో ఉన్నాం. Conclusive title లేదు, ownership లేదు, ఇష్టమొచ్చిన పద్ధతిలో ఉంది. కాబట్టి ఇష్టమొచ్చిన పద్ధతిలో ఇతరులు ఆక్రమణలు చేస్తున్నారు. బలమైన వ్యక్తి బలహీనుడైన వాడి ఇంటికి వెళ్లి, ఈ ఇల్లు నాది అని అతన్ని బయటకి వెళ్లగొట్టే పరిస్థితి వస్తే చేసేదేమీ లేదు. Conclusive title లేదు కాబట్టి ఇవన్నీ జరుగుతున్నాయి. Conclusive title పెడితే Government shall own responsibility.

1.00 మ. అతనికి ఏమైనా ఇబ్బంది వస్తే, once Government confers the conclusive title, then the Government is responsible. అప్పుడు ప్రభుత్వం అతనికి డబ్బులు చెల్లించాల్సి వస్తుంది. అటువంటి ఏర్పాట్లు మన దేశంలో లేక చాలా గందరగోళాలు జరుగుతున్నాయి. కాబట్టి, మన రాష్ట్రంలో మనం కన్‌క్లూసివ్ టైటిల్ ఇద్దామని చెప్పాను. దానిమీద అధికారులు చట్టపరమైన, న్యాయపరమైన అంశాలపై ఎగ్జామిన్ చేస్తున్నారు. అన్నీ అనుకూలించి ఆ కన్‌క్లూసివ్ టైటిల్ తెస్తే ప్రజలకు అద్భుతమైన రక్షణ వస్తుంది. వ్యవసాయ భూమి గానీ, స్వంత గృహం గానీ, ఏవైనా వారి ప్రాపర్టీస్ అన్నీ కూడా చాలా రక్షణగా ఉంటాయి. కాబట్టి, ఆ దిశగా భూ రికార్డుల ప్రక్షాళనలో ఎన్ని అవాంతరాలు ఎదురైనా ఎట్టి పరిసితుల్లో వచ్చే ఆరేడు మాసాల్లో సమగ్రంగా పూర్తి చేస్తాము.

కొన్ని భూములు పార్ట్-బిలో ఉన్నాయి. ఎందుకంటే, గతంలో ఎవ్వరూ పట్టించుకోలేదు. దాదాపు పది లక్షల ఎకరాల భూమిపై అటవీ శాఖకు - రెవెన్యూ శాఖకు డిస్‌ప్యూట్ ఉంది. ఆ రెండు శాఖలు ప్రభుత్వానికి సంబంధించినవే, ఇది మాదని ఈయన అంటాడు, ఇది మాదని ఆయన అంటాడు. ఎన్నో ప్రాజెక్టులకు, ఎన్నో జాతీయ రహదారులకు, ఎన్నో రైల్వే లైన్లకు, ఎన్నో ప్రభుత్వ భవనాలకు కొందరు వారి భూమిని డొనేషన్ ఇచ్చారు, ప్రభుత్వం అక్వైర్ చేసింది. ఒక్కటంటే, ఒక్కదానిమీద కూడా టైటిల్ మార్చలేదు. కానీ, ఇప్పుడు మేము మార్పిస్తాము. సబ్ స్టేషన్లు నిర్మించినా, ఒక్కదాని మీద కూడా విద్యుత్ శాఖకు అధికారం లేదు. ఎవరైతే ఓనర్ డొనేషన్ ఇచ్చారో, అతని పేరుమీదనే ఉంది. వికారాబాద్ జిల్లాలో పదవీ విరమణ పొందిన ఆర్డీఓ ఒకసారి మాట్లాడుతూ, మా నాయన పాఠశాలకు భూమి ఇచ్చారు, ఆ భూమి ఇప్పటికీ మా పేరు మీదనే ఉన్నదని చెప్పారు. ఎవరు మార్చలేదు. అటువంటివి మార్చాలని మేము ఆదేశించాము, మారుస్తున్నాము.

భూ రికార్డుల ప్రక్షాళనలో భాగంగా పవర్ స్టేషన్ ఉంటే, దానికి విద్యుత్తు శాఖకు సంబంధించినదని, ప్రైమరీ హెల్త్ సెంటర్స్ ఉంటే దానికి వైద్య శాఖకు చెందినదని వ్రాశాం. Inventories లేవు అధ్యక్షా. పోలీస్ శాఖ క్రింద ఎంత భూమి ఉన్నది అంటే, there is no inventory. It is most unfortunate. మీ సబ్ స్టేషన్లు ఎంత భూమిలో ఉన్నాయని ఇన్‌వెంటరీ అడిగితే లేదు. టైటిల్ వారిపేరు మీద లేదు. దీనికి నేను ఎవరినీ నిందించాలి అధ్యక్షా? ఇంత చిక్కిరి బిక్కిరిగా, ఇంత గందరగోళ పరిస్థితుల్లో భూముల యొక్క రికార్డులు ఉన్నాయి. సాగునీటి ప్రాజెక్టు క్రింద తీసుకున్న భూములు కూడా సాగునీటి ప్రాజెక్టుల పేరు క్రింద లేవు. భూములు స్వాధీనం చేసుకొని భూములు తవ్వుకుంటూ, కాలువలు త్రవ్వారు, ప్రాజెక్టులు కట్టారు. కానీ భూమిని సాగునీటి ప్రాజెక్ట్ క్రిందకు బదిలీ చేయలేదు. ఇలా లక్షల ఎకరాలన్ని కూడా గుర్తించి వాటిని సంబంధిత శాఖల పేరుమీద బదిలీ చేయించాము. చాలావరకు అయినాయి, ఇంకా అవుతున్నాయి. మరికొద్ది రోజుల్లో అవి కూడా పూర్తవుతాయి. ఒకసారి పూర్తవుతే శాఖల వారీగా ఒక్కొక్క శాఖ, ఎంతెంత భూమి కలిగి ఉందనేది ఒక ఇన్‌వెంటరీ ఉంటుంది, ఒక లెక్క ఉంటుంది. కానీ గతంలో ఇలా ఉంది, అంతా అరాచకంగా ఉన్నది. సమైక్య పాలనలో జరిగిన జీవన విధ్వంసం అని ఊరికే అనను. అంత బాధ్యతారహితంగా అనం. ఏం గొప్పగా లేకున్నా, మేం గొప్ప మేధావులమని అన్నారు. కానీ, గందరగోళమైన పరిపాలన జరిగింది. వీటన్నింటినీ ఒక్కొక్కటి త్రవ్విన కొద్దీ చాలా గందరగోళంగా పరిస్థితి ఉంది. కాబట్టి, వీటన్నింటినీ ప్రక్షాళన చేసే ప్రయత్నం చేస్తున్నాము. తప్పకుండా చేస్తాం.

అధ్యక్షా, పాస్ పుస్తకాలకు సంబంధించి సభద్వారా నేను రైతాంగానికి హామీ ఇస్తున్నాను. ఒక పార్ట్ ముందు ముగుస్తుంది, రెండవ పార్ట్‌కి కొంత సమయం పడుతుంది. ఒక పార్ట్ ఏమంటే, వ్యవసాయానికి సంబంధించిన భూములు దానిని పర్‌ఫెక్ట్‌గా చేయవచ్చు, చాలావరకు అయింది. పోడు భూములు కావచ్చు, ఇంకోటి కావచ్చు ఇంకా కొంత మాత్రమే ఉంది. నిన్న కూడా Hon'ble Supreme Court has given a verdict. జంగిల్‌ని ఖాళీ చేయించాలని చెప్పారు.

అడవి బిడ్డల హక్కులు గుంజుకుంటారా? న్యాయ సంస్థలు ఇలా చేస్తాయా? ఇలా దురుసుగా ఇవ్వవచ్చునా? అని కొన్ని వార్తా పత్రికలు వ్రాశారు. సుప్రీంకోర్టు తరువాత మన దేశంలో అంతకంటె పెద్ద కోర్టు ఇంకోటి లేదు. Once they give the judgment then that becomes an Order. దానిని ఫాలో చేయాలి. భూములు ఖాళీ చేయాలి. ములుగు, ఇల్లందు శాసనసభ్యులు, ఇతర ఐదారుగురు గిరిజన శాసనసభ్యులు గవర్నర్ గారి ప్రసంగ సమయంలో మాట్లాడుతూ కొన్ని సమస్యలున్నాయి, పరిష్కరించాలని నాకు తెలియజేశారు. వంద శాతం పరిష్కరిద్దామని చెప్పాను. అయితే, సుప్రీంకోర్టులో చిన్న వెసులుబాటు ఏముందంటే, ఎవరైతే దరఖాస్తులు పెట్టుకున్నారో, అందులో ప్రభుత్వం అనర్హులని తేల్చిన వారెవరైతే ఉన్నారో వారిని ఖాళీ చేయించండని చెప్పడం జరిగింది. శాసనసభ బడ్జెట్ సమావేశాలు ముగిసిన అనంతరం నేనే స్వయంగా జిల్లాలకు వచ్చి సమస్యలు పరిష్కరిస్తానని వారితో చెప్పడం జరిగింది. ఈ పార్టీ, ఆ పార్టీ అని కాకుండా ఎమ్మెల్యేలను, ఎంపీలను అందరినీ ఇన్‌వాల్వ్ చేసి ఓపెన్ మైండెడ్‌గా కూర్చోని పోడు భూముల సమస్యలు శాశ్వతంగా పరిష్కరించుకుందామని చెప్పాను. ఎందుకంటే, అడవులను రక్షించుకోవాలి. మన ప్రక్క రాష్ట్రం చత్తీస్‌ఘడ్ నుండి తాపకు ఒకరు వస్తున్నారు. వారు వారి ఇష్టం వచ్చిన పద్ధతిలో మందలకు, మందలు వస్తుంటారు. వచ్చి చెట్లను నరికేసి గుడిసెలు వేస్తారు. అలా అటువంటి ప్రాంతాల్లో ఉండేవారు మన గిరిజనుడా, అక్కడినుండి వచ్చినవారా? అని తెలియడం లేదు. అక్కడ కొంతమంది మన గిరిజనులు కూడా నష్టపోతున్నారు. ఆదిలాబాద్‌కు వచ్చే infiltration వల్ల మన ఆది వాసీలు కావచ్చు, లంబాడోళ్లు కావచ్చు వారి హక్కులు కోల్పోతున్నారు. వారి ఉద్యోగాలు పోతున్నాయి. ఇటువంటి ఇబ్బందులున్నాయి. వీటన్నింటినీ అధిగమించడానికి ఆర్ఓఎఫ్ఆర్ పట్టా ఉన్న ప్రతి వాళ్లకు రైతుబంధు, రైతుబీమా కల్పించాము. ఆ లిస్ట్ అంతా మా దగ్గర ఉంది. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలిచ్చిన వారికి కూడా ఇచ్చాం. ఎవరైతే భూములుండి పట్టాలు దొరకలేదో అటువంటివి లక్ష పైచిలుకు ఉన్నాయి. అలాగే కొత్తగా దరఖాస్తులు పెట్టుకున్న వారు కొంతమంది ఉన్నారు. కాబట్టి, ఏదో ఒక దశలో ఈ పోడుభూముల వ్యవహారం పూర్తి కావాలి. అక్కడినుండి ఇక ఆపేయాలి. నో పోడు భూమి నథింగ్. No new habitations should come up hereafter. హ్యాబిటేషన్స్ గుర్తిస్తాం, వారి వ్యవసాయ భూమిని గుర్తిస్తాం. వారికి ఏదో రూపంలో ఒక సర్టిఫికెట్ ఇద్దాం. ఇచ్చి అక్కడికి క్లోజ్ చేద్దామని చెప్పాము. అతి తక్కువ కాలంలో అది చేయబోతున్నాం. పార్లమెంట్ ఎన్నికలు అవగానే జూన్ తరువాత ముమ్మరంగా తీసుకొని దానిని కూడా పూర్తి చేస్తాం. దాని గురించి ఎవరూ ఇబ్బంది పడాల్సిన అవసరం లేదు.

భూ రికార్డుల ప్రక్షాళన-దేశం మొత్తం ఇక్కడినుండి నేర్చుకొని పోయేవిధంగా చేయాలని సంకల్పించిందే ధరణి వెబ్‌సైట్. అది కొన్ని మాసాల కాలంలోనే వస్తుంది. రైతులకు మొన్ననే కేంద్ర ప్రభుత్వం, ఆర్‌బిఐ వారు మార్ట్‌గేజ్ లేకుండా లోన్ ఇవ్వాలని లక్ష రూపాయలు ఉన్న ఋణ పరిమితిని లక్షా అరవై వేలకు పెంచారు. ఒక లక్షా అరవై వేలు రైతులు పొందే ఋణానికి ఏదీ కూడా కుదవ పెట్టాల్సిన అవసరం లేదు. కాని బ్యాంకులు చాలా దుర్మార్గంగా వారి దగ్గర రైతుల పాస్‌బుక్‌లు పెట్టుకుంటున్నారు. పాస్‌బుక్‌లు పెట్టుకునే అధికారం వారికి లేదు. వాస్తవానికి అది ఇల్లీగల్. వారితో ఆర్థిక శాఖ కార్యదర్శి గారు మాట్లాడారు.

అధ్యక్షా, ఇప్పుడు నేను చెబుతున్నాను. ప్రొద్దున రిజిస్ట్రేషన్ అయితే ఆ రిజిస్ట్రేషన్ తాలూకా వివరాలు గంట లోపలోనే సైట్‌లో అప్‌డేట్ అవుతుంది. That is what is about the Dharani Website. ప్రతి గంటకు ఆర్ఓఆర్, ప్రతి గంటకు జమాబందీ ఉంటుంది. ఒక్క నిమిషం కూడా ఏదీ పెండింగ్ ఉండదు. కొన్ని చోట్ల కొంతమందికి ఆదాయం పోతుందనే దుర్మార్గమైన ఆలోచన ఉంది. దుర్మార్గమైన ఆలోచనలు జరుగుతున్నాయి. మనందరం సిగ్గుపడేటటువంటి సంఘటనలు వెలుగులోకి వస్తున్నాయి. మొన్న భూపాలపల్లిలో మా అధికారులకు లంచం ఇవ్వాలి, భిక్షం

వేయండని, భిక్షం ఎత్తారు. దానిని చూసి చాలా బాధపడ్డాను. వెంటనే ఆ అధికారులను సస్పెండ్ చేశారు. నిన్న ఒకతను డా. శ్రీనివాస్ అని చెప్పి యాదాద్రి-భువనగిరి జిల్లానుండి మెస్సేజ్ పంపించాడు. మీరు పాపులర్ సీఎమ్‌గా ఉన్నారు, మీవల్ల ఏమి కాదా? మ్యుటేషన్‌కి పోతే అక్కడి అధికారులు ముప్ఫైయి వేల రూపాయలు అడిగారు అని మెస్సేజ్ పెట్టడం జరిగింది. అది చూసి సిగ్గుతోని తల వంచుకున్నాను నేను. ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రజల్లో అవేర్‌నెస్ వచ్చింది. కాబట్టి, ఆ పీడ ప్రజలకు పోవాలి. ఆ పీడ పోవాలంటే ధరణి వెబ్‌సైట్ రావాలి, గంటగంటకు రికార్డ్ అప్‌డేట్ కావాలి. అమెరికా గానీ, ప్రపంచంలో ఎక్కడున్నవారైనా ఏ భూమి ఎవరి పేరుమీద ఉన్నదో బటన్ కొడితే చూసే పరిస్థితి వస్తుంది. నేనే ఇన్‌వాల్వ్ అయి దానిని తయారు చేశాను. పర్‌ఫెక్ట్‌గా ఖచ్చితంగా చేపిస్తాం. దాని తరువాత, ఇంతకుముందు బ్యాంకర్స్ పాస్ పుస్తకాలు, పహాణీ నకల్స్ తీసుకొని ఋణాలిస్తుండే వారు. కానీ, ఇప్పుడు వారు వెబ్‌సైట్‌లో చూసే పంట ఋణాలివ్వాలని చెప్పాం. Encumbranceతో సహా వివరాలు ఉంటాయి. పంట ఋణాలు తీసుకున్న వివరాలు ఉంటాయి. Short Term loan తీసుకున్నా, long term loan తీసుకున్నా వివరాలు ఉంటాయి. భూమి మార్ట్‌గేజ్ చేసినా కూడా వివరాలు ఉంటాయి. కాబట్టి, వెబ్‌సైట్ ఆధారంగానే రైతులకు ఋణాలివ్వాలి. ఋణాలు ఇచ్చినట్లుగా అగ్రిమెంట్ పత్రం వ్రాయించుకోండి అది వేరు మాట. కానీ, పాస్ పుస్తకం పట్టుకురండీ, పహాణీ నకలు పట్టుకురండీ అనేది దుర్మార్గమని తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, కుల ధృవీకరణ పత్రాన్ని కూడా ప్రతిసారీ తీసుకోవాలి. ఇదేం కథనో నాకు అర్థం కావడం లేదు. కులం మారుతుందా అధ్యక్షా? పుట్టిన నుండి సచ్చేదాకా అదే ఉంటుంది. మారితే మతం మారుతుంది. కానీ, కులం మారదు కదా. కుల ధృవీకరణ పత్రం కావాలని అడగగానే పైసే దేవో పైసే లావో అనడం బాధాకరం. ఇప్పుడు మున్సిపాలిటీలకు, పంచాయతీలకు ఖచ్చితంగా నిబంధన పెట్టబోతున్నాము. మనిషిపుట్టిన నాడే కుల ధృవీకరణ పత్రం ఇవ్వాలి. అదే కుల ధృవీకరణ పత్రం ఆయన చనిపోయేవరకు ఉండాలి, మార్చడానికి లేదు. మాటి, మాటికి కార్యాలయానికి వెళ్లు, అడికి పో, ఈడికిపో అనే బాధలు తప్పాలి. ఆదాయ పత్రం – అది కూడా వట్టిగా ఇవ్వరు. దానికో యాతన. దానిమీద కూడా చర్చ జరుగుతోంది. ఈ సర్టిఫికెట్స్ విషయంలో ఈ టర్మ్‌లో మొత్తానికి మొత్తం ఖచ్చితంగా రిఫామ్స్ తీసుకువస్తాం.

లంచం ఇవ్వకుండా మున్సిపల్ అనుమతి దొరికితే చాలు, అంతకన్న గొప్ప ప్రభుత్వం లేదని అధికారులకు నేను చాలా సందర్భాల్లో చెప్పడం జరిగింది. ఈరోజు అది జరగడం లేదు, తెలిసి ఉండి, తెలియనట్లు నటించాల్సిన అవసరం లేదు.

1.10 మ. We know as to what is happening. నేను కూడా చాలా సంవత్సరాలు ఎమ్మెల్యేగా పనిచేసాను కాబట్టి, ప్రాక్టికల్‌గా క్షేత్రస్థాయిలో ఏం జరుగుతుందో నాకు తెలుసు. తెలిసి, తెలవనట్లు నటించే అవసరం లేదు. కాబట్టి ఈ అనామలీసు, ఈ దుర్మార్గాలు, ఈ వేధింపులు ఖచ్చితంగా ప్రజలకు ఇక మీదట ఉండకూడదు. ప్రాణం పోయినా సరే, ఏది ఏమైనా సరే, without compromising, ఈ టర్మ్‌లో అన్నీ కూడా చేయాలని సంకల్పించాము. మంచి పాలసీ తీసుకుని వస్తాము. ఖచ్చితంగా రాబోయే కొద్ది మాసాలలోనే – సంవత్సరాలలో కాదు, మున్సిపల్ రిఫార్మ్స్‌గాని, ధరణి వెబ్‌సైట్‌గాని లేదా రైతులు ఎమ్మార్వో కార్యాలయానికిగాని లేదా రిజిస్ట్రేషన్ ఆఫీసుకిగాని వెళ్లేటటువంటి పద్ధతులు లేకుండా చేయబోతున్నాము. మీరు తప్పకుండా చూస్తారు. Already design జరిగింది. వెబ్‌సైట్ కూడా రూపొందించావము. దానిని కూడా ఖచ్చితంగా తీసుకువస్తాము. గౌరవ సభ్యులందరికి తమరి ద్వారా నేను హామీ ఇస్తున్నాను. ఈ భూ రికార్డులుగాని, పాస్‌పుస్తకాలుగాని ప్రతి ఒక్క రైతుకు అందజేస్తాము. పోడు వ్యవసాయం చేసేవారికి పోడు భూమికి సంబంధించి పాస్‌పుస్తకం ఇస్తాము. ROFR పట్టా అయితే ఆయనకు కూడా పాస్‌పుస్తకం ఇస్తాము. ఈ రైతుకి ROFR పట్టా అని ఇస్తాము. ఈ రాష్ట్రంలో

each and every farmerకు, ఎక్కడా ఎలాంటి గందరగోళం లేకుండా, క్లియర్‌గా పాస్‌పుస్తకం ఈ సంవత్సరంలోనే అందిస్తామనే గవర్నమెంటు యొక్క కమిట్‌మెంటు సభా ముఖంగా నేను మనవి చేస్తున్నాను. దానిలో ఎటువంటి రాజీ లేదు. ఎట్టి పరిస్థితులలో రైతుల ప్రయోజనాల విషయంలో మేము కాంప్రమైజ్ కామని మనవి చేస్తున్నాను.

పంచాయతీల నిధుల విషయంలో రాబోయే ఐదేళ్లలో రూ.40వేల కోట్లు మనకు అందుబాటులోకి వస్తాయి. దానిని మేము ఎలా లెక్కపెట్టామంటే ఇప్పుడున్న నరేగా నిధులు మరియు 14వ ఫైనాన్స్ కమీషన్ ఇచ్చే నిధులను బట్టి లెక్కకట్టాము. తప్పకుండా నిధులలో పెరుగుదల ఉంటుంది. 15వ ఆర్థిక సంఘం ఇచ్చే నివేదికను బట్టి స్థానిక సంస్థలకు నిధులు పెంచుతారు. ఆ రకంగా రాబోయే ఐదు సంవత్సరాల కాలంలో 45 వేల నుండి 50 వేల కోట్ల రూపాయల వరకు మనం ఖర్చుపెట్టడానికి అవకాశం ఉంటుంది. ఐదు వందల జనాభా ఉండే అతి చిన్న గ్రామ పంచాయతీకి కూడా నరేగా నిధులు కాకుండా ఎనిమిది లక్షల రూపాయలు వస్తాయి. నరేగా నిధుల విషయంలో ఇప్పటిదాకా చాలా అరాచకం జరిగింది. ఇష్టం వచ్చిన పద్ధతిలో నిధులు ఖర్చు పెట్టారు. ఇష్టం వచ్చిన పద్ధతిలో వ్యవహారాలు జరిగాయి. గ్రామ పంచాయతీలను నిర్లక్ష్యం చేసారు. మండల పరిషత్తులను కూడా పూర్తిగా నిర్లక్ష్యం చేసారు. ఎవరో కొందరు వ్యక్తులు ప్రతిపాదనలు పెట్టడం, మంజూరు చేయడం, చాలా గందరగోళం జరిగింది. దానిని సమూలంగా ప్రక్షాళన చేస్తాము. ఖచ్చితంగా నూటికి నూరు శాతం నరేగా నిధులు గ్రామ పంచాయతీల ద్వారానే ఖర్చు పెట్టిస్తాము. సర్పంచ్‌ల ద్వారానే ఖర్చుపెట్టిస్తాము. నరేగా నిధులు, కేంద్ర ఫైనాన్స్ కమీషన్ నిధులు, రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ నిధులు, పంచాయితీల స్వంత ఆదాయం అన్నీ కలిపి సుమారు 50 వేల కోట్ల రూపాయలు ఈ టర్మ్‌లోనే ఖర్చు కాబోతున్నాయి. 50 వేల కోట్లు ఖర్చయిన తరువాత, గ్రామాలు బాగాలేవు అనే మాట వినబడదు. గ్రామాలు ఎందుకు బాగుండవు? బాగా ఉండి తీరాలి. ఆ దిశగా, చాలా కఠినంగా వ్యవహారాలు చేస్తాము. బాధ్యులను శిక్షిస్తాం. ఒక్క రూపాయి కూడా నష్టం జరగకుండా నియంత్రణ చేస్తాం. ఆ పనిమీద ఉంటాం. అవన్నీ రాబోయే రోజులలో మీరు చూడబోతున్నారని కూడా నేను మనవి చేస్తున్నాను.

శ్రీధర్‌బాబుగారు ఇందాక చాలా దారుణంగా మాట్లాడారు. వారిని అటాక్ చేయడం నా ఉద్దేశ్యం కాదు. కేంద్రం నుండి నిధులు తేవడం కాదుగాని, ముందస్తు ఎన్నికలకు కేంద్రాన్ని ఒప్పించారన్నారు. ముందస్తు ఎన్నికలకు, కేంద్ర ప్రభుత్వానికి ఏమన్నా సంబంధం ఉంటుందా అధ్యక్షా? మోకాలికి, బోడిగుండుకి ముడేసినట్లు! Elections is a matter that purely pertains to Election Commission of India. శ్రీధర్‌బాబుగారూ, మీరు చెప్పేది నిజమయితే నా అంచనా ప్రకారం ఎన్నికలు జూలై, ఆగస్టులో జరగాలి. కేంద్ర ప్రభుత్వం మాకు సహకరించలేదు. I am telling you the fact. నా ప్రకారం అయితే జూలై, ఆగస్టులోనే జరిగి ఉండాలి. ముందస్తు ఎన్నికలకు పోదామని మేము ముందే డిసైడ్ చేసుకున్నాము. ఆదరాబాదరాగా పోలేదు. చాలా క్యాలిక్యులేటెడ్‌గా ప్లాన్ చేసుకున్నాము. We wanted to go much before. ఎందుకంటే గుంపులో గోవింద అన్నట్లు ఎలక్షన్స్ వస్తే మన స్టేట్ ఫోకస్ ఉండదు. ఎన్నికలకు రాష్ట్రం ఫోకస్ కావాలని మేము భావించాము. అందుకోసం ముందస్తు ఎన్నికలకు పోయాం. ఎలక్షన్ కమీషన్ ఆఫ్ ఇండియా మీద, కేంద్రం మీద we have imposed the elections. మేము ఎవరినీ బ్రతిమాలలేదు. ఆ ఖర్మ మాకు లేదు. కరెక్టుగా క్యాలిక్యులేట్ చేశాము. అలా చేయడం వలన, ఎలక్షన్ కమీషన్ కూడా ఎన్నికలు పెట్టకుండా, తప్పించుకోలేని పరిస్థితి వచ్చింది. ఆరు నెలల్లోపు ఎన్నికలు జరిపి తీరాలి. ఆ విధంగా మేము ముందుకు వెళ్లాం తప్ప, ఎవర్నీ బ్రతిమాలింది లేదు. మీరు ఆ భ్రమలో ఉండకండి. మేము లాలూచి పడి, కేంద్రాన్ని ఒప్పించలేదు. మాకు ఆ అవసరం కూడా లేదు.

సెక్షన్ 3 క్రింద మేము అప్లికేషన్ పెట్టి ఇవ్వాల్టికి ఐదేళ్లవుతోంది. కాని మోదీ గారి ప్రభుత్వం మంజూరు ఇవ్వలేదు. మీరు ఒకసారి జ్ఞాపకం చేసుకోవాలి. బిజెపి అధ్యక్షుడు అమిత్ షా గారొచ్చి, ఇష్టం వచ్చిన మాటలు మాట్లాడారు. లక్ష కోట్లు, రెండు లక్షల కోట్లు ఇచ్చామని వచ్చి అబద్ధాలు చెప్పారు. నేను చెప్పాను- దేశాన్ని సాకుతున్న ఐదారు పెద్ద రాష్ట్రాలలో మా తెలంగాణ రాష్ట్రం ఒకటి. కేంద్రానికి పన్నుల రూపంలో, అది ఇన్‌కం ట్యాక్స్ కావచ్చు, సెంట్రల్ ఎక్సైజ్ ట్యాక్స్ కావచ్చు, వివిధ కేంద్ర పన్నులు కావచ్చు, ఆ రోజుకి 50,016 కోట్ల రూపాయలు మన దగ్గర నుండి కేంద్రానికి వెళ్లాయి. సెంట్రల్లీ స్పాన్సర్డ్ స్కీమ్స్, మనకు ఇచ్చే డెవల్యూషన్స్ అన్నీ కలిపితే మనకు వచ్చేది 24 వేల కోట్ల రూపాయలు. మీరు తీసుకునేది 50 వేల కోట్లు, మాకు తిరిగి ఇచ్చేది 24 వేల కోట్లు. 26 వేల కోట్ల రూపాయల సొమ్ము మాది కేంద్ర ప్రభుత్వం వాడుతున్నదే తప్ప, కేంద్ర ప్రభుత్వానిది మేము వాడడం లేదు. ఇది తప్పయినట్లయితే నేను ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేస్తా, వారిది తప్పయితే వారు తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలన్నాను. వారు పారిపోయారు. క్షమాపణ చెప్పలేదు. కాబట్టి మేము ఎక్కడా, ఎవరితో కూడా రాజీపడే అవసరంగాని, లాలూచి పడే అవసరంగాని మాకు లేదు. మేము ఆ పనిచెయ్యలేదు. మీరు ఆ భ్రమలో ఉండకండి. మేము నిధులు తేవడానికి ఎన్నో ప్రయత్నాలు చేస్తాము. నీతి అయోగ్ కూడా స్వయంగా రికమండ్ చేసింది- మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ మంచి పథకాలు. వాటికి 24 వేల కోట్ల రూపాయలు ఇవ్వండని రికమండ్ కూడా చేసారు. కాని 24 రూపాయలు కూడా కేంద్రం ఇవ్వలేదు.

మా ప్రయత్నంగా వంద దరఖాస్తులు ఇచ్చాము. మీదపడి కొడతామండి? కొట్టలేం కదా. ప్రాసెస్ ఉంటుంది. సెక్రటరీలు, మంత్రులు వెళ్లి అడిగారు. నేను వెళ్లినప్పుడు కూడా అడిగాను. ఇరిగేషన్, డ్రింకింగ్ వాటర్, హౌజింగ్ వంటి అన్ని రంగాల గురించి వాళ్లను తీసుకువచ్చి, స్కీములు చూపించాము. గ్రౌండింగ్ పనులను చూపించాము. చాలా బాగుంది, బాగా పనులు జరుగుతున్నాయని పొగిడారు. కాని ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. సరే. భగవంతుడి దయ. ముందుముందు ఏమి జరుగుతుందో చూద్దాం. మన అవసరం ఉండే కేంద్ర ప్రభుత్వం రావాలని కోరుకుందాం. అప్పుడు ఆటోమేటిగ్గా నిధులు వస్తాయి. మన అవసరం ఉన్న ప్రభుత్వం కేంద్రంలో ఉంటే తప్పకుండా నిధుల వరద పారుతుంది. అందులో డౌట్ లేదు. మా కమిట్‌మెంట్‌లో ఎటువంటి లోపం లేదు.

సబితా ఇంద్రారెడ్డిగారు బస్తీ దవాఖానాల గురించి చాలా మంచి సూచన చేసారు. వాటిని తప్పకుండా పరిగణనలోకి తీసుకుంటాం. మహిళలకు మంత్రి పదవి ఇవ్వమని కోరారు. తప్పకుండా ఇస్తాం. ఒకరికి కాదు, ఇద్దరికి ఇస్తాం. దానిగురించి చింత చేయకండి. మహిళలంటే మాకు వ్యతిరేకత లేదు. నిన్న ఎమ్మెల్సీ సీటు ఇచ్చాం. మంత్రివర్గం అంటే మాకు 17 మంది వరకు ఇచ్చే లిమిట్ ఉంది. దానికి రాజకీయంగా కొన్ని పద్ధతులుంటాయి. మీకు తెలుసు. మాకుండే వెసులుబాటు ప్రకారం చేశాము. రాబోయే రోజుల్లో ఇంకా మంత్రివర్గంలో ఆరు మందికి అవకాశం కల్పిస్తాం. అందులో ఇద్దరు మహిళలకు స్థానం కల్పిస్తాం. మీరేం చింతపడకండి. మేము మహిళలను నిర్లక్ష్యం చేయ్యం. మాకు మహిళలపట్ల గౌరవం ఉంది. మాకు మహిళలంతా ఓట్లు వెయ్యబట్టే మేం గెలిచాం. లేకపోతే ఇంత దూరం వస్తామా?

తరువాత వారు ఇంకొక సూచన కూడా చేసారు. నేను ఫైనాన్స్ సెక్రటరీగారిని కూడా నోట్ చేసుకోమని చెప్పాను. మహిళా సంఘాలు నడిపేటటువంటి బ్యాంకులు రంగారెడ్డి జిల్లాలో ఉన్నాయని మీరు చెప్పారు. వారిని ఇబ్బంది పెడుతున్నారని చెప్పారు. అలా జరగనివ్వము. నేను స్వయంగా రివ్యూ చేస్తా. ఆ రిపోర్టు తెప్పించుకుంటా. బ్యాంకులు మంచిగా నడిచే పరిస్థితి ఉంటే వాటిని ఎంకరేజ్ చేద్దాం. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను తెచ్చి, వాటిని మహిళా సంఘాలకు అప్పగించాలని కూడా అనుకుంటున్నాం. వారికిచ్చే వడ్డీలేని రుణాలను కూడా పది లక్షల రూపాయలకు పెంచుతున్నాం. వాటిని కూడా ఎప్పటికప్పుడు రిలీజ్ చెయ్యాలని చెప్పాం.

పేపర్లలో వార్తలు వచ్చాయి– రెండు లక్షల కోట్ల పద్దు ఉన్నది, అంటూ ఏమేమో రాసారు. మేము ఖచ్చితంగా పెట్టిన ప్రతి పైసా రిలీజ్ కావాలి, ఊరికే మాటలు చెప్పొద్దు, భేషజాలకు పోవద్దు అని నిజంగా రిలీజ్ చేయదగిన బడ్జెటే పెట్టుకుందామని మేము ఆ రెండు లక్షల కోట్ల దాకా పోలేదు. ఖచ్చితంగా వడ్డీ లేని రుణాలు కూడా time to time రిలీజ్ చేయిస్తాం. లోకల్ బాడీస్‌కు కూడా మేము ఇస్తున్న కమిట్‌మెంట్ కూడా ప్రతి నెలా రిలీజ్ చేస్తాం. ఎన్నికల సమయంలో చెప్పిన అన్ని వాగ్దానాలు కూడా నెరవేరుస్తూ ఉన్నాం. ఆ దిశగా ముందుకు పోతున్నాం. ఇటు రైతుల సంక్షేమం గాని, మరొకటి గాని. కర్ణాటకలో రైతులకు గిట్టుబాటు ధర ఇచ్చారని ఇందాక చెప్పారు. కాని అక్కడ రైతు బీమా లేదు. భారతదేశంలోనే ఎక్కడా లేదు. మనం ఇచ్చేంత డబ్బు రైతులకు దేశంలో ఎక్కడా ఇవ్వడం లేదు. ఏ రాష్ట్రంలో కూడా ఇవ్వడం లేదు. సబితా ఇంద్రారెడ్డిగారు అడిగారు– కేంద్రం ఇచ్చే కిసాన్ సమ్మాన్ అదనమా అని. నూటికి నూరు శాతం అదనమే నండీ.

1.20 మ. మేము ఇచ్చే పది వేల రూపాయలకు సంబంధం లేకుండా అదనంగా వారికి ఆ డబ్బులు వస్తాయి. అందులో అనుమానం అవసరం లేదు.

ఒకేసారి రుణ మాఫీ చేయమని మీరు (శ్రీమతి సబితా ఇంద్రా రెడ్డి గారు) అడిగారు. అది మేము చెయ్యము. అది సాధ్యం కాదు. పంజాబ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్, చత్తీస్‌ఘడ్ నాలుగు రాష్ట్రాల్లో మీ పార్టీ ప్రభుత్వాలే ఉన్నాయి. ఎలక్షన్లలో చెప్పారు. జీఓ జారీ చేసి చేతులు ముడుచుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో ఒకేసారి రుణ మాఫీ చేయడం అనేది సాధ్యం కాదు. ఎన్నికల సమయంలో మీరు 2లక్షల రూపాయల రుణ మాఫీ చేస్తామని అన్నారు. మేము లక్ష రూపాయలు మాత్రమే రుణ మాఫీ చేస్తామని అన్నాము. అయినప్పటికీ, ప్రజలు మమ్మల్నే గెలిపించారు. We have never given our commitment. పోయిన సారి పద్ధతిలోనే మేము రుణ మాఫీ చేస్తాము. పోయిన సారి కూడా మీరు ఎన్నో ప్రయత్నాలు చేశారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి గారే గత శాసన సభలో మాట్లాడారు. పోయిన సారి మేము చేద్దామనుకున్న రుణ మాఫీ మేము చేశాము. అందుకు సంతృప్తి చెందిన రైతాంగమే, మరల మమ్మల్నే గెలిపించారు. బ్యాంకుల్లో కొన్ని దొంగ అకౌంట్లు పుట్టించడం, పాస్ పుస్తకాలను పుట్టించడం వంటివి ఈరోజు కూడా పేపర్లో వచ్చాయి. అందువలన ఈసారి నేరుగా రైతులకే చెక్కు ఇద్దామని మేము అనుకుంటున్నాము. నేను ఇప్పటికే ఆర్థిక శాఖకు ఆదేశాలు కూడా ఇచ్చాను. సీరియస్‌గా తీసుకుని దానిని వర్కౌట్ చేసి, రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా, రైతుల మీద వడ్డీల భారం పడకుండా చేస్తాము.

పంజాబ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో ఎన్నికైన రోజే కటాఫ్ డేట్ అని పెట్టుకున్నారు. మేము కూడా డిసెంబర్ 11వ తేదీ కటాఫ్ డేట్ అని చెప్పాము. డిసెంబర్ 11వ తేదీ నాడే గవర్నమెంటు కూడా వచ్చింది. డిసెంబర్ 11వ తేదీకి ముందున్న రుణాలన్నింటినీ చెల్లిస్తాము. మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో కూడా అదే పద్ధతిలో పోతున్నారు. మేము కూడా ప్రభుత్వం వచ్చిన నాటికే కటాఫ్ పెడుతున్నాము. వాటి వివరాలన్నీ తెప్పిస్తాము. ఎట్టి పరిస్థితుల్లోనూ వడ్డీ భారం రైతుల మీద పడనీయము. వడ్డీతో సహా ఎంత మొత్తం ఉందో తెప్పించి, లెక్క చేసి మీ రుణం మేమే చెల్లిస్తాము. ఇప్పుడు మీ లోన్ మీరు రెన్యువల్ చేసుకోండి, ఇబ్బంది పడకండని నేను లెటర్ కూడా వ్రాస్తాను. క్లారిటీతో బ్రహ్మాండంగా ముందుకు తీసుకుపోతాము తప్ప ఎవరికీ నష్టపెట్టము. ఆ విధంగా నేను రైతాంగానికి చెప్తున్నాను. మేము సౌకర్యం కల్పిస్తామని అన్నాము. తప్పకుండా కల్పిస్తాము. ఆ డబ్బులు తప్పకుండా ప్రభుత్వం చెల్లిస్తుంది. డిసెంబర్ 11వ తేదీ నాటికి రైతు రుణం మీద ఎంతైతే ఉందో అంతా వడ్డీతో సహా నాలుగైదు కిస్తులలో వాళ్లకు ఇచ్చేస్తాము. కేంద్రంలో మనకు అనుకూలమైన ప్రభుత్వం వచ్చిందనుకోండి ఇంకొంచెం ముందే ఇచ్చే ప్రయత్నం చేస్తాము. కిసాన్ సమ్మాన్ పథకం మనకు సంబంధం లేదమ్మా. మనం ఇచ్చే పది వేల రూపాయలు మనం ఇస్తాము. ఆ డబ్బులు అదనంగానే వస్తాయి. దీని వలన పేద రైతులకు కొంత లాభం జరిగే అవకాశం కూడా ఉంటుంది.

హౌసింగ్ విషయంలో మేము చెప్పిన మాట మీద ఉన్నామమ్మా. రాజీవ్ స్వగృహకు మేము రుణాలు మాఫీ చేస్తామని చెప్పలేదు. ఎందుకంటే అందులో చాలా మంది ధనవంతులు ఉన్నారు. కాబట్టి మేము రుణ మాఫీ చేయము.

శ్రీమతి పి. సబితా ఇంద్రా రెడ్డి :- గృహకల్ప విషయం గురించి అడుగుతున్నాను.

శ్రీ కె. చంద్రశేఖర రావు :- గృహకల్ప విషయంలో కూడా మేము చెప్పలేదు. వీకర్ సెక్షన్ హౌసింగ్ ప్రోగ్రామ్ క్రింద ప్రభుత్వం కట్టింది ఏదైతే ఉందో, దానిని మాఫీ చేస్తామని చెప్పాము. నాలుగు వేల కోట్ల రూపాయల రుణ మాఫీ చేశాము. కొత్త మున్సిపాలిటీల్లో సిబ్బంది కొరత ఉందని మీరు చెప్పారు. అది వంద శాతం కరెక్టు. ఇప్పుడే ఏర్పాటు చేసుకున్న మున్సిపాలిటీలు కాబట్టి, ఉన్న సిబ్బందితో పనులు జరుపుతున్నారు. ములుగు, నారాయణపేట రెండు కొత్త జిల్లాలను కూడా ఏర్పాటు చేసుకున్నాము. అక్కడ కూడా ఉన్న సిబ్బందితోనే పనులు జరుగుతున్నాయి.

ఎన్నికలకు సంబంధించి మన రాష్ట్రాన్ని ఫస్ట్ ఫేజ్‌లో పెట్టమని భారత ఎన్నికల సంఘాన్ని కోరాము. వారు పెడతారో పెట్టరో చూద్దాము. పెట్టకపోతే మొత్తం ఎన్నికలు అయిపోయేంత వరకు మనం ఏమీ పని లేకుండా ఉండాలి. ఎన్నికల కోడ్ వచ్చిన తర్వాత ఏమీ పని లేకుండా జీతం తీసుకుని కూర్చోవాలి. మా పోలింగ్ అయిన తెల్లారి నుండి మున్సిపల్, ఎమ్.పి.టి.సి., జెడ్.పి.టి.సి. ఎన్నికలు కూడా పెట్టుకుంటాము. ఆనెల లోపల ఈ పుణ్య కార్యం కానిస్తే, తరువాత పర్మిషన్ కోసం రాసి పంపిస్తున్నాము. పార్లమెంట్ పోలింగ్ ముగిసిన వెంటనే మున్సిపాలిటి, మండల పరిషత్తు, జిల్లా పరిషత్తు ఎన్నికలు కూడా జరుపుకుందాము. జూన్ కల్లా నాలుగున్నర సంవత్సరాలు ఎన్నికలు ఏమీ లేకుండా పని చేసుకోవచ్చు. ఆ దిశగా ప్రభుత్వం ఆలోచిస్తోంది. కొత్తగా ఏర్పడిన మండలాలు గాని, మున్సిపాలిటీలు గాని, జిల్లాలు గాని, రెవెన్యూ డివిజన్లు కూడా చేయాల్సిన అవసరం ఉంది. వీటన్నింటికీ కలిపి అవసరమైతే నాలుగైదు వేల మంది సిబ్బందిని రిక్రూట్ చేసుకునైనా కొత్త రాష్ట్రం, కొత్త సెటప్, కొత్త అడ్మినిస్ట్రేషన్ కాబట్టి, ఇవి కాకుండా మొన్ననే హైకోర్ట్ డివిజన్ కూడా అయ్యింది. జిల్లా కోర్టులను కూడా మనం ఏర్పాటు చేసుకోవాలి. ప్రతి జిల్లాకు సెషన్ కోర్టు రావాలి. ఆ విధంగా కోర్టుల్లో అవసరమైన సిబ్బందిని కూడా రిక్రూట్ చేసుకుంటే సమగ్రమైన కోర్టు ఫంక్షనింగ్ జరిగే అవకాశం ఉంటుంది. కొత్తగా వచ్చిన రాష్ట్రం కాబట్టి, కొంచెం వెనుకా, ముందు డిలే అవుతుంటాయి. ఎవరికీ ఎటువంటి ఇబ్బందీ ఉండదు.

రేపు అప్రాప్రియేషన్ బిల్ సమయంలో కొన్ని విషయాలు చెప్పాల్సి ఉంటుంది. ఖాన్ సాహెబ్ మాట్లాడుతూ, జి.హెచ్.ఎమ్.సి.కి కొంత ఎక్కువ డబ్బులు ఇవ్వాలని అడిగారు. ఆ యాంగ్జైటీ కరెక్టు. శివరామకృష్ణయ్య గారని ఈమధ్యనే చనిపోయారు. అర్బన్ పాలసీ మీద పెద్ద ఇన్‌స్టిట్యూట్ నడుపుతారాయన. ఇంటర్‌నేషనల్లీ నోన్ మేన్. ఆయన ఎన్నోసార్లు నివేదికలు ఇచ్చారు. ఏ ప్రభుత్వం కూడా పట్టించుకోలేదు. నేను మన ప్రధాన మంత్రి గారికి చాలా సార్లు, వారికి అర్థమయ్యే విధంగా రాసి ఇచ్చాను. కానీ, పని జరగలేదు. నేను కోరేదేమంటే, దేశంలో ఢిల్లీ, కోల్‌కత్తా, చెన్నై, బెంగళూరు, హైదరాబాదు, ముంబై రాష్ట్రాలకు ఎవరు వచ్చి విజిట్ చేసినా these cities are reflecting the face of India. కాబట్టి, don't leave these bigger cities to mere municipal bodies. వీటికి ఒక పద్ధతి పెట్టండి. కేంద్రం నుండి పెట్టిన ఇన్ని లక్షల బడ్జెట్‌లో ఈ ఆరు నగరాలకు ఏటా ఒక్కొక్క నగరానికి ఐదు వేల కోట్ల రూపాయల చొప్పున మీరు ఇవ్వండి. రాష్ట్రానికి సంబంధించి మ్యాచింగ్ గ్రాంట్ క్రింద మరొక రూ. 5వేల కోట్లు పెట్టాలనే నిబంధన పెట్టండి. అప్పుడు సంవత్సరానికి పది వేల కోట్ల రూపాయలు అవుతుంది. అయినప్పుడు అనుకున్న స్థాయిలో పేదల ఇండ్లు కావచ్చు, ఇంకొకటి కావచ్చు చేయగలం. హెచ్.ఎమ్.డి.ఎ. పరిధిలో మనకు ఒక ఔటర్ రింగ్ రోడ్డు ఉంది. దానిని గురించి మనం గర్వంగా చెప్పుకుంటాం. ఇప్పుడు రీజనల్ రింగ్ రోడ్డు కూడా మేము ప్రతిపాదించాము. నేను బీజింగ్ వెళ్లినప్పటికే ఐదు రింగు రోడ్డులు ఆ నగరం

కలిగి ఉన్నది. ఆరో రింగు రోడ్డు నిర్మాణంలో ఉంది. మేము ఒక్కొక్కచోట గంట సేపు ట్రాఫిక్‌లో చిక్కుకున్నాము. ఎందుకు స్టక్ అయ్యిందని వాళ్లని అడిగితే, ఏడు మిలియన్ కార్లు ఈ సిటీలో ఉన్నాయని చెప్పారు. డెబ్బై లక్షల కార్లు ఒకే నగరంలో ఉన్నాయి. దానికి తోడు విపరీతమైన పొల్యూషన్ ఇబ్బంది ఉంది. మన రాజధాని దిల్లీకి వెళ్తే కూడా ఎయిర్‌పోర్ట్‌లో దిగగానే దగ్గు వస్తుంది. విపరీతమైన కాలుష్యం ఉంది. ఈ మధ్యనే నేను ఆస్కీలో అర్బన్ ఫిలాసఫర్స్‌ని పిలిచి సమావేశం ఏర్పాటు చేశాము. మన నగరం గతి ఏమౌతుంది?

ఆక్సిజన్ సెల్లింగ్ సెంటర్లు వస్తున్నాయి. ఇందిరా పార్క్‌కి పోతే, మనం ఆక్సిజన్ కొనుక్కోవాలా? రాబోయే తరాలు ఏం కాబోతున్నాయి? ఆక్సిజన్ అమ్మే దుస్థితి మన తప్పుల వల్లే వస్తోంది. ఒక పరిమితిని మించి పట్టణాలల్లో జనాల్ని రానీయద్దా? ఏదో జరగాల్సిన అవసరం ఉంది. అంత పెద్ద పవర్‌ఫుల్, రిచ్ కంట్రీ చైనా దేశంలోని బీజింగ్ నగరం కాలుష్యంతో ఇబ్బందిపడుతోంది. మన రాజధాని దిల్లీ కూడా చాలా ఎక్కువ కాలుష్యంతో ఇబ్బంది పడుతున్నది. మనం కూడా హైదరాబాదును కాపాడుకోవాల్సిన అవసరం ఉంది. ఖాన్ గారు చెప్పిన అంశాన్ని తప్పకుండా దృష్టిలో పెట్టుకుంటాము.

అదే విధంగా సభ్యులు సండ్ర వెంకట వీరయ్య గారు, పువ్వాడ అజయ్ కుమార్ గారు చేసిన సూచనలను పరిగణనలోకి తీసుకుంటాము. రాజా సింగ్ గారు చాలా దౌర్భాగ్యమని అన్నారు. అయ్యా, దౌర్భాగ్యం మీ దగ్గర ఉంది. మా దగ్గర కాదు. కేంద్ర ప్రభుత్వం డబ్బులు ఇవ్వడం లేదు. మా ఎన్నికలు అయిపోయాయి. మిగిలినవి పార్లమెంటు ఎన్నికలే. దానికి మేమంత బెంబేలు కూడా అవడంలేదు. ప్రజలు మా వైపు ఉన్నారనే నమ్మకం మాకు ఉన్నది. ఎన్నికల దృష్టితో పెట్టిన బడ్జెట్ కాదు. అంత పూర్తి బడ్జెట్ కూడా మేము పెట్టలేదు. సభ్యులు శ్రీధర్ బాబు గారు మాట్లాడుతూ, ప్రభుత్వం పూర్తి స్థాయి బడ్జెట్‌ను ఎందుకు ప్రవేశపెట్ట లేదని అన్నారు. మీరు కొంచెం చూసి మాట్లాడితే బాగుంటుంది. సీనియర్ మెంబర్‌గా నేను మీకు సలహా ఇస్తున్నాను. ఓట్ ఆన్ అకౌంట్ పెట్టినప్పుడు ఎప్పుడూ, ఎకనామిక్ సర్వే పెట్టరు.

1.30 మ. సెంట్రల్ స్టాటిస్టికల్ అథారిటీ అని ఉంటుంది. జిఎస్‌డిపి లెక్క అంతా వాళ్లు డిక్లేర్ చేసిన ఫిగర్లే, అందులో మనం ఏం చేయడానికి అథారిటీ లేదు. కాబట్టి ఆ ఫిగర్స్ అన్నీ కూడా సిఎస్ఓ ఇచ్చిన ఫిగర్సే తప్ప మేము చెప్పేవి కావు. ఎకనామిక్ సర్వేకు కూడా రెండు కారణాలు ఉన్నాయి. మొదటిది ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌తో పాటు ఎకనామిక్ సర్వే సభలో పెట్టరు. రెండవది 31,మార్చి ఇయర్ ఎండింగ్ కాబట్టి ఎకనామిక్ సర్వే ఇప్పుడు రాదు. మీకు కావాల్సిన సమగ్ర వివరాలు పార్లమెంట్ ఎన్నికల తర్వాత వస్తాయి. మనం ఇప్పుడు ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌తో ముందుకు పోతే మినిమమ్ ఎక్స్‌పెండీచర్‌కు పర్మిషన్ తీసుకుంటే తప్పకుండా జూన్ లేదా జులై మాసంలో పూర్తి స్థాయి బడ్జెట్‌ను మంచిగా పెట్టుకుందామనే ఉద్దేశంతోనే ఉన్నాము. ఎందుకంటే కేంద్రంలో ఏ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందో, వాళ్ల పాలసీ ఏముందో చూసుకొని సమగ్రమైన బడ్జెట్‌ను పెట్టుకుందామనే ఉద్దేశంతోనే మేము ఓట్ ఆన్ అకౌంట్‌ను పెట్టుకున్నాం తప్ప మాకు వేరే ఉద్దేశం లేదు. ఫుల్ బడ్జెట్ అనేది కేంద్రం యొక్క ట్రెండ్స్‌ను బట్టి మనం ఏర్పాటు చేసుకుందాము. అప్పుడు అన్ని వివరాలు ఎకనామిక్ సర్వే ద్వారా కానీ, మరొకటి కానీ సభ ముందు సమగ్రంగా ఉంచుతాము. దాన్ని హైడ్ చేసే అవసరం లేదు. ఆ ప్రకారంగా ముందుకు పోదామని తెలియజేస్తూ, ప్రతిపక్ష సభ్యుల నుంచి కొన్ని విమర్శలు ఉన్నా, కొన్ని మంచి సలహాలు కూడా ఇచ్చినందుకు తమరికి, సభ్యులందరికి మరొక్కసారి ధన్యవాదాలు తెలియజేస్తూ నేను విరమిస్తున్నాను. జై తెలంగాణ!

శ్రీ డి.శ్రీధర్ బాబు:- అధ్యక్షా, ఫర్దర్ ఎక్స్‌పెండీచర్‌కు సంబంధించి రెవెన్యూ రిసీట్‌లో వస్తుందా లేకుంటే డెఫిసిట్‌లో వస్తుందా అన్న క్లారిటీ ఇవ్వమన్నాను తప్ప, ఈ ఫైనాన్షియల్ యాస్పెక్ట్ విషయంలో I just want to set the record correct. రెండవది, గౌరవ ముఖ్యమంత్రిగారిని కోరేదేమిటంటే ఇప్పుడు కౌలురైతు అంశం వచ్చింది. కౌలు రైతులకు రైతుబంధు డబ్బులు ఇవ్వడానికి టెక్నికాలిటీస్‌లో

ఇబ్బంది వస్తున్నదని చెబుతున్నారు. కాబట్టి రైతు అనే వాడికే రైతుబంధు డబ్బులు ఇస్తామన్నారు. డెఫినేషన్ ఆఫ్ ఫార్మర్ అనేది చాలా ముఖ్యం. ల్యాండ్ హోల్డింగ్ ఉన్న వాడే రైతా లేకుంటే పంట సాగుచేసుకునే వాడు రైతా? డెఫినేషన్ ప్రకారం చేస్తే చాలా మందికి ఉపయోగపడుతుందని నా ఆలోచన. చాలా మంది ఉపాధి లేక ఎంతో కొంత సంపాదించాలని ఇతరుల భూములను కౌలుకు తీసుకొని సాగుచేస్తుంటారు. వాళ్లకు మీరు ఏదో రకంగా సహాయం చేయాలి. వాళ్లకు ఫర్టిలైజర్స్ సప్లై కానీ, రైతుబంధు పథకం అని కాకుండా వేరే పేరు పెట్టి వాళ్లకు సహాయం చేసే విధంగా ఆలోచన చేయమని కోరాను తప్ప మేము రైతులను బంజారాహిల్స్‌లో నివసించే యజమానులతో కంపారిజన్ చేయడం లేదు. రైతు అనే డెఫినేషన్ క్లారిటీగా ఉంటే వారికి కూడా ఉపయోగపడుతుంది. కౌలు రైతులకు కూడా ఉపయోగపడుతుంది. మూడవ విషయం ఏమంటే ఈ ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాల గురించి ఆలోచన చేస్తున్నది. ముఖ్యమంత్రి గారికి అంతర్జాతీయ స్థాయిలో మీకు చాలా అనుభవం ఉన్నందున అనేక దేశాలకు సంబంధించిన విషయాలు చెప్పారు. భూటాన్ దేశం గురించి మీకు కూడా తెలుసు. They don't go as per NSDP. They only go on National Happiness Product. Please try to concentrate on that aspect. ఎవరికీ రోగాలు రాకుండా ఉండే కార్యక్రమం. ప్రతి ఇంట్లో సంతోషంగా ఉండే కార్యక్రమం, మనం ప్రతి అడుగు వేస్తే సంతోషంగా కనబడే కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రమే ఆదర్శంగా ఉండే కార్యక్రమాన్ని చేస్తే బాగుంటుందనే మా ఆలోచనను చెబుతున్నాను. This is my suggestion.

శ్రీ కె.చంద్రశేఖర రావు:- అధ్యక్షా, శ్రీధర్‌బాబు గారు రెవెన్యూ రిసీట్‌లో వస్తుందా లేకుంటే డెఫిసిట్‌లో వస్తుందా అని అడిగారు. It is inclusive of all. వాటిని సవరించిన అంచనాలు అంటారు. సప్లిమెంటరీ ఎక్స్‌పెండీచర్ అంటే సవరించిన అంచనాలు. అనుకున్నది అనుకున్నట్లు జరగకుండా ఇందాక నేను చెప్పినట్లు కేంద్రంపెట్టే కొన్ని నిధులు కానీ, సడన్‌గా కేంద్రం కొన్నిసార్లు చాలా దుర్మార్గంగా వ్యవహరిస్తుంది. యుపిఏ గవర్నమెంట్‌లో వాళ్లు మోడల్ స్కూళ్లు తెచ్చారు. మోదీ గారి ప్రభుత్వంలో దాన్ని రద్దు చేశారు. ఇక్కడ మనం పెట్టాము. నౌకరీలు ఇచ్చాము. మనం తీసివేయగలుగుతామా అంటే తీసివేయలేము. అంతకు ముందు కేంద్రం నుంచి డబ్బు వచ్చేది. సడన్లీ అది కట్ అయింది. అప్పుడు ఏమవుతుంది? డబ్బు వస్తుందనుకొని మనం బడ్జెట్ పెడతాము. In between decision వస్తుంది. అప్పుడు ఏమి చేయాలి. మోడల్ స్కూళ్ల కోసం మనం డబ్బు పెట్టాలి. ఆ డబ్బు వచ్చే సప్లిమెంటరీ దాంట్లో తీసుకుంటాము. ఈ విధంగా అనేకమైనటువంటి మార్పులు వర్కింగ్ ప్రాసెస్‌లో వస్తాయి. అందులో రెవెన్యూ ఎక్స్‌పెండీచర్, క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్ వంటివన్నీ ఉంటాయి. సవరించిన అంచనాలు అనేది that goes into every aspect. అందులో పెద్దగా డౌట్ పడాల్సిన అవసరం లేదు. ప్రతి సంవత్సరం జరిగేటటువంటి లెక్క.

రైతు గురించి మీరు డెఫినేషన్ అడిగారు. ఆ ముచ్చట విన్న తర్వాత నాకు చాలా తృప్తి కలిగింది. ఒక సారి చెబితే పీడపోతుంది. ఊరికే పంచాయతీ ఎందుకండీ! వ్యవసాయ భూమికి పట్టా కలిగి ఉన్న పట్టాదారే రైతు. వేరే ఎవరు కాదు. మా ప్రభుత్వ డెఫినేషన్ అంతే. వ్యవసాయ భూమిని పట్టాగా హక్కుగా కలిగి ఉన్నటువంటి రైతును మేము రైతుగా పరిగణిస్తాము. ఆయన చుట్టు ఒక శనిని పెట్టి ఆయనను వేధించదలచుకోలేదు. This is our policy. ఎందుకంటే ఆ వేదన, లిటిగేషన్ జరిగింది కాబట్టి చెబుతున్నాను. రైతులను ఇబ్బంది పెట్టవద్దు అన్నదే మా పాలసీ. ఖచ్చితంగా రైతుల ప్రయోజనాలను కాపాడుతాము. అందరూ చాలా సంతోషంగా ఉండాలని అన్నారు, చాలా మంచిది. భూటాన్ గురించి చెప్పారు. మన దగ్గర ఆ పరిస్థితి ఉన్నదా? మనకంతా ఇప్పటిదాక ఇదే కొట్లాటనే సరిపోయింది. మనమే పోటీలు పడి సబ్సిడీలు పెంచాము, పెన్షన్లు పెంచాము. టైమ్ పడుతుంది. కొంత మంది తమాషాకు ఏవో డైలాగులు చెబుతారు. మన పక్క రాష్ట్రం వాళ్లు హ్యాపీనెస్ అని చెబుతున్నారు. హ్యాపీనెస్ ఉందో, అన్ హ్యాపీనెస్ ఉన్నదో

మీకు తెలుసు, మాకు తెలుసు. వట్టి మాటలు చెప్పడానికి మాకు ఇంట్రస్ట్ లేదు. తప్పకుండా గొప్ప తెలంగాణను తయారు చేసే ప్రయత్నం మేము చేస్తాము. ఆ దిశగా రావాలని కోరుకుందాము. ధన్యవాదాలు.

MR. SPEAKER:- The question is:

"That the Government be granted a sum not exceeding Rs. 802,98,62.00 lakhs for meeting the essential expenditure for the first six months in the year 2019-2020 as per the Heads of Demands shown in the Notice Dated: 22nd February, 2019"

(Pause)

Motion was carried and the amount in advance for meeting essential expenditure for the first six months in the year 2019-20 was granted.

SUPPLEMENTARY ESTIMATES OF EXPENDITURE FOR 2018-2019

MR. SPEAKER:- The question is:

"That the Government be granted a sum not exceeding Rs. 232,34,64.26 lakhs for further expenditure during the year 2018-19 as per the Heads of Demands shown in the Notice Dated: 22nd February, 2019"

(Pause)

Motion was carried and the supplementary estimates of expenditure for 2018-2019 were granted.

SUSPENSION OF RULES 97, 98 & 99 OF RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN TELANGANA LEGISLATIVE ASSEMBLY

Now, I request the Minister for Legislative Affairs to move a motion for suspension of the Rules.

SRI VEMULA PRASHANTH REDDY:- Speaker Sir, I beg to move:

"That the Rules 97, 98 & 99 of Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly be suspended under Rule 358 of Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly in its application to Telangana Goods and Services Tax (Amendment) Bill, 2019 listed in Supplementary Agenda for today i.e. 23-02-2019, for its consideration and passing".

MR. SPEAKER:- Motion moved. The question is:

"That the Rules 97, 98 & 99 of Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly be suspended under Rule 358 of Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly in its application to Telangana Goods and Services Tax (Amendment) Bill, 2019 listed in Supplementary Agenda for today i.e. 23-02-2019, for its consideration and passing".

(Pause)

Motion was carried and the Rules were suspended.

1.40 మ. **SRI ERRABELLI DAYAKAR RAO**:- Speaker Sir, I beg to move:

"That the Telangana Panchayat Raj (Amendment) Bill, 2019 be taken into consideration."

MR.SPEAKER:- Motion moved. Now, I request the Minister to explain the salient features of the Bill.

శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు (పాలకుర్తి):- వివిధ పదవులకు సంబంధించిన మొత్తం సీట్లు రాష్ట్రంలోని షెడ్యూల్డ్ జాతులు, షెడ్యూల్డ్ కులాలకు చెందిన సభ్యులకు వారి యొక్క జనాభా ప్రాతిపదికపై వారి గ్రామ పంచాయతీలు, మండల ప్రజా పరిషత్తులు, జిల్లా ప్రజా పరిషత్తులు, వార్డుల పదవులకు రిజర్వేషన్ కల్పిస్తూ, తెలంగాణ శాసన మండలి, తెలంగాణ పంచాయతీరాజ్ 2018లో చట్టం చేసింది. వెనుకబడిన తరగతులకు రిజర్వ్ చేయబడిన సీట్లు మరియు పదవుల సంఖ్య, రాష్ట్రంలో పంచాయతీరాజ్ సంస్థల సభ్యుల యొక్క పదవుల మొత్తం 34 శాతం కంటే తక్కువగా ఉండరాదనే చట్ట నిబంధన ఉన్నది.

గౌరవ సుప్రీంకోర్టు యొక్క తీర్పుల ప్రకారం రాష్ట్రం తన స్థానిక సంస్థల సీట్లు, పదవులలో షెడ్యూల్డ్ జాతులు, షెడ్యూల్డ్ కులాలు మరియు వెనుకబడిన తరగతులకు సంబంధించిన మొత్తం ప్రత్యేకింపు రిజర్వేషన్లు 50 శాతం మించకూడదు. ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రహైకోర్టు దాఖలైన రిట్

పిటిషన్‌లు గౌరవనీయులైన ఉన్నత న్యాయస్థానాలు 11.10.2018 నుండి 3 నెలల లోపు గ్రామ పంచాయతీ సభ్యులు మరియు పదవుల ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయవలసిందిగా ఆదేశించారు.

హైకోర్టు ఉత్తర్వులపై రాష్ట్ర ప్రభుత్వం స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేసిన దానిని గౌరవ సుప్రీం కోర్టు కొట్టి వేసింది. గౌరవ సుప్రీం కోర్టు మరియు హైకోర్టు తీర్పులకు అనుగుణంగా మరియు ఉన్నత న్యాయస్థానం యొక్క ఆదేశం ప్రకారం పంచాయతీరాజ్ సంస్థల ఎన్నికలు వెంటనే నిర్వహించనున్నందున షెడ్యూల్డ్ జాతులు మరియు షెడ్యూల్డ్ కులాల ప్రత్యేక రిజర్వేషన్లను ఆవశ్యకతను దృష్టిలో పెట్టుకొని స్థానిక సంస్థల సీట్లు మరియు పదవులు మొత్తం సంఖ్యలో గరిష్టంగా 50 శాతానికి పరిమితం చేస్తూ, ఒక ప్రత్యేక భాగాన్ని విభజించవలసిందిగా నిర్ణయించడమైనది. ఆ రోజుకు రాష్ట్ర శాసన మండలి సమావేశం జరగనందున మరియు సదరు నిర్ణయం ప్రభుత్వం వెంటనే అమలుపరిచే పరిస్థితి ఏర్పడినందున గవర్నర్ గారు 2018, డిసెంబర్ 15వ తేదీన తెలంగాణ పంచాయతీరాజ్ సవరణ ఆర్డినెన్స్ జారీ చేశారు. 2018, డిసెంబర్ 15వ తేదీ నాటికి తెలంగాణ గెజిట్‌లో ప్రకటించడం జరిగింది. ఈ బిల్లును ఆర్డినెన్స్ స్థానంలో ఉంచుటకు ఉద్దేశించడమైనది.

శ్రీ గండ్ర వెంకటరమణా రెడ్డి (భూపాలపల్లి) :- అధ్యక్షా, రాష్ట్రంలో బలహీన వర్గాలకు సంబంధించిన రిజర్వేషన్ల గురించి షార్ట్‌గా కాకుండా, డిస్కషన్ లేకుండా మళ్లీ సమయం తీసుకుని ఆ మరుసటి రోజు పెట్టుకుంటే బాగుంటుందని నా ఉద్దేశ్యం.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క (మధిర) :- అధ్యక్షా, రాష్ట్రంలో పంచాయతీరాజ్ వ్యవస్థకు సంబంధించిన అనేక అంశాలు ఈ బిల్లులో ఉన్నాయి. దీనిమీద ముఖ్యంగా బలహీన వర్గాలకు సంబంధించి చాలా లోతుగా ఆలోచించి, చర్చించాలన్నారు. ఈ బిల్లు పెట్టిన వెంటనే చర్చించకుండా కొంత సమయం ఇచ్చి, ఈ బిల్లు గురించి చదువుకున్న తర్వాత మాట్లాడినట్లయితే మనం దీనికి న్యాయం చేసిన వారమవుతాం. తమరు తప్పనిసరిగా దీని కొరకు మాట్లాడటానికి సమయం ఇచ్చే విధంగా ఆలోచన చేయవలసిందిగా కోరుతున్నాం. ఇప్పటికిప్పుడు చర్చ పెట్టడం వల్ల మనం న్యాయం చేయలేక పోవచ్చును. మనం మరుసటి రోజు కూడా దీనిని టేకప్ చేయవచ్చు. రాష్ట్రానికి సంబంధించినంత వరకు ఈ బిల్లు అతి ముఖ్యమైనది. ప్రతి గ్రామానికి సంబంధించినది, రాష్ట్రంలో ఉన్న బలహీన వర్గాలకు సంబంధించినది. రేపు జరగబోయే ఎన్నికలకు సంబంధించి కూడా దీంట్లో అంశాలు వస్తాయి. తప్పనిసరిగా కొంత చర్చ జరగడానికి అవకాశం ఉండే విధంగా చేస్తే మంచిది.

శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు:- అధ్యక్షా, సుప్రీంకోర్టు మరియు హైకోర్టు ఆర్డర్ ద్వారా ఇది చేయడం జరిగింది. దీనిని ఎవరం ఏమీ చేయలేము. వారికి అన్నీ తెలిసి మాట్లాడుతున్నారు. కోర్టుకు పోయిన వారు ఎవరు? అవన్నీ బయటకు వస్తాయి. కోర్టు ఆర్డర్‌ని మేము ఇంప్లిమెంట్ చేశాం. బీసీల మీద మీకు ప్రేమ ఉన్నట్లు మాకు ప్రేమ లేనట్లు.. ఇవన్నీ మాట్లాడటం తగదు. దయచేసి రాజకీయం కోసం మాట్లాడకూడదు.

MR.SPEAKER:- The question is :

"That the Telangana Panchayat Raj (Amendment) Bill, 2019 be taken into consideration."

(PAUSE)

The motion was carried and the Bill was considered.

Clause 3, Clause 2, Clause 1, Enacting Formula and Short Title:

MR. SPEAKER:- The question is:

"That Clause 3, Clause 2, Clause 1, Enacting Formula and Short Title do stand part of the Bill."

(PAUSE)

The motion was carried and the Clause 3, Clause 2, Clause 1, Enacting Formula and Short Title were added to the Bill.

(Interruptions from Members belonging to the Congress Party)

MR.SPEAKER:- I shall now request the Minister for Panchayat Raj to move the motion for passing of the Bill.

SRI ERRABELLI DAYAKAR RAO:- Speaker Sir, I beg to move:

"That the Telangana Panchayat Raj (Amendment) Bill, 2019 be passed"

MR.SPEAKER: The question is:

"That the Telangana Panchayat Raj (Amendment) Bill, 2019 be passed"

(PAUSE)

The motion was carried and the Bill was passed.

(INTERRUPTIONS FROM THE MEMBERS BELONGING TO THE CONGRESS BENCHES)

MR.SPEAKER:- I request the Minister for Legislative Affairs on behalf of the Hon'ble Chief Minister to move the motion for taking into consideration the Telangana Goods and Services Tax (Amendment) Bill, 2019.

SRI VEMULA PRASHANTH REDDY (BALKONDA) (DEPUTIZING THE HON'BLE CHIEF MINISTER):- Speaker Sir, I beg to move:

"That the Telangana Goods and Services Tax (Amendment) Bill, 2019 be taken into consideration."

MR.SPEAKER: Motion moved. I request the Minister to explain the salient features of the Bill.

శ్రీ వేముల ప్రశాంత్‌రెడ్డి :– అధ్యక్షా, కేంద్ర జిఎస్‌టి బిల్లు 12.04.2017 నాడు భారత రాష్ట్రపతి ఆమోదం పొందింది. ఈ బిల్లును తెలంగాణ రాష్ట్రం 16.04.2017 నాడు ధృవీకరించి, దేశంలోనే మొదటి రాష్ట్రంగా నిలిచింది. దేశ వ్యాప్తంగా 01.07.2017 నుండి ఈ జిఎస్‌టిని ప్రవేశపెట్టారు. అయితే ఈ జిఎస్‌టి అమలులో ఉన్న కొన్ని ఇబ్బందులను డీలర్లు సవరించాలని కోరారు. వారి విజ్ఞప్తిని కేంద్ర జిఎస్‌టి మండలి పరిశీలించి అవసరమైన సవరణలు చేయాలని నిర్ణయించింది. తదనుగుణంగా 29.08.2018 నాడు కేంద్ర జిఎస్‌టి సవరణ చట్టం 2018కి రాష్ట్రపతి ఆమోదం తెలిపారు. దానిని అన్ని రాష్ట్రాలకు పంపి, ఆయా రాష్ట్ర శాసన సభలలో దానిని ఆమోదింపజేయాలని కోరారు. కానీ సెప్టెంబర్, 2018 లోనే మన శాసనసభ రద్దు కావడంతో మన రాష్ట్రంలో సవరణ బిల్లును శాసనసభలో ప్రవేశపెట్టడం కుదరలేదు అధ్యక్షా. తెలంగాణ రాష్ట్రంలో తప్ప, అన్ని రాష్ట్రాలలో ఈ సవరణలు పూర్తి చేశారు. అయితే ఇక్కడ సమస్య ఏమిటంటే, ఏ ఒక్క రాష్ట్రంలోనైనా ఈ ప్రక్రియ పూర్తి కాకపోతే జిఎస్‌టి మండలి యొక్క ఈ సవరణ నిర్ణయాలను అమలు చేయడానికి భారతదేశ ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేయలేని పరిస్థితి ఉంటుంది. కావున ఇవ్వాళ కేంద్ర జిఎస్‌టి మండలి ద్వారా ప్రతిపాదించబడిన ఈ రాష్ట్ర జిఎస్‌టి సవరణ బిల్లు 2018, జిఎస్‌టి చట్టం 2017ను సభ ఆమోదించి పాస్ చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

1.50 మ. **శ్రీ మల్లు భట్టి విక్రమార్క**:- అధ్యక్షా! ఈ సభ ప్రజాస్వామ్యయుతంగా జరుగుతుందని ఆశించాము. సభానాయకులు చాలా హుందాగా మాట్లాడి, సభ నుంచి వెళ్లిపోయారు. మీ మీద ఉన్న అపారమైన గౌరవంతో నేను చాలా స్పష్టంగా మిమ్ములను అడిగాను. మీరు తీసుకున్న పంచాయతీ రాజ్ బిల్లుకు సంబంధించి మరియు రాష్ట్ర ప్రజలకు సంబంధించిన అంశాలు మాట్లాడే అవకాశం కూడా నాకు ఇవ్వలేదు. చర్చను ఈ రోజుకి వాయిదావేసి, సోమవారంనాడు చర్చను చేపడుదామని నేను మిమ్మల్ని కోరుతున్నాను. మంత్రిగారికి మైక్ ఇచ్చారు. వారు ఎవరు కోర్టుల్లో వేశారు, దేని కోసం వేశారు అనే విషయాలు వివరిస్తున్నారు. మేము ఆ రకంగా దాని గురించి ఏమైనా మాట్లాడామా, ఇది రాష్ట్రప్రజలకు అవసరమయ్యే సబ్జెక్ట్ కాబట్టి దీని మీద మనం సమయం తీసుకుని సోమవారం రోజు చర్చించి ముందుకు పోదామని చెప్పాం తప్పా, వేరే విధంగా ఏమి మాట్లాడలేదు కదా! మేము మాట్లాడుతున్నాం మీరు బిల్లు చదువుతునే ఉన్నారు అంటే సంఖ్యా బలం ఉంది కాబట్టి

(అంతరాయం)

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:-అధ్యక్షా, ఇప్పటికే ఆ అంశంపై పంచాయతీరాజ్ శాఖామంత్రిగారు వివరణ ఇచ్చారు. ఆ వివరణలో అన్ని విషయాలు ఉన్నాయి. ఆ సబ్జెక్ట్ పూర్తి అయ్యింది. నేను జీ.ఎస్.టి మీద మాట్లాడినాను. ప్రస్తుతం

GST గురించి చర్చ జరుగుతోంది. ఈ సబ్జక్ట్‌కి పరిమితం కావాలని సభ్యులకు మనవి చేస్తున్నాను.

MR.SPEAKER:- Already Panchayat Raj Bill was passed. దయచేసి తమరు GST బిల్లుపై డిస్కస్ చేయండి.

SRI BHATTI VIKRAMARKA MALLU:- It is a minimum courtesy sir. నా మైక్ కట్ చేసి మంత్రిగారికి మైక్ ఇచ్చి మాట్లాడించడమనేది కరెక్ట్ కాదు సార్.

MR.SPEAKER:- The Bill was already passed. No more discussions on that.

SRI BHATTI VIKRAMARKA MALLU:- No Sir. I am not discussing on that subject. మన సభ ప్రోసిడింగ్స్ కరెక్ట్‌గా లేవు Sir, with all respects to you, this is not correct. I am sorry Sir. సభ బాగా జరగాలని తెలంగాణ ప్రజలు ఆశిస్తున్న విధంగా సభ జరగాలనే మేము కోరుకుంటున్నాము. కానీ ఈ విధంగా మేము ఇష్టం వచ్చినట్లు చేస్తాం, మాట్లాడేటప్పుడు మైక్ కట్ చేయడం సరైనది కాదు. This is not fair.

MR.SPEAKER:- I am giving a chance to you.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- అధ్యక్షా, పంచాయతీరాజ్ బిల్లు ప్రవేశ పెట్టేటప్పుడు సహకరించమని చెప్పలేదు. మీరు బిల్లు ప్రవేశ పడతామన్నారు దాని మీద చర్చిద్దామని అన్నాము. ఈ బిల్లు చాలా ముఖ్యమైనది. కొద్దిగా సమయం తీసుకొని చర్చిద్దామని చెప్పాము. మేము ఇలా మాట్లాడుతునే ఉన్నాం మీరు బిల్లు పాస్ చేసుకుంటూ పోతుంటే, దీనికి అర్థమేముంది సార్. ప్రతిపక్షంగా మేము ఉండి......

(అంతరాయం)

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి :- అధ్యక్షా, పంచాయతీ రాజ్ శాఖామంత్రిగారు వివరణ ఇచ్చిన తర్వాత గౌరవ సభ్యులకు మాట్లాడటానికి మీరు అవకాశం కల్పించారు. కానీ వారు ఆ మాట మాట్లాడకుండా రేపు పంచాయతీ బిల్లు మీద డిస్కషన్ చేయడానికి టైం ఇవ్వాలన్న మాట వారు మాట్లాడారు. ప్రతిపక్ష సభ్యులకు ఇచ్చిన సమయాన్ని వినియోగించుకోలేకపోయారు.

MR.SPEAKER:- The Panchayat Raj Bill was already passed. దయచేసి తమరు GST బిల్లుపై మాట్లాడండి .

శ్రీ మల్లు భట్టి విక్రమార్క :- అధ్యక్షా, సభలో కొన్ని సాంప్రదాయలు, పద్ధతులు ఉన్నాయి. నేను మాట్లాడిన విధానం బాగా లేదంటే, మైక్ కట్ చేసి మంత్రిగారికి ఇచ్చి, మళ్లీ మీరు GST మీద మాట్లాడమంటే నేను చెబుతున్నాను సార్. బిల్లు పాస్ అయినా గానీ, నేను మాట్లాడాలన్నా గానీ, మీ ద్వారా ఈ సభ దృష్టికి తీసుకువచ్చే విషయం ఏమిటంటే సభలో ప్రోసిడింగ్స్ సరిగ్గా జరగడంలేదు. ప్రతిపక్షానికి ఇవ్వాల్సిన గౌరవం కానీ, పద్ధతి కానీ ఇది కాదు. జరిగిన బిల్లు మీద నేను చాలా స్పష్టంగా చెబుతున్నాను. జరిగిన విధానాన్ని నేను తీవ్రంగా ఖండిస్తూ ప్రొటెస్ట్ చేసి వాకౌట్ కూడా చేస్తున్నాను.

(At that juncture, Members belonging to the Congress Party staged walk out showing their protest)

MR.SPEAKER:- The question is:

"That the Telangana Goods and Services Tax (Amendment) Bill, 2019 be taken into consideration."

(PAUSE)

The motion was carried and the Bill was considered.

Clauses 2-60, Clause 1, Enacting Formula and Short Title:

MR.SPEAKER:- The question is: "That Clauses 2-60, Clause 1, Enacting Formula and Short Title do stand part of the Bill."

(PAUSE)

The motion was carried and Clauses 2-60, Clause 1, Enacting Formula and Short Title were added to the Bill.

MR.SPEAKER:- I shall now request the Minister for Legislative Affairs to move the motion for passing the Bill.

SRI VEMULA PRASHANTH REDDY:- (Deputizing the Hon'ble Chief Minister) Speaker Sir, I beg to move:

"That the Telangana Goods and Services Tax (Amendment) Bill, 2019 be passed"

MR.SPEAKER:- Motion moved. The question is:

"That the Telangana Goods and Services Tax (Amendment) Bill, 2019 be passed"

(PAUSE)

The motion was carried and the Bill was passed.

MR.SPEAKER:- The House stands adjourned to meet at 10.00 am on Monday, the 25th February, 2019.

(The House then adjourned at 1.55 pm to meet again on Monday, the 25th February, 2019)

* * *

"Published under Rule 347 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly and Printed at Assembly Press, Public Gardens, Hyderabad."